తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ : fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
15-8-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 196 పేజీలు : 10+4 వెల : 6.50





ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తిరుమల నడకదారుల్లో
## ఇనుపకంచె
ఏర్పాటుకు ఉన్నతస్థాయి కమిటీ
2లో

## లక్షితను చంపిన చిరుత బందీ

### శుభాకాంక్షలు



77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మా పాఠకులు, ప్రకటన కర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

-డా॥ గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

# మహిళలు మరింతగా ముందుకు రావాలి

సమానత్వమే మనకు రాజ్యాంగ స్ఫూర్తి

**స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము**

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** రాజ్యాంగంలో అందరికీ సమానత్వం పొందుపరిచారని, పౌరులు సమానత్వంతో కొనసాగితేనే అందరికీ సమాన హక్కులు అందుతాయని ≫2



సోమవారం జాతినుద్దేశించి ప్రసంగిస్తున్న రాష్ట్రపతి






రూ.లక్షలోపు
# రుణమాఫీ

తెలంగాణ రైతాంగానికి పంద్రాగస్టు కానుక

9,02,843 మంది రైతులకు రుణమాఫీ పూర్తి

**వారి ఖాతాల్లోకి రూ.5,809.78 కోట్లు బదలీ**




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు14:** తెలంగాణ రైతాంగానికి ప్రభుత్వం మరో తీపి కబురు వినిపించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగుతున్న ఈ శుభ సందర్భంలో రైతులను రుణ విముక్తి చేసే దిశగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మరో దఫా రైతు రుణమాఫీకి సంబంధించిన నిధులు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నారు. రూ.లక్ష లోపు రుణాలను తీసుకున్న రైతులను అప్పుల బాధ నుంచి విముక్తి చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి కెసిఆర్...ఈ మేరకు రూ.99,999 లోపు వరకు బ్యాంకులకు రైతుల తరఫున బకాయిలను చెల్లించాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు సోమవారం ఆదేశాలు జారీ చేశారు. రైతుల తరఫున బ్యాంకులకు డబ్బు మొత్తాన్ని తక్షణం జమ చేయాలని చెప్పారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ≫2

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే
## మళ్లీ మద్యం టెండర్లు
పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 7లో









పంద్రాగస్టు వేడుకల సందర్భంగా హైదరాబాద్‌లో సోమవారం రాత్రి జెండా రంగుల వెలుగుల్లో సచివాలయం

# రూ.లక్షలోపు రుణమాఫీ

ఆదేశాలతో సోమవారం 9,02,843 మంది రైతులకు సంబంధించి 5,809.78 కోట్ల రూపాయలను విడుదల చేశారు. ఇవి రైతుల ఖాతాల్లో రుణమాఫీ కింద బ్యాంకులకు చేరుతాయి. 2018లో అధికారంలోకి వచ్చిన తర్వాత అదే ఏడాది డిసెంబర్ 11 నాటికి రాష్ట్రంలో లక్ష లోపు పంట రుణాలను తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి కెసిఆర్ మాట ఇచ్చిన విషయం తెల్సిందే. ఎన్నికల హామీలలో కూడా దశలవారీగా రుణమాఫీ చేస్తామని చెప్పారు. 2018లో అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు రుణమాఫీకి సంబందించిన సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సిఎం కెసిఆర్ అధికారులను ఆదేశించారు. సిఎం కెసిఆర్ ఆదేశాలతో వ్యవసాయ,ఆర్థిక శాఖ అధికారులు బ్యాంకులకు ప్రత్యేకంగా లేఖలు రాసి సమగ్ర వివరాలు తెప్పించుకున్నారు. ఇదంతా జరగడానికి ఒక ఏడాది సమయం పట్టింది. అయితే అనూహ్యంగా ప్రపంచ వ్యాప్తంగా కరోనా విజృంభించడం,లాక్‌డౌన్ ఉండటం, మన దేశంలో నోట్ల రద్దు పర్యవసానాలతో ఆర్థిక వ్యవస్థ ఒక్కసారిగా ఒడిదొడుకులకు గురికావడంతో ప్రభుత్వానికి వనరులు సమకూరడంతో ఇబ్బంది ఏర్పడింది. అయినప్పటికీ ఇప్పటికే 50వేల లోపు రుణాలు ఉన్న 7,19,488 మంది రైతులకు సంబంధించి 1,943 కోట్ల 64లక్షల రూపాలయను చెల్లించింది. ఈ మొత్తాన్ని రైతు రుణమాఫీ ఖాతాల్లో సర్దుబాటు చేసింది. ఇక మిగిలిన మొత్తం కూడా మాఫీ చేయడానికి నిధులు సమకూర్చుకున్నది. తాజాగా 99వేల 999 రూపాయల వరకు బ్యాంకులకు అప్పున్న రైతుల రుణాల మాఫీకి రూ.5,809.78 కోట్లను విడుదల చేసింది. ఈనెల 2వ తేదీన ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యవసాయ రంగం. రైతు రుణమాఫీ గురించి అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించి రైతు రుణమాఫీని అతి త్వరలోనే సంపూర్ణంగా చేయబోతున్నట్లు ప్రకటించిన విషయం తెల్సిందే. 45 రోజల్లోనే రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో ఆగస్టు 3వ తేదీన ఆర్థిక మంత్రి హరీశ్‌రావు బడ్జెట్ రీలిజింగ్ ఆర్డర్(బిఆర్‌వో) కూడా ఇచ్చారు. ఈ మేరకు ఆగస్టు 3వ తేదీ నుంచి రుణమాఫీకి సంబంధించిన నిధుల విడుదల మొదలయ్యింది. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు రుణమాఫీకి సంబంధించి... ఇచ్చిన మాట ప్రకారం రూ.99 వేల 999 వరకు ఉన్న అప్పు మొత్తాన్ని తీర్చేయాలని తాజాగా ఆదేశాలు ఇచ్చారు. తాజా నిర్ణయంతో రాష్ట్రంలో మొత్తం 16లక్షల 66వేల 899 మంది రైతులకు లబ్దిచేకూరినట్లవుతుంది. రైతుల రుణమాఫీ గురించి ఆగస్టు 2వ తేదీన సిఎం సమీక్ష నిర్వహించి ప్రకటించిన మరుక్షణం నుంచి ఆర్థిక మంత్రి హరీశ్‌రావు, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావులు సిఎం ఆదేశాలకు అనుగుణంగా 45 రోజుల కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నారు. దీంట్లో భాగంగా రోజువారీగా సమీక్షలు చేస్తూ బ్యాంకులతో మాట్లాడుతూ రుణమాఫీ హామీని నెరవేర్చేందుకు పక్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఆగస్టు 3వ తేదీన నాడు 41వేల లోపు రుణాలున్న 62వేల 758 మంది రైతులకు సంబంధించి 237 కోట్ల 85లక్షల రూపాయలను విడుదల చేశారు. అలాగే ఆగస్టు 4వ తేదీన 43వేల లోపు రుణాలున్న 31వేల 339 మంది రైతులకు సంబంధించి 126 కోట్ల 50లక్షల రుణాలను మాఫీ చేస్తూ నిధులకు బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది.

తర్వాత తాజాగా 99వేల 999 రూపాయల వరకు అప్పున్న రైతుల సంఖ్య 9 లక్షల 2వేల 843 ఉన్నది.వీరికి సంబంధించిన 5,809.78 కోట్ల రూపాయలను ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించనున్నది. దీంతో 16లక్షల 66వేల 899 మంది రైతులకు రూ.7753 కోట్ల 43 లక్షల రూపాయలను ప్రభుత్వం రుణమాఫీ కింద చెల్లించినట్లవుతుంది. 2014 నాడు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అప్పటి వరకు బ్యాంకులకు రైతులు బకాయిపడ్డ రూ.లక్ష వరకు ఉన్న రుణాలను మాఫీ చేసింది. సిఎం కెసిఆర్ తీసుకున్న ఈ నిర్ణయంతో 35లక్షల 32వేల మంది రైతులకు నేరుగా లబ్ది చేకూరింది. ప్రభుత్వం అక్షరాల 16వేల 144 కోట్లను వెచ్చించింది. ఒక రాష్ట్ర ప్రభుత్వంగా కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడకుండానే ఈ మొత్తాన్ని బ్యాంకులకు చెల్లించి రైతులను రుణవిముక్తులను చేసింది. 2014లో రైతు రుణమాఫీ చేసిన విధంగానే 2018లో అధికారంలోకి వస్తే కూడా రైతులకు సంబంధించి రూ.లక్ష వరకు ఉన్న బ్యాంకు రుణాలను మాఫీ చేస్తామని 2018 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కెసిఆర్ ప్రకటించారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ రైతు రుణమాఫీ చేస్తున్నారు. నేటి వరకు 16లక్షల 66వేల 899 మంది రైతులకు సంబంధించి రూ. 7,753 కోట్ల 43 లక్షల రుణాలను మాఫీ చేసింది.

## SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:14/08/23

DAY - SINGAM SERIES Dr No:200
1st Prize Rs.100000/- 133228
2nd Prize Rs.7000/- 19650
3rd Prize Rs.3500/-
12246 12916 12962 14824 20107
31721 43305 84999 97247 99896
4th Prize Rs.200/-
0164 0412 0644 0734 0953 1722 4327
5261 5307 7580
5th Prize Rs.100/-
0400 1204 2188 2191 3765 3974 5133
7367 7889 9806
6th Prize Rs.50/-
0054 2114 3701 5158 6449 7147 8865
0066 2320 3756 5218 6513 7622 8974
0078 2321 3771 5285 6514 7629 9040
0299 2349 4004 5339 6635 7743 9224
0623 2392 4015 5466 6749 7918 9230
0665 2431 4061 5516 6801 7981 9318
0684 2452 4181 5575 6874 8110 9525
0769 2597 4297 5715 6901 8325 9891
0878 2631 4300 5891 6946 8364 9948
1100 2704 4543 5969 6963 8492 9969
1415 2915 4636 6067 6993 8563
1655 2940 4868 6093 7038 8583
1691 2972 4929 6160 7081 8695
1877 3129 4945 6200 7111 8740
2087 3251 5057 6308 7129 8788

DAY - KUIL SERIES Dr No:200
1st Prize Rs.100000/- 154444
2nd Prize Rs.7000/- 34282
3rd Prize Rs.3500/-
23833 38305 40259 43369 51190
61122 67082 68187 75819 81934
4th Prize Rs.200/-
1022 1059 1642 2410 3323 4786 5747
7178 7709 8377
5th Prize Rs.100/-
2431 2797 4718 5139 5775 6463 6475
6735 6785 9034
6th Prize Rs.50/-
0133 1776 3131 4770 6215 7189 9232
0252 1827 3274 4773 6249 7337 9235
0417 1890 3532 4785 6251 7339 9280
0511 1943 3839 4808 6305 7373 9334
0555 2065 3845 4872 6393 7522 9634
0672 2067 3915 4901 6562 7561 9657
0808 2079 4108 5102 6612 7702 9880
0943 2211 4246 5350 6660 7831 9920
1028 2215 4293 5592 6732 8673 9937
1089 2247 4429 5718 6746 8831 9973
1138 2896 4433 5776 6907 8888
1473 2934 4487 5797 7016 8914
1557 2935 4548 5913 7039 8923
1589 3026 4629 5993 7170 8997
1672 3122 4665 6019 7182 9083

## ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:14/08/23

DAY - ROSA SERIES Dr No:200
1st Prize Rs.100000/- 315359
2nd Prize Rs.7000/- 48377
3rd Prize Rs.3500/-
11680 19797 31555 35363 37965
44968 67348 84435 86520 97539
4th Prize Rs.200/-
0734 2522 2911 4899 5962 6146 6849
8360 8751 9990
5th Prize Rs.100/-
0082 2096 4276 4455 6093 6945 7468
7684 9327 9830
6th Prize Rs.50/-
0039 1870 2947 4851 5993 7508 9090
0309 2015 2975 4930 6233 7596 9129
0423 2114 3060 5126 6245 7717 9212
0575 2258 3163 5154 6344 7741 9310
0757 2403 3415 5173 6361 7742 9365
0762 2455 3525 5290 6492 7845 9401
0814 2513 3659 5302 6517 7882 9525
1107 2542 3829 5503 6573 7992 9614
1265 2578 4108 5550 6614 8014 9816
1351 2618 4119 5608 6632 8126 9983
1357 2670 4190 5636 7206 8356
1359 2728 4647 5654 7231 8422
1372 2770 4749 5835 7330 8869
1762 2884 4763 5841 7379 8935
1832 2923 4764 5944 7461 8955

DAY - DEAR SERIES Dr No:200
1st Prize Rs.100000/- 579413
2nd Prize Rs.7000/- 62240
3rd Prize Rs.3500/-
12728 34093 45317 48251 57679
57923 75715 80059 85874 86422
4th Prize Rs.200/-
1373 1916 2008 2010 2577 3500 6094
6945 7369 9513
5th Prize Rs.100/-
0771 1628 2059 2334 2856 3268 4287
7484 9444 9587
6th Prize Rs.50/-
0031 1973 2759 3723 5678 7305 9490
0101 2028 2818 3950 5690 7320 9691
0102 2126 2997 4007 5707 7601 9698
0138 2128 3058 4061 5828 7690 9722
0249 2164 3219 4109 5977 8128 9846
0258 2272 3302 4432 6102 8450 9849
0425 2283 3330 4443 6462 8749 9937
0509 2350 3387 4524 6538 8908 9939
0800 2515 3402 4774 6544 9083 9949
0840 2525 3464 4799 6677 9305 9980
0987 2561 3480 4922 6743 9419
1033 2610 3513 5211 6829 9436
1173 2625 3540 5466 6875 9442
1482 2734 3560 5556 6877 9481
1698 2738 3610 5615 7275 9485

## THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:14/08/23

DAY - THANGAM SERIES Dr No:200
1st Prize Rs.100000/- 258397
2nd Prize Rs.7000/- 41802
3rd Prize Rs.3500/-
03064 23240 35939 37066 47511
48368 56043 62776 84464 93363
4th Prize Rs.200/-
0657 1341 1348 1751 2560 4758 7302
7963 7974 8303
5th Prize Rs.100/-
1276 1593 2360 4034 4151 4971 6737
8308 9377 9644
6th Prize Rs.50/-
0002 1254 2226 4333 5655 7247 8829
0027 1285 2323 4336 5925 7491 8983
0118 1301 2637 4496 5971 7664 9016
0327 1317 2714 4555 6026 7675 9056
0406 1343 2775 4828 6087 7768 9101
0465 1358 2847 4829 6106 7776 9195
0507 1369 2946 4982 6196 7777 9224
0512 1388 2982 4988 6247 7782 9403
0766 1435 3010 5079 6491 7919 9553
0788 1473 3094 5150 6573 7975 9677
0918 1508 3269 5300 6865 8076
0982 1669 3456 5314 6890 8098
0996 1984 3924 5362 6926 8386
1111 2018 4011 5410 6959 8458
1146 2139 4115 5596 7177 8656

DAY - VAIRAM SERIES Dr No:59
1st Prize Rs.50000/- 386241
2nd Prize Rs.7000/- 53536
3rd Prize Rs.3500/-
07862 29221 42954 44921 54671
71042 74007 79135 90726 95814
4th Prize Rs.200/-
0335 0715 1566 1860 6666 7258 8525
8927 9178 9197
5th Prize Rs.100/-
2107 2569 3786 4288 4443 6237 7454
7474 8813 9509
6th Prize Rs.50/-
0059 2154 3167 4504 6250 7706 8981
0061 2213 3231 4557 6347 7827 8989
0171 2490 3245 4938 6432 7870 9022
0197 2535 3302 5133 6543 7917 9267
0627 2550 3507 5218 6701 8031 9279
0631 2600 3662 5324 6941 8035 9582
0707 2673 3913 5340 7081 8066 9701
0774 2693 3919 5351 7220 8122 9774
0943 2721 4165 5364 7265 8416 9837
1311 2723 4188 5477 7322 8494 9904
1511 2769 4198 5478 7342 8561
1517 2818 4378 5553 7368 8567
1819 2948 4389 5695 7403 8603
2002 2967 4395 6024 7465 8814
2058 3112 4452 6071 7704 8861

## NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:14/08/23

DAY - NALLANERAM SERIES Dr No:200
1st Prize Rs.50000/- 629248
2nd Prize Rs.7000/- 62574
3rd Prize Rs.3500/-
24060 28376 30719 34860 58558
63624 66480 71076 72414 86144
4th Prize Rs.200/-
0892 2291 2779 4529 5797 6343 6500
6535 6588 8729
5th Prize Rs.100/-
0194 2720 2911 3037 3199 3351 3842
6229 8251 9541
6th Prize Rs.50/-
0099 1834 2959 4342 6519 7244 8641
0112 1999 3123 4615 6619 7455 8756
0215 2074 3141 4627 6664 7456 8772
0317 2096 3156 4632 6699 7477 9143
0359 2107 3158 4905 6761 7764 9475
0509 2142 3576 5340 6777 7767 9532
0526 2303 3605 5374 6809 7858 9781
0603 2319 3609 5511 6844 7973 9829
0640 2368 3631 5843 6891 8048 9958
0882 2372 3745 5891 6911 8151 9960
0903 2465 3992 5892 6944 8158
1109 2543 3998 6325 6959 8176
1213 2601 4136 6362 7093 8431
1337 2940 4146 6398 7132 8438
1373 2958 4165 6476 7218 8485

DAY - MANI SERIES Dr No:59
1st Prize Rs.50000/- 564757
2nd Prize Rs.7000/- 03291
3rd Prize Rs.3500/-
00529 30832 31033 42987 56796
61716 73577 96214 98141 99740
4th Prize Rs.200/-
0166 0357 1138 1916 2007 3538 4328
5241 6226 8912
5th Prize Rs.100/-
0451 1733 2931 4517 5361 5539 5767
6788 8486 9863
6th Prize Rs.50/-
0017 1487 3213 4781 5971 7624 8829
0036 1793 3598 4894 5982 7702 8933
0086 1923 3610 5100 6056 7765 9089
0178 1950 3629 5213 6145 7835 9133
0259 2057 3706 5250 6580 7872 9169
0415 2063 3709 5323 6651 7960 9180
0523 2341 3739 5328 6777 8117 9667
0595 2768 3818 5385 7143 8225 9808
0772 2910 3967 5404 7157 8233 9817
0930 2970 4017 5469 7212 8551 9877
1004 3032 4101 5500 7266 8593
1053 3086 4255 5516 7300 8665
1233 3102 4317 5858 7308 8677
1267 3182 4371 5909 7362 8744
1286 3208 4562 5942 7373 8777

## KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:14/08/23

DAY - KUMARAN SERIES Dr No:200
1st Prize Rs.50000/- 247328
2nd Prize Rs.7000/- 25170
3rd Prize Rs.3500/-
03920 11163 11174 25110 32767
55227 68586 70448 79915 83092
4th Prize Rs.200/-
0906 1349 2230 2434 3137 3701 4426
5435 6641 6839
5th Prize Rs.100/-
0248 0553 1231 1550 4252 5232 8144
8743 9284 9462
6th Prize Rs.50/-
0219 1876 2949 4664 5488 6842 8429
0314 2013 3067 4704 5617 6852 8537
0465 2031 3214 4712 5644 6962 9193
0554 2043 3422 4734 5646 6975 9217
0653 2102 3521 4821 5878 7018 9268
0673 2111 3633 4842 5980 7150 9395
0715 2120 3666 5033 6050 7250 9583
1028 2285 3679 5042 6053 7524 9605
1044 2362 3742 5139 6221 7673 9654
1146 2498 3984 5156 6300 7772 9824
1304 2652 4429 5204 6363 7918
1458 2678 4434 5233 6509 7985
1563 2782 4568 5344 6728 8063
1633 2885 4597 5354 6772 8078
1752 2888 4609 5402 6840 8121

DAY - VISHNU SERIES Dr No:200
1st Prize Rs.50000/- 837914
2nd Prize Rs.7000/- 32106
3rd Prize Rs.3500/-
08870 21757 22040 31163 58823
71773 75668 76407 89532 90061
4th Prize Rs.200/-
0127 0702 0939 5297 5751 6279 6845
8488 8965 9842
5th Prize Rs.100/-
3714 5015 5488 5627 6272 7768 8021
9151 9191 9718
6th Prize Rs.50/-
0109 1699 2659 4330 5197 7293 9013
0278 1735 2733 4432 5246 7515 9014
0337 1776 2832 4524 5305 7780 9150
0676 1875 3004 4591 5438 7856 9322
0779 1876 3088 4632 5731 7936 9336
0811 1929 3126 4771 5838 8136 9519
0872 1958 3181 4773 5976 8162 9559
0923 2041 3245 4790 6021 8262 9585
0958 2146 3251 4851 6275 8353 9787
0992 2236 3618 4859 6556 8387 9856
1007 2258 3631 4931 6562 8429
1360 2470 3647 4942 6788 8453
1401 2558 4070 5110 6876 8619
1641 2575 4220 5140 6960 8644
1683 2640 4322 5155 7269 8933

## SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:14/08/23

DAY - SWARNALAXMI SERIES Dr No:200
1st Prize Rs.50000/- 187112
2nd Prize Rs.7000/- 65525
3rd Prize Rs.3500/-
19230 19700 21311 32904 43530
54429 65834 76723 87519 98447
4th Prize Rs.200/-
1035 2129 3126 3378 3839 6754 7209
7617 8077 8960
5th Prize Rs.100/-
0579 0689 0888 4443 4894 5491 8469
8952 9358 9636
6th Prize Rs.50/-
0262 2053 3394 5000 5931 7354 9068
0334 2374 3452 5038 6004 7475 9096
0403 2504 3455 5119 6169 7514 9192
0476 2638 3505 5293 6234 7532 9361
0630 2693 3582 5357 6235 7563 9376
0784 2800 3586 5394 6746 7809 9495
0884 2813 4027 5452 6824 8030 9542
1001 2837 4175 5465 7126 8476 9588
1060 2843 4242 5519 7178 8538 9716
1223 2867 4265 5571 7204 8616 9830
1338 2902 4455 5742 7213 8699
1366 3142 4472 5766 7220 8744
1537 3190 4575 5789 7247 8771
1769 3298 4967 5796 7267 8906
1861 3330 4972 5859 7309 8923

DAY - LION SERIES Dr No:59
1st Prize Rs.50000/- 475937
2nd Prize Rs.7000/- 64492
3rd Prize Rs.3500/-
18934 29415 29787 31664 42974
53380 64285 75121 86615 97519
4th Prize Rs.200/-
2529 3156 4166 4345 5071 6333 7262
8443 8787 8860
5th Prize Rs.100/-
1495 2721 3393 3969 4277 6209 7099
7204 9006 9184
6th Prize Rs.50/-
0099 2025 3191 4549 6512 7829 8973
0320 2038 3490 4575 6543 8039 9104
0478 2091 3546 4818 6626 8042 9182
0525 2252 3699 4946 6692 8139 9410
0703 2340 3743 4997 6989 8216 9491
0725 2374 3784 5028 7079 8386 9524
0802 2415 3997 5236 7145 8439 9546
0837 2574 4032 5309 7178 8522 9772
0916 2625 4119 5325 7194 8528 9869
0927 2650 4180 5606 7280 8532 9977
1358 2748 4250 5922 7403 8555
1398 2979 4252 5945 7656 8618
1480 3148 4385 5972 7674 8716
1491 3157 4493 6094 7699 8842
1515 3166 4513 6095 7804 8915

# మహిళలు మరింతగా ముందుకు రావాలి

రాష్ట్రపతిద్రౌపది ముర్ము అన్నారు. 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆమె జాతికి శుభాకాంక్షలు తెలుపుతూ సందేశం ఇచ్చారు. ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, స్వేచ్ఛ సమానత్వం ఈ గడ్డపై ఉంటుందని, అదే భారత రాజ్యాంగం గొప్పదనమని ఆమె పేర్కొన్నారు. దేశంలో మహిళలు అన్నిరంగాల్లోను ముందుకు వస్తున్నారని, మహిలలు మరింతగా వృద్ధిలోకి రావాలన్నారు. దేశంలోని మహిళాలోకం ఎలాంటి సవాళ్లనయినే ఎ దుర్కొనే సత్తా ఉన్నవారని పురుషులతో సమానంగా వారుసైతం వృద్ధిలోకి రావాలని ఆమె కాంక్షించారు. కులం, మతం, భాష, జాతి వైరుధ్యాలను విస్మరించి సర్వమానవ సమానత్వంతో మెలగాలని ఆమె దేశ ప్రజలకు సందేశం ఇచ్చారు. భారత్ సర్వతోముఖాభివృద్ధిలో మహిళలు పాత్ర కీలకంగా మారిందని, నేడు మహిళలు అన్నిరంగాల్లోను పాల్గొంటున్నారని, అన్నింటా బాధ్యతలు మోస్తున్నారని ఆమె అన్నారు. కొన్ని దశాబ్దాలక్రితంవరకూ మహిళల్లో ఈ చైతన్యం రాలేదని నేడు మహిళలు అన్నిరంగాల అభివృద్ధిలోను పాలుపంచుకుంటుండటం గర్వకారణం అన్నారు. ఇప్పటివరకూ మహిళలు లేని రంగాల్లోసైతం వారు తమ సాహసం, తెగువ, సత్తాను చాటిచెపుతున్నారని కొనియాడారు. మహిళా ఆర్థిక సాధికారతకోసం ప్రస్తుత ప్రభుత్వంప్రత్యేకప్రాధాన్యతనిచ్చిందని, ఆర్థిక సాధికారత నెలకొంటే కురటుంబంలో మహిళల స్థానం మరింత ధృఢపడుతుందని రాష్ట్రపతి అన్నారు. తద్వారా ఆమె సమాజానికి కూడా కొంత మేలుచేయగలుగుతుందన్నారు. సరోజిని నాయుడు, అమ్ముస్వామినాథన్, రమాదేవి, అరుణా అసఫాలి, సుచేత కృపలానీ వంటి మహిళలను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆమెసూచించారు. జాతిపిత మహాత్మాగాంధీతో కలిసి సతీమణి కస్తూర్బా స్వాతంత్ర్యోమంలో చివరివరకూ కలిసి నడిచారని, సంక్లిష్టమైన సత్యాగ్రహాల్లోకూడా పతిని వెన్నంటే ఉన్నారని ఆమెగుర్తుచేసారు. ప్రపంచ చిత్రపటంలో భారత్‌కు పూర్తి రక్షణ ఉన్న దేశంగా నిలిచిందని, ప్రపంచస్థాయి ప్రతిష్టను ఇనుమడింపచేసుకుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారత్ మానవతా లక్ష్యాలు, అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించే స్థాయికి చేరుకోవడం గర్వకారణమని అన్నారు. అంతర్జాతీయ వేదికలపై భారత్ సారధ్యం వహిస్తోందని, జి20 సమావేశాలకు అధ్యక్షస్థానంలో నిలవడమే ఇందుకు ఉదాహరణ అని ద్రౌపది ముర్ము స్పష్టంచేసారు.

# తిరుమల నడకదారుల్లో ఇనుపకంచె

## ఏర్పాటుకు ఉన్నతస్థాయి కమిటీ!

### 30 అడుగుల వరకు ఫోకస్ లైట్లు: టిటిడి నిర్ణయం

**తిరుమల,ఆగస్టు 14ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం రిజర్వుఅటవీప్రాంతం మధ్యలో తిరుమలకొండకు ఉన్న కాలినడకమార్గాల్లో క్రూరమృగాల బారి నుండి భక్తులను కాపాడటానికి శాశ్వతంగా "ఇనుపకంచే" ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసేందుకు ఉన్నతస్థాయి కమిటీని నియమించారు. నడకమార్గాల్లో మెట్లకు రెండువైపులా ఇనుపకంచె ఏర్పాటుకు అటవీశాఖతోబాటు కేంద్ర,రాష్ట్రప్రభుత్వ ఉన్నతాధికారులు కమిటీలో ఉంటారన్నారు. ఈ కమిటీ అధ్యయనం చేసి నివేదిక సమర్పించిన అనంతరం తగిన చర్యలు తీసుకునే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం అడుగులు వేయనుంది. కాలినడక మార్గాల్లో అటవీప్రాంతాన్ని తాకేలా 30అడుగుల దూరం వరకు కనిపించేలా "ఫోకస్‌టలైట్లు "ఏర్పాటు కానున్నాయి. తిరుమలకు కాలినడక మార్గాలైన అలిపిరి, శ్రీవారిమెట్టు మీదుగా దివ్యదర్శనం టోకెన్ భక్తులను అనుమతినిస్తున్న టిటిడి అధికారులు కొన్ని ఆంక్షలను అమలుచేస్తున్నారు.ఉదయం 5గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు 12ఏళ్ళలోపు పిల్లలతో తల్లిదండ్రులను తిరుమలకు అనుమతిస్తారు. ఆ తరువాత రాత్రి 10గంటల వరకు మాత్రమే కాలినడక భక్తులను అనుమతించనున్నారు. ఇటీవల కాలినడకమార్గాల్లో చిరుతల సంచారం ఎక్కువగా ఉండటంతో భక్తులపై దాడి చేయడం,ఏకంగా జూన్ 22న కౌశిక్ (04)పై దాడి చేసి తీవ్రంగా గాయపరచడం, తాజాగా గత శుక్రవారం రాత్రి లక్షిత(06)బాలికపై చిరుత దాడిచేసి అటవీప్రాంతంలోకి లాక్కెళ్లి దారుణంగా గొంతునులిమి చంపి తలభాగాన్ని పూర్తిగా తినేసిన ఘటన విషాదకరంగా మారింది. ఈ నేపథ్యంలో తిరుమలకు వచ్చే కాలినడక భక్తుల భద్రత విషయంగా సోమవారం మధ్యాహ్నం తిరుపతిలోని పద్మావతి విశ్రాంతి భవనంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి నేతృత్వంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి,జెఇఒలు సదాభార్గవి,వీరబ్రహ్మం, తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, అటవీశాఖ అదనపు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ శాంతిప్రియపాండే,తిరుపతి జిల్లా జెసి డికె బాలాజీ, తిరుపతి సిసిఎఫ్ నాగేశ్వరరావు, ఎస్వీ జూపార్కు క్యూరేటర్ శెల్వం తదితరులతో కలసి కీలక సమావేశం నిర్వహించారు. దాదాపు రెండున్నరగంటల పైగా జరిగిన ఈ కీలక సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సాయంత్రం ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి మీడియాప్రతినిధులకు వెల్లడించారు.

**కాలినడక భక్తులకు 'ఊతకర్రలు'**

కాలినడకన మెట్లదారిలో తిరుమలకు వచ్చే భక్తులకోసం 2006లో దివ్యదర్శనం పేరుతో దర్శనం వెసలుబాటు కల్పించడం జరిగిందని,అప్పట్లో రోజుకు 6వేలమంది మాత్రమే వచ్చేవారని ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి తెలిపారు. అప్పటినుంచి ఇప్పటి వరకు రోజురోజుకూ ఎంతో భక్తివిశ్వాసాలతో తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగిందని, నేడు 25వేలమందివరకు చేరిందన్నారు. కాలినడకన వచ్చే భక్తులకు ఎలాంటి నడకమార్గాల్లో వన్యప్రాణులు, క్రూరమృగాల నుంచి ఎలాంటి అపాయం లకగకుండా వారి ప్రాణరక్షణే ధ్యేయంగా పలు నిర్ణయాలు తీసుకున్నట్లు ఛైర్మన్ తెలిపారు. అలిపిరి, శ్రీవారిమెట్టు మార్గాల్లో ఉదయం 5గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు 12ఏళ్ళలోపు పిల్లలను అనుమతినిస్తామన్నారు. పెద్దవారిని రాత్రి 10గంటల వరకే అనుమతించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. నడకదారి భక్తులకు సహాయంగా ప్రతి ఒక్కరికీ ఊతకర్ర ఇవ్వాలని నిర్ణయించామన్నారు. అలిపిరి నుండి గాలిగోపురం వరకు, గాలిగోపరం నుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు మరిన్ని భద్రత చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. భక్తుల భద్రతకు అటవీశాఖ ఆధ్వర్యంలో నిపుణులైన అటవీసిబ్బందిని నియమించుకోవడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. తిరుమలకు ఉన్న నడకదారుల్లో భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి స్పష్టం చేశారు.నడకదారుల్లో వన్యప్రాణుల కదలికలను పరిశీలించేందుకు 500 సిసికెమెరాలు ఏర్పాటుచేస్తున్నామని, అవసరమైతే డ్రోన్లు కూడా వినియోగిస్తామన్నారు. వైల్డ్‌లైఫ్ అవుట్‌పోస్టులు 24/7గంటలు ఏర్పాటుచేసి అనిమల్ ట్రాకర్స్, వైద్యులను అందుబాటులో ఉంచుతామన్నారు. తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్‌లో రోజుకు 15వేల దివ్యదర్శనం టోకెన్లను జారీచేస్తున్నామని, మధ్యలో గాలిగోపురం వద్ద వీటిని స్కానింగ్ చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. టోకెన్లు పొందిన భక్తులు రోడ్డుమార్గంలో కూడా తిరుమలకువెళ్ళవచ్చని ఛైర్మన్ చెప్పారు.అలిపిరి నుండి తిరుమల వరకు కాలినడక మార్గాల్లో ఫోకస్‌లైట్లు ఏర్పాటుచేయనున్నామన్నారు.


న్యూఢిల్లీలో సోమవారం కూరగాయలమ్ముకునే రామేశ్వర్‌తో కలిసి భోజనం చేస్తున్న రాహుల్

# లక్షితను చంపిన చిరుత బందీ

## తిరుపతి జూకు తరలింపు.. కాలినడక మార్గాల్లో మరో చిరుత, ఎలుగుబంటి సంచారం

**తిరుమల,ఆగస్టు 14ప్రభాతవార్తప్రతినిధి:** అలిపిరి కాలినడక మార్గంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపంలో నాలుగురోజులక్రిందట తిరుమలకు వస్తున్న ఆరేళ్ళ లక్షిత బాలికపై దాడిచేసి, దారుణంగా చంపితినిన చిరుతను ఎట్టకేలకు అటవీశాఖ అధికారులు ఆదివారం అర్ధరాత్రి బంధించారు. అటవీమార్గంలో చిరుత సంచారం గమనిస్తూ బోనులు ఏర్పాటుచేయడంతో బాలికపై దాడిచేసి చంపిన ఘటనాస్థలిలోనే చిరుత బంధీ కావడం జరిగింది. ఓ చిరుత బంధీ అయిందనే భయం వీడిన కాలినడక భక్తులకు సోమవారం మధ్యాహ్నం మళ్ళీ నడకమార్గంలో మరో చిరుతను భక్తులు గమనించారు. అటవీశాఖ సిబ్బందికి



సమాచారం అందించి భక్తులు గుంపుగా పెద్దగా శబ్దాలు చేయడంతో చిరుత అడవిలోకి పరుగులు తీసింది. ఇదే సమయంలో శ్రీవారిమెట్టుమార్గంలో 2వేల మెట్ల వద్ద ఎలుగుబంటి హల్‌చల్ చేయడంతో భక్తులు పరుగులుతీశారు. ఈ నేపథ్యంలో కాలినడక మార్గాల్లో చిరుతలు, ఎలుగుబంట్లు సంచారంతో భక్తులు భయాందోళన చెందుతున్నారు.అలిపిరి నుంచి తిరుమలకు కాలినడకన వచ్చే శేషాచలంఅటవీప్రాంతంలోని మార్గంతోబాటు మొదటిఘాట్‌రోడ్డుకు అనుసంధానమయ్యే కొన్నిచోట్ల, రెండోఘాట్‌లో కొన్నిచోట్ల చిరుతల సంచారం ఉన్నట్లు సిసికెమెరాలు ఏర్పాటు చేశారు. శుక్రవారం రాత్రి అలిపిరి నడకమార్గంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపంలో ఆరేళ్ళచిన్నారి లక్షిత పై దాడిచేసి దారుణంగా చంపితినేసిన చిరుతపులిని బంధించేందుకు టిటిడి అధికారులు, అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన బోనులు, ట్రాఫ్ సిసికెమెరాల్లో మూడు చిరుతలు ఉన్నట్లు గుర్తించారు. ఈ చిరుతలు శేషాచలం అడవిలో అలిపిరి నుండి గాలిగోపురం, గాలిగోపురం నుంచి లక్ష్మీనరసింహస్వామి ఆలయం, 38వ మలుపుప్రాంతాల్లో ఐదుచోట్ల ఒకేరాత్రి సంచరించినట్లు కనుగొన్నారు. ఈ నేపథ్యంలో రక్తం మరిగిన నాలుగేళ్ళ చిరుతను బోనులో బంధించారు. చివరకు దాన్ని తిరుపతిలోని ఎస్వీ జూకు తరలించారు.



# ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్‌గా డా॥ఎన్.సుధాకర్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు14:** మాజీ ఎమ్మెల్యే, డాక్టర్ ఎన్. సుధాకర్‌రావుకు కీలకమైన పదవి దక్కింది. ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్‌గా ఆయనను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఆరోగ్య శ్రీ ట్రస్ట్ వైస్ ఛైర్మన్‌గా వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ లేదా ముఖ్య కార్యదర్శి, కార్యదర్శి వ్యవహరిస్తారు. ట్రస్ట్ సభ్యులుగా ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, పంచాయతీ రాజ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, వైద్యఆరోగ్య శాఖ కమిషనర్, వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్, వైద్య విద్య డైరెక్టర్, వైద్యవిధాన పరిషత్ కమిషనర్, నిమ్స్ డైరెక్టర్, ఆర్థిక శాఖ సలహాదారు. ఆరోగ్యశ్రీ సీఈవో కొనసాగుతారు. ఇప్పటి వరకు ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్‌గా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు వ్యవహారం చేవారు. ఇక నుంచి ఆరోగ్యశ్రీ ట్రస్ బోర్డు ఛైర్మన్‌గా డాక్టర్ సుధాకర్‌రావు బాధ్యతలు నిర్వహించనున్నారు. సుధాకర్‌రావుకు ఎంతో రాజకీయ నేపథ్యం ఉంది. ఆయన టిడిపి హాయాంలో 1999 నుంచి 2003 వరకు ఎమ్మెల్యేగా ఉన్నారు. అసెంబ్లీ ఎస్టిమేట్ కమిటీ సభ్యుడుగా ఉన్నారు. ఏపీ టూరిజం డైరెక్టర్ విధులు నిర్వహించారు. 2010,సెప్టెంబర్ 3న టిఆర్ఎస్‌లో చేరారు. చెన్నూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు నిర్వహించారు. అక్కడ నుంచి పోటీ చేసి 2700 ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఎంపీ ఎన్నికల సమయంలో అదే నియోజకవర్గం నుంచి 31వేల ఓట్లు సాధించారు. 2014 నుంచి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు మద్దతుగా నిలిచారు. ఆయన గెలుపులో పూర్తి సహకారం అందించారు.

# దత్తాత్రేయను కలిసిన చంద్రబాబు దంపతులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు14:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు దంపతులు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను కలిశారు. హర్యానా రాజ్ భవన్‌లో మర్యాదపూర్వకంగా చంద్రబాబు,భువనేశ్వరి కలిశారు. వ్యక్తిగత పర్యటన మీద చంద్రబాబు కుటుంబ సభ్యులు మూడు రోజుల పర్యటన నిమిత్తం ఈ నెల 11న చండీగఢ్ వెళ్లారు. సోమవారం సాయంత్రం తిరిగి వచ్చారు.

## వారం - వర్జ్యం

**15-8-2023 మంగళవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి ఆశ్లేష
చతుర్దశి ఉ.11-27; పుష్యమి మ.01-58
వర్జ్యం తె.04-06 ల 05-52
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్మహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** స్త్రీలకు శుభ యోగం. మీ శక్తి సామర్థ్యాలకు తగిన గుర్తింపు లభిస్తుంది.

**వృషభం:** రుణాలు చేస్తారు. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**మిథునం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**కర్కాటకం:** వాహన యోగం. ప్రయాణం లాభిస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి.

**సింహం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. శుభ కార్య చర్యలు ఫలిస్తాయి.

**కన్య:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**తుల:** వాహన యోగం. ప్రయాణం లాభిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**వృశ్చికం:** ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. సమస్యలు పరిష్కారం.

**ధనుస్సు:** ఆలోచనలు అస్థిరంగా వుంటాయి. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మకరం:** వ్యాపారులకు యథాతథం. వృత్తి వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

**కుంభం:** క్రయ-విక్రయాలు సామాన్యం. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు.

**మీనం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. విద్యార్థులకు పరీక్షల్లో విజయం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# డిసెంబరు నుండి బ్యాంకుల్లో వారానికి 5 రోజుల పని!

**హైదరాబాద్, ఆగస్టు 14. ప్రభాతవార్త:** బ్యాంకుల్లో డిసెంబరు నెల నుండి వారానికి 5 రోజుల పని విధానం అమల్లోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ మేరకు దీనికి సంబంధించి బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్లు చేసిన ప్రతిపాదనలకు ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ ఆమోదం తెలిపింది. ఈ ప్రతిపాదనలను ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిశీలనకు పంపింది. దీనికి త్వరలో గ్రీన్ సిగ్నల్ వస్తోందని బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్లు చెబుతున్నాయి. దేశ వ్యాప్తంగా 1.54 మిలియన్ల మంది ఉద్యోగులు ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకుల్లో పనిచేస్తున్నారు. దేశ వ్యాప్తంగా ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల్లో 95 వేల మంది, సహకార బ్యాంకుల్లో మరో 96 వేల మంది ఉద్యోగులు ప్రస్తుతం పనిచేస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకుల్లో నెలలో రెండు శనివారాలు సెలవులుగా అమలవుతున్నాయి. వారానికి ఐదు రోజుల పని విధానాన్ని కేంద్రం ఆమోదిస్తే ఇకపై అన్ని శనివారాలు సెలవు దినాలుగా పరిగణించబడతాయి. ఈ విధానానికి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం సైతం సానుకూలంగా స్పందించినట్లు ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి. అయితే ఇదే సమయంలో ఐదు రోజుల పనికి అమలయినట్లయితే ఆ సమయాన్ని అధిక మించేందుకు సాధారణ బ్యాంకు పని దినాల్లో అదనపు పని గంటలు అంటే సుమారు 45 నిముషాలు పాటు పెంచే అవకాశాలు ఉన్నట్లు పేర్కొంటున్నాయి. కాగా ప్రస్తుతం ప్రభుత్వ కార్యాలయాలు వారానికి ఐదు రోజులు పని చేస్తున్నాయి. జీవిత బీమా సంస్థ కూడా వారానికి ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేస్తోంది.

# దేశవ్యాప్తంగా 954 మంది పోలీసులకు పతకాలు

- తెలంగాణ నుంచి 34 మంది, ఎపి నుంచి 29 మంది ఎంపిక
- తెలంగాణ గ్రేహౌండ్స్ చీఫ్ విజయ్‌కుమార్, సంగారెడ్డి ఎస్‌పి రమణకుమార్‌కు రాష్ట్రపతి విశిష్ట పతకాలు




రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు పొందిన గ్రేహౌండ్స్ చీఫ్ విజయ్‌కుమార్, సంగారెడ్డి ఎస్‌పి రమణకుమార్

**హైదరాబాద్, ఆగస్టు 14. ప్రభాతవార్త:** పంద్రాగస్టు సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన పోలీసులకు కేంద్రం ప్రకటించే పతకాలు ఈ ఏడాది 954 మందికి దక్కాయి. ఇందులో 229 మందికి పోలీసు గాలంటరీ పతకాలు, 82 మందికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 642 మందికి పోలీసు సేవా పతకాలు దక్కాయి. కాగా ఈ పతకాలు తెలంగాణ నుంచి 34 మందికి ఎపి నుంచి 22 మందికి దక్కాయి. తెలంగాణ నుంచి 22 మందికి పోలీసు గాలంటరీ, పది మందికి పోలీసు సేవా పతరాలు, ఇద్దరికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతరాలు లభించాయి. ఎపి నుంచి ఒకరికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకం లభించగా 18 మందికి పోలీసు గా లంటరీ పతకాలు, పది మందికి విశిష్ట సేవా పతకాలు లభించాయి.

తెలంగాణ నుంచి రాష్ట్రపతి విశిష్ట సేవా పత కాలు అందుకున్న వారిలో గ్రే హౌండ్స్ అదనపు డిజి విజయ్ కుమార్, సంగారెడ్డి జిల్లా ఎస్‌పి మాదాటి రమణ కుమార్‌లు వున్నారు. గాలంటరీ పతకాలు అందుకున్న వారిలో నిఘా విభాగం ఎస్‌పి భాస్కరన్, ఇన్‌స్పెక్టర్లు శివప్రసాద్, పురుశోత్తం రెడ్డి, ఆర్ఐ రమేష్, ఎస్ఐ బండారి కుమార్, ఆర్‌ఎస్ఐలు మహేష్, షేక్ నాగుల్ మీరా, హెడ్ కానిస్టేబుళ్లు ఆది నారాయణ, అశోక్, కా నిస్టేబుళ్లు సందీప్ కుమార్, కార్తిక్, మధు, సంపత్, సునీల్ కుమార్, సుకుమార్, కళ్యాణ్ కుమార్, శ్రీధర్, రవీంద్రబాబు, రాథోడ్ రమేష్, మహేందర్ రావు, శివకు మార్, దివంగత గ్రేహౌండ్స్ కమాండో సుశీల్ కుమార్‌లు వున్నారు. కాగా పోలీసు సేవా పతకం పొందిన వారిలో అదనపు ఎస్పీలు బండి వెంకటేశ్వర రెడ్డి మిశెట్టి రామకృష్ణ ప్రసాదరావు, ఆత్మకూరి వెంకటేశ్వరి, ఆర్‌ఎస్ఐలు ఆందోజు సత్యనారాయణ, మహంకాళి మధు, అజెల్ల శ్రీనివాసరావు, ఆర్ఐ వెంకటయ్య, కమాండో భాను ప్రసాదరావు, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లులు వున్నారు.

# మరో భారీ భూవేలానికి హెచ్‌ఎండిఎ నోటిఫికేషన్

**హైదరాబాద్, ఆగస్టు 14. ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధానికి సమీపంలో మరో భారీ భూ వేలాని హెచ్‌ఎండిఎ సిద్ధమవుతుంది. మోకిలా రెండవ దశలో ప్లాట్ల వేలానికి నోటిఫికేషన్ ఇచ్చింది. మొత్తం 300 ప్లాట్లలో 98,975 గజాల స్థలానికి సంబంధించి నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 98,975 గజాల అమ్మకంతో రూ.800కోట్ల రూపాయలు సమకూరుతాయని ప్రభుత్వం అంచనా వేస్తుంది. కాగా ఈ లే అవుట్‌లో 300 నుంచి 500 గజాల వరకు ప్లాంట్లు అందుబాటులో ఉన్నాయి. వేలంలో పాల్గొనేందుకు ఆగస్టు 21వ తేది వరకు రిజిస్ట్రేషన్‌కు అవకాశం ఇచ్చింది. కాగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రూ.1180 చెల్లించాలని హెచ్‌ఎండిఎ తన నోటిఫికేషన్‌లో పేర్కొంది. రిజిస్ట్రేషన్‌తో పాటు రూ.1లక్ష రూపాయలు డిపాజిట్ చేయాలని తెలిపింది. గజానికి కనీసం ధర రూ.25వేలుగా నిర్ణయించింది. కాగా మోకిల తొలి ఫేజ్ వేలంలో గరిష్టంగా గజానికి రూ.1.05 లక్షలు, కనిష్టంగా రూ.72వేలు పలికిన తెలిసిందే.

### వివేకా హత్య కేసు..

# సిబిఐ కోర్టుకు హాజరైన అవినాష్‌రెడ్డి

## తదుపరి విచారణ సెప్టెంబరు 1కి వాయిదా

**హైదరాబాద్, ఆగస్టు 14. ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు విచారణలో భాగంగా కడప ఎంపి అవినాష్ రెడ్డి సోమవారం నాడు నాంపల్లిలోని సిబిఐ కోర్టుకు హాజరయ్యారు. ఆగస్టు 14వ తేదీన జరిగే విచారణకు తప్పనిసరిగా హాజరు కావాలని సిబిఐ కోర్టు గత నెలలో సమన్లు జారీ చేయడం తెలిసిందే. ఈ నేప థ్యంలో ఆయన కోర్టుకు విచారణకు వచ్చారు. ఈ సందర్భంగా వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించి అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి, ఉదయ్ కు మార్ రెడ్డిల పాత్రపై సిబిఐ అధికారులు కోర్టుకు 145 పేజీల అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేశారు. కాగా ఈ విచారణకు వివేకా హత్య కేసులో అప్రూవర్‌గా మారిన ద స్తగిరి మినహా ఇతర నిందితులు హాజరయ్యారు. ఇదే సమయంలో చంచల్‌గూడ జైల్లో వున్న భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శంకర్ రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి, ఉమాశంకర్ రెడ్డి, సునీ ల్ యాదవ్‌లను పోలీసులు భద్రత మధ్య కోర్టులో హాజరు పరిచారు. ఈ సందర్భంగా కొద్దిసేపు నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. కోర్టుకు మొదట అవినాష్ రెడ్డి చేరుకోగా చంచల్‌గూడ జైల్లో వున్న వారు రావడంలో ఆలస్యం జరిగింది. దీంతో వివేకా హత్య కేసు విచారణ కొద్దిసేపు వాయిదాపడింది. చివరకు అందరు వచ్చాక ఈ కేసును విచారించిన న్యాయమూర్తి తదుపరి విచారణను సెప్టెంబర్ ఒకటవ తేదీకి వాయిదా వేశారు. అనంతరం అవినాష్‌రెడ్డి తన అనుచరులతో వెళ్లిపోగా చంచల్‌గూడ నుంచి వచ్చిన నిందితులను తిరిగి పోలీసులు జైలుకు తరలించారు.

# ఉత్తమ పోలీసు అధికారులుగా ఎంపికైన ఐదుగురికి డిజిపి సన్మానం

**హైదరాబాద్, ఆగస్టు 14. ప్రభాతవార్త:** కీలక కేసుల విచారణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి కేసులను ఓ కొలిక్కి తేవడంతో పాటు స్వల్ప వ్యవధిలో నిందితులను అరెస్టు చేయడంలో విశేష కృషి చేసినందుకు కేంద్రం ప్రకటించిన ఉత్తమ పోలీసు అధికారుల అవార్డులకు ఎంపికైన ఐదుగురు పోలీసు అధికారులను డిజిపి అంజనీ కుమార్ సో మవారం తన కార్యాలయంలో సన్మానించారు. ప్రతీయేటా ఆగస్టు 12వ తేదీన ఈ అవార్డులను కేంద్ర హోం శాఖ ప్రకటించడం తెలిసిందే.

ఈసారి ఈ అవార్డులకు రాష్ట్రం నుంచి ఎస్ఐబి అదనపు ఎస్‌పి తిరుపతన్న, నిఘా విభాగం డిఎస్‌పి సత్యనారాయణ రాజు, వరంగల్ టాస్క్‌ఫోర్స్ ఎసిపి మూల జితేందర్ రెడ్డి, బోధన్ ఎసిపి కిరణ్ కుమార్, మహిళా భద్రతా విభాగం డిఎస్‌పి శ్రీనివాసరావులు ఎంపికైన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో ఐదుగురు అధికారులను డిజిపి అంజనీ కుమార్ తన కార్యాలయానికి పిలిపించుకుని సన్మానించి మెమోంటోలు అందజేశారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. భవిష్యత్తులో మరింతగా రాణించాలని ఆయన ఆకాక్షించారు.

ఈ కార్యక్రమంలో రైల్వే విభాగం అదనపు డిజి శివధర్ రెడ్డి, సిఐడి చీఫ్ మహేష్ భగవత్, పి అండ్ ఎల్ ఐజి రమేష్, మల్టీ జోన్ 1, 2 ఐజిలు చంద్ర శేఖర్ రెడ్డి, షా నవాజ్ ఖాసీం, పోలీసు శిక్షణా విభాగం ఐజి డాక్టర్ తరుణ్ జోషి తదితరులు పాల్గొన్నారు.

### డిజిపి కార్యాలయాన్ని సందర్శించిన ప్రొబేషనరీ ఐఎఎస్‌లు

ఇదిలావుండగా ఎనిమిది మంది ప్రొబేషనరీ ఐఎఎస్ అధికారులు సోమవారం నాడు డిజిపి కార్యాలయాన్ని సందర్శించి డిజిపి అంజనీ కుమార్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక పోలీసు శాఖలో వచ్చిన మార్పులు, సంస్కరణలకు సంబంధించిన వివరాలను వారికి తెలిపారు. పునశ్చరణ తరగతుల శిక్షణలో భాగంగా ఎనిమిది మంది ప్రొబేషనరీ ఐఎఎస్‌లు డిజిపి కార్యాలయాని విచ్చేశారు.

# పంద్రాగస్టు సందర్భంగా రాజ్‌భవన్‌లో నేడు ఎట్‌హోం

## సోమాజిగూడ-ఖైరతాబాద్ మార్గం సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మూసివేత

**హైదరాబాద్, ఆగస్టు 14. ప్రభాతవార్త:** పంద్రాగస్టు సందర్భంగా మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై ఎట్ హోం కార్యక్రమం ని ర్వహించ నుండడంతో ఖైరతాబాద్, సోమాజిగూడ మార్గాన్ని సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు మూసివేయనున్నారు. ఇదే సమయంలో పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ సమయంలో ఖైరతాబాద్, సోమాజిగూడ మార్గంలో వెళ్లే వారు ఇతర మార్గాలను ఎంచుకోవాల్సి వుంటుంది. ఈ మేరకు సిటీ ట్రాఫిక్ చీఫ్ గొట్టె సుధీర్ బాబు సోమవారం ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేయనున్న సిఎం కెసిఆర్, డిప్యూటీ సిఎంలు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, శాసనసభ స్పీకర్, మండలి ఛైర్మన్ సహా ఇతర మంత్రులు రాజ్‌భవన్ ఒకటవ నంబర్ గేటు నుంచి వచ్చి రెం డవ గేటు నుంచి వెళతారు. వీరి వాహనా లు అదే ప్రాంతంలోని పార్కింగ్ కేంద్రంలో నిలుపుతారు. వీరితో పాటు వచ్చే పింక్ పాస్‌లు కలిగిన ఇతర అతిథులు రాజ్‌భవన్ మూడవ గేట్ నుంచి వచ్చి అదే గేటు నుంచి వెళ్లాల్సి వుంటుంది. వీరి వాహనాలు కూడా అదే ప్రాంతంలోని పార్కింగ్ కేంద్రంలో నిలపాల్సి వుంటుంది. కాగా వైట్ కార్ పాస్‌లు కలిగిన వారు మూడవ నం బర్ గేట్ నుంచి రాజ్‌భవన్‌లో రావాల్సి వుంటుంది. వీరి వాహనాలను ఎంఎం టిఎస్, పార్క్ హోటల్, నాసర్ పాఠశాల, లేక్ వ్యూ గెస్ట్ హౌస్‌తో పాటు అదే మార్గం లో సింగల్ లైన్‌లో పార్క్ చేయాల్సి వుంటుంది. ఎట్ హోంకు వచ్చే అతిథులు పోలీసులకు సహకరించాలని సిటీ ట్రాఫిక్ చీఫ్ కోరారు.

# తండ్రీకొడుకుల్ని బలిగొన్న నీట్

### స్టాలిన్ ఆవేదన.. పంద్రాగస్టు తేనీటి విందు బాయ్‌కాట్

**చెన్నై, ఆగస్టు 14:** ఎంబిబిఎస్ చదవాలనే కలను చెరిపేసిన నీట్ పరీక్ష 19 యేళ్ల విద్యార్థిని బలవన్మర ణం వైపు అడుగులేయించింది. కొడుకు లేదనే బాధ తట్టుకోలేని ఆ తండ్రి కూడా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తమిళనాడు నుంచి మరో నీట్ మరణం నమోదు కాగా, ఆవేదక వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, పనిలో పనిగా గవర్నర్ ఆర్ఎన్ రవికి చురకలు అంటించారు. ఎట్టి పరిస్థితుల్లో ఎవరూ ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడొద్దని నేను విజ్ఞప్తి చేస్తున్నా. మీ ఎదుగుదలకు ఆటంకంగా ఉన్న నీట్ పరీక్షను ఎట్టి పరిస్థితుల్లో రద్దు అయ్యి తీరుతుంది. అందుకోసం ప్రభుత్వం న్యాయపరమైన మార్గం ద్వారా ప్రయత్నాలు చేస్తోందని సిఎం స్టాలిన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమిళనాట నీట్ పరీక్ష కారణంగా విద్యార్థులు చనిపోతుండడం తెలిసిందే. ఈ క్రమంలో నీట్ రద్దు కోసం జ్యూడిషియల్ కమిటీ ద్వారా తమ వంతు ప్రయత్నాలు కూడా చేసింది స్టాలిన్ ప్రభుత్వం. నీట్ రద్దు కోసం అసెంబ్లీ తీర్మానం ద్వారా బిల్లును తీసుకురాగా, గవర్నర్ ఆర్ఎన్ రవి మాత్రం దానిని ఆమోదించడం లేదు. నీట్ పరీక్ష జరగాల్సిందేనని గవర్నర్ రవి తన అభిప్రాయం చెబుతున్నారు. ఈ క్రమంలో స్టాలిన్ సోమవారం ప్రకటనలోనూ నీట్ హద్దులు రానున్న కొన్ని నెలల్లో బద్దలై తీరతాయని పేర్కొన్నారు. సంతకం చేయను అని ఎవరైతే అంటున్నారో, రాజకీయ మార్పులు చోటు చేసుకుంటే వాళ్లు ఎలాగూ కరనిపించకుండా పోతారు. అప్పుడు అన్నిమార్గాలు సుగమనం అవుతాయి అని తన ప్రకటనలో పేర్కొన్నారాయన. సెల్వం (19) అనే విద్యార్థి రెండుసార్లు నీట్ రాసినా అర్హత సాధించలేదు. దీంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొడుకు మరణం తట్టుకోలేక తండ్రి జగదీశ్వరన్ కూడా సోమవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తండ్రీకొడుకుల మరణాలపై ఆవేదన వ్యక్తం చేసిన స్టాలిన్, ఇవే చివరి నీట్ మరణాలు కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. నీట్ వ్యతిరేక బిల్లు విషయంలో గవర్నర్ చేస్తున్న తాత్సారం, నీట్ జరిగి తీరాలనే మొండిపట్టును తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. ఈ క్రమంలో పంద్రాగస్టుకు గవర్నర్ ఆర్ఎన్ రవి ఇస్తున్న తే నీటి విందును బహిష్కరిస్తున్నట్లు సిఎం స్టాలిన్ స్వయంగా ప్రకటించారు.








# రాష్ట్రంలో మూడు రోజులు వర్షాలు

## హైదరాబాద్‌సహా పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

**హైదరాబాద్, ఆగస్టు 14. ప్రభాత వార్త:** తెలంగాణలో మూడు రోజులపాటు అక్కడక్కడా తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. దీని ప్రభావంతో మూడు రోజులు రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే వీలుందని పేర్కొంది. బంగాళాఖాతంలో మయన్మార్, బంగ్లాదేశ్ పైన మేఘాలు ఆవరించి ఉన్నాయని, అవి తెలుగు రాష్ట్రాల వైపునకు కదులుతు న్నాయని వెల్లడించింది. రాష్ట్రంలోని నల్లగొండ, హైదరాబాద్, భువనగిరి, వికారాబాద్, మేడ్చల్, సిద్దిపేట్ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాటికి ఎల్లో అలర్ట్‌ను వాతావరణ కేంద్రం ప్రకటించింది. కాగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. రాష్ట్రంలో గడచిన 24 గంటల్లో వివిధ ప్రాంతాల్లో నమోదైన వర్షపాతం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తాండూరులో6 14.5 మిల్లీ మీటర్లు, ముత్తారంలో 14.5 మిల్లీ మీటర్లు, సత్యన్నారాయణపురంలో 14.3 మిల్లీ మీటర్లు, జయ్‌పూర్‌లో 10.8 మిల్లీ మీటర్లు, కన్నాయిగూడెంలో 9.3 మిల్లీ మీటర్లు, కొండాపూర్‌లో 7.8 మిల్లీ మీటర్లు, జైయానంద్‌లో 7.5 మిల్లీ మీటర్లు, రవీంద్రనగర్‌లో 6.5 మిల్లీ మీటర్లు, బెల్లంపల్లిలో 6.3 మిల్లీ మీటరులన, ఈ బయ్యారంలో 5.5 మిల్లీ మీటర్లు, బేలలో 4.5 మిల్లీ మీటర్లు, నాసాపూర్‌లో 4.3 మిల్లీ మీటర్ల వర్షపాతం రికార్డయింది.


**BEFORE THE HONE'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**O.A. No. 270 of 2020**
**HDFC Bank Limited ...Applicant**
**AND**
**M/s. Shivtex ...Defendants**
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
1. **M/s. Shivtex,** Rep by Manging Partner Sunita Devi, 3-4-258, 1st Floor, Prashant Market, Gunj Bazar, Secunderabad - 500003, Telangana.
2. **Mrs. Sunita Devi,** W/o. Mahaveer Kumar Kewal, Age: 49 Years, Occ: Business, 3-4-258, 1st Floor, Prashant Market, Gunj Bazar, Secunderabad - 500003, Telangana. **Also at:** Mrs. Sunita Devi, W/o. Mahaveer Kumar Kewal, Age: 49 Years, Occ: Business, H. No. 3-9-65, 66 and 67, West Marredpally, Secunderabad, Telangana. **Also at:** Mrs. Sunita Devi, W/o. Mahaveer Kumar Kewal, Age: 49 Yrs, Occ: Business, 3-42-17, 2nd Floor, Smart Colony, West Marredpally, Secunderabad - 500003, Telangana. 3. **Mahaveer Kumar Kewal,** S/o. Kewal Chand Mahaveer, Age 55 Years, Occ-Business, R/o. No. 3-4-258, 1st Floor, Prashant Market, Gunj Bazar, Secunderabad - 500038, Telangana. **Also at: Mahaveer Kumar Kewal,** S/o. Kewal Chand Mahaveer, Age 55 Years, Occ-Business, H. No. 3-9-65, 66 and 67, West Marredpally, Secunderabad, Telangana. **Also at: Mahaveer Kumar Kewal,** S/o. Kewal Chand Mahaveer, Age 55 Years, Occ-Business, 3-42-17, 2nd Floor, Smart Colony, West Marredpally, Secunderabad - 500003, Telangana.
4. **Mr. Manoj Kumar,** S/o. Kewal Chand Mahaveer, Age: 49 Years, Occ: Business, 3-4-258, 1st Floor, Prashant Market, Gunj Bazar, Secunderabad - 500003, Telangana. **Also at: Mr. Manoj Kumar,** S/o. Kewal Chand Mahaveer, Age: 49 Years, Occ: Business, 3-42-17, 2nd Floor, Smart Colony, West Marredpally, Secunderabad - 500003, Telangana.
5. **Mr. Sanjay Kumar,** S/o. Kewal Chand Mahaveer, Age: 46 Years, Occ: Business, 3-4-258, 1st Floor, Prashant Market, Gunj Bazar, Secunderabad - 500003. **Also at: Mr. Sanjay Kumar,** S/o. Kewal Chand Mahaveer, Age: 46 Years, Occ: Business, 3-42-17, 2nd Floor, Smart Colony, West Marredpally, Secunderabad - 500003, Telangana. **...Defendants**

Please take the summons in the above **O. A. No. 270 of 2020** filed by the Applicant for Recovery of money of **Rs. 1,97,78,216/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vartha"** Telugu Daily, Hyderabad District Edition newspaper and posted the matter to **18.09.2023.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **18.09.2023 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or by an Advocate duly instructed as to why the reliefs prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence
Given under my hand and seal of this Tribunal on this the **5th Day of August 2023.**
(By order of the Court)
**Asst. Registrar**
**Debts Recovery Tribunal - II**
**Hyderabad.**




ఫార్మసీ కళాశాల నమూనా చిత్రం

# సిద్దిపేట ఫార్మసీ కళాశాలకు కౌన్సిల్ అనుమతి

## 60 సీట్లతో ఈ యేడాది విద్యా సంవత్సరం తరగతుల ప్రారంభం

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 14, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కేంద్రంలో రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు చొరవతో చిన్నకోడూరు మండల పరిధిలోని రామంచలో ఎగ్జిబిషన్ సొసైటీ అధ్వర్యంలో నిర్మాణం అవుతున్న శ్రీ రంగనాయకసాగర్ స్వామి ఫార్మసి కళాశాలకు ఫార మ్రసీ కౌన్సిల్ అనుమతినిచ్చారు. ఈ విద్యా సంవత్సరం 2023-24 నుంచి బి.ఫార్మసీ మొదటి సంవత్సరంతో కోర్సు ప్రారంభం కానున్నాయి. 60 సీట్లతో మొదటి సంవత్సరానికి అడ్మిషన్‌కు అనుమతి ఇస్తూ సోమవారం 14-08 ఉత్తర్వు కాలేజీకి 9293 నంబరు కేటాయించారు. ఉసా మ్రనియా విశ్వవిద్యాలయానికి అనుబంధ నిర్వహణ ఉంటుంది. కళాశాల నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతూ తుది దశకు చేరుకున్నాయి.

### సంతోషం వ్యక్తం చేసిన మంత్రి హరీశ్‌రావు

ఫార్మసీ కళాశాల అనుమతి పట్ల మంత్రి తన్నీరు హరీష్‌రావు సంతోషం వ్యక్తం చేశారు. సిద్దిపేట విద్యా నిలయంగా మారుతున్న నేపథ్యంలో సిద్దిపేట మరో అడుగు ముందుకు పడిందని..సిద్దిపేట ఫార్మసిపై అసక్తి గల విద్యార్థులకు ఇక్కడే చదువుకునే గొప్ప అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వచ్చే కొద్ది రోజుల్లో స్వంత భవనంలోనే విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతుందని మంత్రి పేర్కొన్నారు.


**తెలంగాణ ప్రభుత్వం**
**రోడ్లు మరియు భవనముల శాఖ**
నిట్ నెం:36/2023-24/ABD/DB/NIT/493 **ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన** తేది: 14.08.2023
EE (R&B) అసెంబ్లీ బిల్డింగ్స్ డివిజన్ దిగువ పనులకు క్రింద పేర్కొన్న విధంగా టెండర్ కోరుతున్నారు. 1. హైదరాబాద్ హైదర్‌గూడ ఓల్డ్ ఎమ్.ఎల్.ఎ క్వార్టర్స్ వద్ద ఎమ్ఎల్.ఎల నివాసిత కాంప్లెక్స్ మెయిన్ బ్లాక్‌లో 10 ఫ్లాట్స్‌కు క్రిమికీటక సంహార నిర్వహణ పని. ECV రూ. 1,09,420/-. 2) అవే క్వార్టర్స్ 120 ఫ్లాట్స్ వద్ద మెయిన్ బ్లాక్ (MS-III) యొక్క 10 నం.ల క్వార్టర్స్‌లో వాష్ ఏరియాలో ఫ్లోర్ టైల్స్‌కు ఎపోక్సీ గ్రౌటింగ్ ఏర్పాటు ECV: రూ.3,12,127/-. 3) అవే గౌ॥శాసన సభ్యుల క్వార్టర్స్ 120 ఫ్లాట్స్‌లో మొత్తం అంతర్గత భాగాలు మరియు పాడైన భాగాలకు ఫ్లాట్ నం.లు 1102 మరియు 1002లో మెయిన్ బ్లాక్‌లో పెయింటింగ్. ECV: రూ.2,75,683/-. డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 16.08.2023 మ.2.00గం. డౌన్‌లోడ్ ముగింపు తేది: 24.08.2023 మ.2.00గం. బిడ్ తెరచు తేది: 24.08.2023 మ.2.30గం. నుండి ఆపైన. ఇమెయిల్ :ee_abd@yahoo.com ఫోన్ నం. 040-29700814/ సెల్ నం: 9440818113.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), అసెంబ్లీ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్.
DIPR.No.1306-DP/CL/Advt/1/2023-24 తేది: 14.08.2023

వార్త

ముందుచూపు మరీ మించకూడదు. అసలే లోపిస్తే తెలివితక్కువ అవుతుంది.

- సెసిల్

# పగబట్టిన ప్రకృతి

ప్రకృతి వైపరీత్యాలకు ఈ ఏడాది పెట్టిందిపేరుగా మారిపోయింది. ఏడాది ప్రారంభంనుంచి కూడా వర్షాలు దేశంలోని ఏదో ఒక రాష్ట్రంలో కురుస్తూనే వచ్చాయి. గడచిన మూడునెలలుగా దేశంలోని సుమారు 12 రాష్ట్రాల్లో వరదలు భీభత్సం సృష్టించాయి. తుపానులు, ఆకస్మిక ప్రకృతి వైపరీత్యాలతో నదులన్నీ పొంగిప్రవహించాయి. ఉత్తరాన ఉన్న హిమాచల్‌ప్రదేశ్‌నుంచి ఈశాన్యంలోని అసోం వరకూ కూడా వరదలు బీభత్సం సృష్టించాయి. రైతులకు అపారనష్టం కలిగించాయి. పండ్లతోటల రైతులు విపరీత నష్టాన్ని చవిచూసారు. తాజాగా హిమాచల్‌ప్రదేశ్‌లో సంభవించిన వరదలకు 29 మంది చనిపోయారు. వీరిలో తొమ్మిది మంది శిధిలాలకిందనే చిక్కుకుని పోయారు. భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడుతుండటంతో జనజీవనానికి పూర్తి ఆటంకం కలిగింది. అదేవిధంగా పవిత్రపుణ్యక్షేత్రాలున్న ఉత్తరాఖండ్‌లో కూడా కొండచరియలు కూలిపడుతున్నాయి. ప్రత్యేకించి రుద్రప్రయాగ్ ప్రాంతంలోనే ఎక్కువగా ఈ చరియలు విరిగిపడుతుండటం, భారీ వర్షపాతం నమోదవుతుండటంతో చార్‌ధామ్ యాత్రను నిలిపివేయాల్సి వచ్చింది. హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లతోపాటు ఈశాన్యంలోని అసోం, బెంగాల్ రాష్ట్రాలను కూడా వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. ఈ ఏడాదిప్రారంభం నుంచే దేశంలోప్రకృతి వైపరీత్యాలు తీవ్రస్థాయిలో ప్రజలను ఇబ్బందులకు గురిచేసాయనే చెప్పాలి. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యానే యూనివర్సిటీల్లోని అన్ని పరీక్షలను రద్దుచేసింది. 14వ తేదీనుంచి ప్రారంభించాల్సిన పరీక్షలు నిలిపివేసారు. భారీ వర్షాల కారణంగానే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ముఖ్యమంత్రి సుఖు స్పష్టం చేసారు. వీటికితోడు స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలకు కూడా ఇపుడున్న భారీ వర్షాలు అంతరాయం కలిగిస్తున్నాయి. ఎడతెరిపిలేని వర్షాలకు నదులన్నీ పొంగిప్రవహిస్తున్నాయి. దీనితో రెండురోజులపాటు ఈ రాష్ట్రంలోని స్కూళ్లన్నింటినీ మూసివేసారు. ఇక ఉత్తరాఖండ్‌పరిస్థితి అయితే మరీ దారుణంగా ఉంది. కుంభవృష్టి వర్షాలకు చార్‌ధామ్ యాత్ర పొడవునా కొండచరియలు విరిగిపడుతున్నాయి. బదరీనాథ్, కేదార్‌నాథ్, గంగోత్రి మందిరాలకు వెళ్లే మార్గాలన్నీ కూడా కొండచరియలు విరిగిపడిన శిథిలాలతోనే ఉన్నాయి. దీనితో అనివార్యంగా చార్‌ధామ్ యాత్రను నిలిపివేయాల్సి వచ్చింది. కేదార్‌నాథ్ సమీపంలో లించోలివద్ద కొండచరియలు విరిగిపడటంతో కొందరు ఈ శిధిలాలకింద చిక్కుకుపోయారు. రిషీకేశ్‌లోని మీరా నగర్‌ప్రాంతంలో మరో ఇద్దరుచనిపోవడంతో అప్రతమతం అయినప్పటికీ ప్రభుత్వాలుసైతం ఏమీ చేయలేనిపరిస్థితులు అలుముకున్నాయి. ఉత్తరాఖండ్‌లో అయితే నదులన్నీ కూడా పొంగిప్రవహిస్తున్నాయి. గంగానది ఉధృత రూపం దాల్చింది. ప్రమాదకరస్థాయిని మించి తేహ్రీలో ప్రవహిస్తోంది. హరిద్వార్, రిషికేష్ ప్రాంతాల్లో కూడా ఇదేపరిస్థితి ఉంది. అలకనంద, మందాకిని గంగానదులు రుద్రప్రయాగ్ జిల్లాకు వచ్చేసరికి మరింత ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పరీవాహకంగా ఉన్న కుటుంబాలను ఖాళీచేయించాల్సి వచ్చింది. రుద్రప్రయాగ్ తోపాటు శ్రీనగర్, దేవ్‌ప్రయాగ్‌లలోకూడా ఇదేపరిస్థితి ఉంది. రెండేళ్లక్రితం ఉత్తరాఖండ్‌ను కుదిపేసిన వరదలు మళ్లీ ఉగ్రరూపం ప్రదర్శించాయి. ఆనాడు ప్రధాన మంత్రి స్వయంగా పునరుద్ధరణ ప్యాకేజికింద పనులు ప్రారంభించారు. మళ్లీ ఆనాటి వరద బీభత్సపరిస్థితులు ఇపుడు దేవభూమిలో కనిపిస్తున్నాయి. అలకనందానది ఉపనదులు పిందార్, నందాకిని, బిర్హినదులు కూడా ప్రమాదకర స్థాయిని దాటి పొంగి కట్టలు తెంచుకుంటున్నాయి. దీనితోనే ఇపుడు ఈ రాష్ట్రంలో జనజీవనం అస్తవ్యస్తంగా మారిపోయింది. ఇక ఈశాన్యరాష్ట్రం అసోంలో అయితే ఇప్పటివరకూ 75వేల మంది ఈ వరదల బీభత్సానికి గురి అయ్యారు. 12 మందిచనిపోయినట్లు స్వయంగాప్రభుత్వమే ప్రకటించింది. బ్రహ్మపుత్రానది ప్రమాదకరస్థాయిని మించి ప్రవహిస్తోంది. రాష్ట్రంలోని నదీపరీవాహక జిల్లాలు సుమారు ఎనిమిది వరకూ ఉన్నాయి. ఈ జిల్లాలన్నింటిలోను ప్రజలు వరదల బీభత్సానికి అతలాకుతలం అయ్యారు. ఇళ్లనుంచి బయటకు వచ్చి సురక్షిత శిబిరాల్లోనే మకాం ఉంటున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ మూడు రాష్ట్రాలను భారీ వర్షాలు, వరదలు పట్టి పీడించాయని చెప్పుకోవాలి. దీనితో దిగుబడికి వచ్చిన ఉద్యానవన పంటలు చేతికి రాక, అమ్ముడుపోక రైతాంగం సతమతం అవుతోంది. పండ్లతోటలకు ఈ భారీ వర్షాలు అపారనష్టం కలిగించాయని రైతులు వాపోతున్నారు. ఈ ఏడాదిప్రకృతి వైపరీత్యాలపరంగా భారీ వర్షాలు కొన్ని ప్రాంతాల్లో ఉంటాయని, సకాలంలోనే రుతుపవనాలు వస్తున్నట్లు ముందస్తు అంచనాలు వేసినా కోస్తాతీరం వెంబడి ఉన్న రాష్ట్రాలకు మరింతగా ఉపద్రవం వచ్చిపడింది. రెండు నెలల కిందటే గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, తమిళనాడు, గోవా రాష్ట్రాల్లో తుపానులు బీభత్సం సృష్టించాయి. సకాలంలో ఎన్ని చర్యలు తీసుకున్నా తుపానుధాటికి ఈరాష్ట్రాలు అల్లకల్లోలం అయ్యాయి. అదేవిధంగా ఇక ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో కూడా ఇదే తరహా భీభత్సం సృష్టించాయి. జనజీవనంపై ఈ ఏడాదిప్రకృతి పగబట్టిందనే చెప్పుకోవాలి. అతివృష్టితో దాదాపు 17 రాష్ట్రాల్లో ప్రజలు తల్లడిల్లిపోతే రైతులు సాగుచేసిన పంటలు వర్షాలకు తడిసిపోవడంతో ధరలు రాక అపార నష్టం ఎదుర్కొన్నారు. ఇటువంటిప్రకృతి వైపరీత్యాల్లోపాలకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నా ఉధృతమవుతున్న వరదలకు ప్రభుత్వాలు కూడా ఏమీచేయలేని నిస్సహాయ స్థితి నెలకొంది. ఇపుడు ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌లలో ఇదేపరిస్థితి అలుముకుందని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు.

స్నేహితుడైనప్పటికీ అవినీతిపరుడైతే సలహాదారునిగా వినియోగించుకోరాదు.



చాణక్యుడు

డబ్బుతో స్నేహితుల్ని సంపాదించడం సులభమే కానీ డబ్బు లేకుండా వారిని సంపాదించుకోవడమే అసలైన గొప్పతనం.



క్రిస్టఫర్ సిల్వెస్టర్

## ప్రజావాక్కు



### అవినీతికి అంతం లేదా?

అవినీతి ఇందులో లేదు, అందులో లేదు అని కాకుండా ఎందెందుకు వెదికినా అవినీతి ప్రత్యక్షం అని సమాజం భావించి అవినీతి వాతావరణంలో గాలి పీల్చుకుంటుంది. అవినీతి చివరకు దైవ సన్నిధిని కూడా వదల లేదు. తల్లి గర్భం నుండి కెవ్వుమని కేకవేస్తూ ఈ భూమి మీద పడినప్పటి నుండి చివరి శ్వాస ముగిసినప్పటి వరకు అవినీతి ఇంటా వెంట జంట ఉండనే ఉంది. బతికినంతకాలం అవినీతి చూస్తూ బతుకుతూ చివరకు చనిపోయిన తరువాత కూడా అవినీతి వదలడం లేదు. ఎందుకంటే ప్రాణంపోయిన తదుపరి ప్రభుత్వం ద్వారా ఉద్యోగస్తులకు ఇతరులకు వచ్చే ఆర్థిక సహాయంలో కూడా నేనున్నాని అవినీతి మన ఎదురుగ ఉంటుంది. గత కొద్ది సంవత్సరాలక్రితం ఒక అధికారపార్టీ నాయకుడుఅవినీతికి పాల్పడే వారిని చెప్పుతో కొట్టమన్నారు. ప్రజలకు చెప్పులు ఉన్నాయి కానీ ఉపయోగపడటం లేదు.ప్రభుత్వ, ప్రైవేట్ శాఖల్లో అవినీతి అనంతం. ప్రభుత్వాలు మారినా అవినీతి జీన్స్ మారవు. ప్రజల ఘోష ఎవరికి పట్టింది?

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ

### అధ్వాన్నంగా మారిన రహదారులు

రాష్ట్రంలో వివిధప్రాంతాల్లో రహదారులు అధ్వాన్నంగా మారాయి. వర్షాలతో రోడ్ల పరిస్థితి మరీ అస్తవ్యస్తంగా మారుతోంది. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లోని పలు మార్గాల్లో ప్రయాణానికి వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ గుంతలు రోడ్లపై ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. అనేక ప్రాంతాల్లో రహదారి విస్తరణ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. వర్షాకాలం ప్రారంభానికి ముందే పనులు పూర్తి చేయాలన్న ప్రభుత్వం ఆదేశాలు బేఖాతరు అవుతున్నాయి. గత నాలుగేళ్లలోరాష్ట్రంలో కొన్నిరోడ్లు మాత్రమేమరమ్మతులు చేయగా ఇంకా దాదాపు రెండువేలకుపైగా రోడ్లు మరమ్మతులకు నోచుకోవడం లేదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ధరలను తగ్గించండి

మణిపూర్‌లో నిత్యావసరాల ధరలుఆకాశాన్ని అంటడంతో ప్రజలుఅల్లాడిపోతున్నారు.దేశమంతటా ఉన్నఎండలకు తోడు, అక్కడ అల్లర్ల వల్ల ప్రజలు వీధుల్లోకి రాలేక, ఇళ్లల్లో ఉండలేక మాడిపోతున్నారు. నిత్యావసరాల ధరలు ఎన్నడూ లేనంతగా పెరిగిపోయాయి. గ్యాస్ సిలిండర్, పెట్రోల్, కూరగాయలు, మాంసం, చేపల ధరలు ఆకాశానంటుతున్నాయి.

-కె.రామరాజు, విజయవాడ

### ప్రభుత్వం తీరు మారాలి

కాలయాపన్నే ప్రధానోద్దేశ్యం గల టెట్ డీఎస్సీలను రద్దు చేయడం శతవిధాల మేలు. ప్రభుత్వ పాఠశాలల ఉద్ధరణకు గతంలో లాగా జిల్లా సెలక్షన్ కమిటీల ద్వారా నెలనెల ఉద్యోగ ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలి.బిఎడ్, టీటీసీ శిక్షణ పొందిన అభ్యర్థులను సీనియారిటీ ప్రాతిపదికన నియామకం చేస్తే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మంచిన్యాయం చేసిన వారవుతారు. పేద బడుగు వర్గాలకు చెందిన వాళ్లే కాకుండా అన్ని వర్గాల పలు ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపించి విద్యపై పెట్టే ఖర్చుభారం నుండి విముక్తులవుతారు.రైతు ఆత్మహత్యలు కూడా తగ్గే అవకాశం ఉంటుంది. పాలకప్రతిపక్షాలు శ్రద్ధ వహించి టీచర్ పోస్టుఖాళీ కాగానే వెంటనే భర్తీ చేసే విధానం అవలంబించేలా తక్షణ చర్యలు చేపట్టాలి. నిరుద్యోగ సమస్యను తగ్గించి ప్రజాభిమానాన్ని పొందాలి.

-గడీల సుధాకర్ రెడ్డి, సిద్దిపేటజిల్లా

### ఉనికిని కోల్పోతున్న అడవులు

సహజ వాతావరణంలో వృక్షాలు,చెట్లు పెరిగి అడవులుగా పేరు గాంచినవి. ఇవి కలపతోపాటు అటవీ ఉత్పత్తుల రూపంలో దేశ సంపద అభివృద్ధికి దోహదపడుతున్నాయి. మానవాళి మనుగడకు అవసరమైన ఆక్సిజన్ అందిస్తూ, కార్బన్ డైఆక్సైడ్ గ్రహిస్తున్నాయి. దీనివలన పర్యావరణ రక్షణకు దోహదపడుతున్నాయి. వరదల నుంచి కొండ చర్యల ప్రమాదాలను నివారిస్తున్నాయి. నేల కోత నివారిస్తూ మొక్కల పెంపకం కొరకు సారవంతమైన మట్టిని ఉత్పత్తి చేయడానికి ఉపయోగపడుతున్నాయి. వర్షపాతం సంగ్రహాయించి నీటి ఆవిరిని నాణ్యతను మెరుగుపరుస్తున్నాయి. అడవులు ఉనికి కోల్పోడం వలన ఆదివాసుల తోపాటు వన్యప్రాణుల మనుగడ కూడా ప్రశ్నార్థకంగా ఉంది.

-ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

### పర్యాటకులకు సౌకర్యాలు కల్పించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయడం జరిగింది. తగిన వసతులు కల్పించడం జరిగింది. విద్యార్థులకు, వికలాంగులకు, ఉచిత సందర్శన కార్యక్రమాలను నిర్వహించాలి. చారిత్రాత్మకమైన ప్రదేశాలను గురించి వాటి పూర్వ వివరాలను పరిశీలిస్తే ఎన్నెన్నో ముఖ్య విషయాలను తెలుసుకోవడం జరుగుతుంది.చూసి ఆనందించే అవకాశం కలుగుతుంది. పర్యాటక ప్రాంతాలను చూడడానికి వెళ్లే ప్రయాణికులకు ప్రత్యేకమైన బస్సు సౌకర్యం కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# వీరుల త్యాగాలతో ఉదయించిన స్వేచ్ఛాభారతం

*భారతదేశంలో ఆంగ్లేయుల అరాచకం క్రీ.శ 1612లో ప్రారంభమై భారతీయ వీరుల ప్రాణత్యాగాలతో 1947లో ముగిసింది. ఎట్టకేలకు వివిధ రూపాల్లో మూడు శతాబ్దాలకుపైగా సాగిన బ్రిటీష్ వలస పాలన అంతమై భారతదేశం స్వేచ్ఛావాయువులను ఆస్వాదించింది. అయితే నాటి వీరుల త్యాగాలను నేటితరం మరచిపోవడం దురదృష్టకరం. వీరుల త్యాగాల కారణంగా సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకుని కుల,మత,వర్గ, రాజకీయ వైషమ్యాలను విడనాడి భారత సార్వభౌమత్వాన్ని సమగ్రతను కాపాడుతూ, దేశ పురోభివృద్ధికి కృషి చేయడమే స్వాతంత్ర్య సంగ్రామంలో అసువులు బాసిన భారతీయ వీరులకు నిజమైన నివాళి.*



సుంకవల్లి సత్తిరాజు

భారతదేశం ఆంగ్ల పాలకుల అరాచకాల నుండి విముక్తి పొంది, స్వేచ్ఛా భారతంగా అవతరించి నేడు 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని నింగినంటిన ఆనందోత్సాహాలతో ఆడంబరంగా జరుపుకుంటున్నది. ఆంగ్ల మత్తగజాలను ఉద్యమాల అంకుశంతో పరుగులెత్తించి, స్వాతంత్ర్య కాంక్షతో హడలెత్తించి, రవి అస్తమించని బ్రిటిషు సామ్రాజ్యంగా పేరొందిన తెల్లదొరల సుదీర్ఘ పాలనకు చరమగీతం పలికి, స్వతంత్ర భారతావనిలో త్రివర్ణ పతాకాన్ని ఎగరేసి, భారతీయ వీరుల త్యాగాలను స్మరించుకుని, భావిభారతాన్ని సకల సౌభాగ్యాలతో సుశోభితం చేయాలనే లక్ష్యంతో యువతను కర్తవ్యోన్ముఖం చేసే సందర్భం మరోమారు 77వ స్వాతంత్ర్య దినోత్సవం రూపంలో మన ముందుకొచ్చింది. ఈ సందర్భంగా నాటి స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను పునశ్చరణ చేసుకోవాలి. వీరుల త్యాగాలను స్మరించుకోవాలి. యువతలో దేశభక్తి బీజాలను బలంగా నాటాలి. గతాన్ని విశ్లేషించి వర్తమానాన్ని అవగతం చేసుకుని, దేశ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడానికి గల అన్ని అవకాశాలను పరిశీలించాలి. సుదీర్ఘకాలం ఆంగ్ల దొరల ఏలుబడిలో సాగిన భారతదేశం ఎన్నో కష్టనష్టాలను చవి చూసింది. కోట్లాది మంది భారతీయులు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు దూరమై పరపీడనలో మగ్గిపోయారు. ఎన్నో పోరాటాల మధ్య, ఎంతోమంది వీరుల రక్తతర్పణంతో ఆంగ్ల దొరల వలస పాలన అంతరించింది. ఈ రోజు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య నేపథ్యం నేటి తరానికి తెలియకపోతే చరిత్ర క్షమించదు. ఆంగ్లేయుల వలస పాలనలో మనం అనుభవించిన కష్టాల గురించి, వీరుల త్యాగాల గురించి భావి తరాలకు తెలియకపోతే వారు అనుభవించే స్వేచ్ఛకు అర్థం తెలియదు. ఈస్ట్ ఇండియా కంపెనీతో మొదలై బ్రిటిషు పాలన వరకు సాగిన శతాబ్దాల అణచివేత అనంతరం 1947 ఆగస్టు 15వ తేదీన భారత దేశానికి స్వాతంత్ర్యం లభించింది. ఇన్ని సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో ఎన్నోపరిణామాలు చోటు చేసుకున్నాయి. భారతదేశ స్వాతంత్ర్యోద్యమ చరిత్రను స్మరించుకుంటూ స్వాతంత్ర్యం కోసం పరితపించి, తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యజించిన త్యాగధనులకు ఘనంగా నివాళులర్పించాలి. స్వార్థ ప్రయోజనాల కోసం చలించే మనస్తత్వాల వలనే దేశానికి స్వాతంత్ర్యం రావడంలో ఆలస్యమైంది. విదేశీ దురాక్రమణలకు పరాకాష్ట భారతీయ సమాజంలో పేరుకుపోయిన స్వార్థ చింతన, దురాలోచనలే మూల హేతువులు. ప్రజల ప్రమేయాన్ని పరిమితం చేసిన ఏ ఉద్యమాలైనా మఖలో పుట్టి పుబ్బలో మాయమవడం ఖాయం. భారతదేశ స్వాతంత్ర్య పోరాటం సుదీర్ఘకాలం కొనసాగడానికి ప్రజల్లో గూడు కట్టుకున్న వర్గవైషమ్యాలే కారణం. తెల్లదొరల కింద బానిసలుగా పనిచేస్తూ స్వార్థంతో ఉద్యమాలకు వెన్నుపోటు పొడిచి, సమాజంలో వైషమ్యాలను రెచ్చగొట్టిన ఫలితమే భారతదేశంలో ఆంగ్ల వలస పాలకుల దుర్నీతికి ఆజ్యంపోసింది.భారతదేశం తెల్లదొరల దురహంకారపు పాలన నుండి విముక్తిపొంది, స్వేచ్ఛా వాయువులు శ్వాసించడానికి సుదీర్ఘ నిరీక్షణ తప్పలేదు. అప్పట్లో ఇప్పటిలా ఉద్యమాలు ప్రజాబాహుళ్యంలోకి చొచ్చుకుపోవడానికిప్రచార, ప్రసార మాధ్యమాలు లేవు. ప్రజల్లో అక్షరాస్యత లేదు. ఉద్యమాల పట్లసరైన అవగాహన లేదు. సువిశాల దేశంలో ఉద్యమస్ఫూర్తి రగిలించే నాయకులు ఉన్నా గ్రామాల సమాహారమైన దేశంలో ఉద్యమాల పట్లఆసక్తిని కలిగించి, నడిపించేస్థానిక నాయకత్వం లేకపోవడమే భారతస్వాతంత్ర్య పోరాటం సుదీర్ఘకాలం కొనసాగడానికి కారణం.అయితే నీతి నిజాయితీ నాయకత్వ పటిమ, ఉద్యమకాంక్ష నాటితరం నాయకుల్లో అధికం.అందుకే నాటి నాయకుల ప్రసంగాలు ప్రజల హృదయాల్లో నాటుకుపోయాయి. నాటితరం




నేతల దేశభక్తి, త్యాగనిరతి స్వాతంత్ర్యోద్యం కీలక మలుపు తిరగడానికి దోహదం చేశాయి. భారతదేశం అనాదిగా విదేశీ దండయాత్రలతోనే నలిగిపోయింది. భారతదేశం శాంతి కాముకదేశం కావడం విలువలతో మనుగడ సాగించే తత్వం వలన భారతీయులంతా వివేకమనే విశిష్టగుణం కలిగి ఉండడం, ఇతర దేశాలను ఆక్రమించాలనే దుగ్ధ లేకపోవడం, హిత ప్రవచనాలతో ప్రజలంతా శాంతి, సామరస్యాలతో జీవించాలనే స్వీయ నిబంధనలను అసమర్థతగా భావించిన పాశ్చాత్యులు తమ దమననీతితో భారత దేశాన్ని ఆక్రమించుకుని ప్రజాకంటకపాలన కొనసాగించారు. శతాబ్దాల తరబడి కొనసాగిన విదేశీ పాలన వలన భారతీయ సంపద, మేధస్సు, కొల్లగొట్టబడింది. కుట్రలను, కుయుక్తులను, విభజన రాజకీయ రణతంత్రపు కుటిల నీతిని భారతీయులకు పరిచయం చేసి, ప్రజల్లో చీలిక తెచ్చిన ఘనత పాశ్చాత్యులదే. ప్రాచీన కాలం నుండి విదేశాలకు భారత్‌తో వర్తక వాణిజ్య సంబంధాలుండేవి. అయితే ఎప్పుడైతే యూరోపియన్లు దేశంలోకి ప్రవేశించారోఆనాటి నుంచి భారతదేశం పలు ఆక్రమణలకు దౌర్జన్యాలకు గురైనది. బ్రిటిషు పాలకుల దమన నీతిని ఎదిరించడానికి భారత్‌లో ఎన్నో ఉద్యమాలు పుట్టుకొచ్చాయి. ఒకవైపు మహాత్మాగాంధీ ఆధ్వర్యంలో అహింసోద్యమం, సుభాష్‌చంద్రబోస్ సారథ్యంలో సాయుధ పోరాటం, దేశంలోని వివిధ ప్రాంతాల్లో కొనసాగిన విప్లవ పోరాటాలు బ్రిటిషు సామ్రాజ్యపు పునాదులను కదిలించాయి. భారత స్వాతంత్ర్యంకోసం బెంగాల్‌లో కొనసాగిన జాతీయోద్యమం,బెంగాల్ ప్రజల చైతన్యం, స్వాతంత్ర్య కాంక్ష అక్కడి మేధావుల ఆలోచనలు బ్రిటిషు వారికి కంటగింపుగా మారాయి. బెంగాల్‌లో ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన సాయుధ పోరాటాలు స్వాతంత్ర్య సంగ్రామంలో మలుపురాయి. గాంధీ, బోస్, భగత్, అల్లూరి, లాలా లజపతిరాయ్, బాలగంగాధర తిలక్, నౌరోజీ, సురేంద్రనాత్ బెనర్జీ వంటి వారు ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా పోరాడుతుండగా మరోవైపు భారతీయ సమాజంలో పేరుకుపోయిన రుగ్మతలను పారద్రోలిప్రజలను ఐక్యపరిచేందుకు అంబేద్కర్, రాజా రామ్మోమన్‌రాయ్, ఈశ్వరచంద్రవిద్యాసాగర్, జ్యోతీరావు పూలే, సావిత్రిబాయ్‌పూలే వంటి వారు కులమతాలకతీతంగా సమభావం కోసం కృషి చేశారు. స్వయంపాలన కోసం సాగిన ఉద్యమం భారతీయ సమాజంలోని వివిధ వర్గాలను కలుపుకొని సాగింది. సరోజినీ నాయుడు మహిళా స్వేచ్ఛ కోసం, హక్కుల కోసం, అంబేద్కర్ అణగారిన ప్రజల కోసం పోరాడారు. గాంధీ ఆధిపత్యంలో భారతీయ కాంగ్రెస్ నడిచినా సుభాష్ చంద్రబోస్ కాంగ్రెస్‌కు అధ్యక్షుడిగా ఎన్నిక కావడం కాంగ్రెస్‌లో విబేధాలు రావడానికి కారణమయ్యాయి. సైద్ధాంతిక విబేధాలతో సుభాష్ చంద్రబోస్ కాంగ్రెస్ పార్టీని విడిచిపెట్టి 'ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ'ని స్థాపించారు. 'ఆజాద్ హింద్ ఫౌజ్' ద్వారా స్వాతంత్ర్య కదనరంగంలో స్వైరవిహారం చేశారు. ఒకవైపు గాంధీ శాంతి ఉద్యమాలు, మరోవైపు బోస్ మిలిటెంట్ ఉద్యమాలు వివిధ ప్రాంతాల్లో సాగిన సాయుధ పోరాటాలు తెల్లదొరలను ఉక్కిరిబిక్కిరి చేశాయి. ఈ ఉద్యమాలన్నీ బ్రిటిష్ వలస పాలనకు చరమగీతం పాడాయి. క్విట్ ఇండియా అంటూ నినదించిన స్వరాలను మౌనంలో ముంచేశాయి. జనసంద్రంలో స్వతంత్ర కెరటాలు ఉవ్వెత్తున నినదించాయి.జాతిని జాగృతం చేసింది. విప్లవ వీరుల రుధిరంతో తడిచిన నేలంతా కోట్లాది గొంతులకు ఊపిరినిచ్చింది. ఆంగ్ల దొరల సౌధాలు అల్లకల్లోల సాగరగర్భంలో కలిసిపోయాయి. దేశం వదలిపలాయనం చిత్తగించాయి.భారత స్వాతంత్ర్య పోరాటం అనేక దేశాల్లో తెల్లదొరల దురహంకారాన్ని అణచివేసి రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యపు పునాదులను కదిలించింది. భారతదేశంలో ఆంగ్లేయుల అరాచకం క్రీ.శ 1612లో ప్రారంభమై భారతీయ వీరుల ప్రాణత్యాగాలతో 1947లో ముగిసింది. ఎట్టకేలకు వివిధ రూపాల్లో మూడు శతాబ్దాలకుపైగా సాగిన బ్రిటిష్ వలస పాలన అంతమై భారతదేశం స్వేచ్ఛావాయువులను ఆస్వాదించింది. అయితే నాటి వీరుల త్యాగాలను నేటితరం మరచిపోవడం దురదృష్టకరం. వీరుల త్యాగాల కారణంగా సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకుని కుల,మత,వర్గ, రాజకీయ వైషమ్యాలను విడనాడి భారత సార్వభౌమత్వాన్ని సమగ్రతను కాపాడుతూ, దేశ పురోభి వృద్ధికి కృషి చేయడమే స్వాతంత్ర్య సంగ్రామంలో అసువులు బాసిన భారతీయ వీరులకు నిజమైన నివాళి. బ్రిటిష్ సామ్రాజ్యంగా ఒక వెలుగు వెలిగిన ఆంగ్ల వలస పాలనకు చరమగీతం పాడి స్వేచ్ఛను పొందిన భారతదేశం సమీపం భవిష్యత్తులో బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని, అగ్రదేశంగా అవతరించాలని కోరు కోవడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ●

# కేంద్రంపై అవిశ్వాస తీర్మానం ఓడినా గెలిచిందెవరు?

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

లోక్‌సభలో ప్రతిపక్షాల బలం ఎంతో అంతరికీ తెలిసిందే. ఈ విషయాన్ని ప్రతిపక్షాలు ఏమీ దాచుకోకుండా ముందే చెప్పాయి. అధికార ప్రతిపక్షాల సంఖ్యాపరమైన బలాబలాల లెక్కలు అందరికీ విస్పష్టమైన అవగాహన ఉంది. ఇందులో కొత్త విషయం, దేవరహస్యం ఏమీ లేదు. ప్రభుత్వంపై ఈ అవిశ్వాస తీర్మానం గెలుపు, ఓటములకు సంబంధించిన విషయం కాదు. తగలబడుతున్న మణిపూర్ మంటలు ఇంకా చల్లారలేదు. రానురాను విస్తరిస్తున్నది. ఈశాన్య ప్రజలకు దేశం అండగా ఉన్నదని చాటి చెప్పేందుకు ఒక ఊరట, భరోసా ఇచ్చేందుకు ఈ అవిశ్వాస తీర్మానం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోతున్నట్లు కాంగ్రెస్‌తోపాటు విపక్షాల కూటమి నాయకులు ముందుగానే చెప్పారు. మణిపూర్ దురాగాతంపై ప్రధానమంత్రి మూడు నెలలపాటు కనీసం స్పందించకపోవడం దుర్మార్గం. తండ్రి లాంటి బాధ్యతగల ఏ దేశాధినేత ఇంత బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించడు. దేశాన్ని కలవరపరచిన విషయంపై ఇలా మాట్లాడకుండా మౌనవ్రతం పట్టిన ప్రధానిని, నోరు విప్పేటట్లు చేయాలని విపక్షాలు పూనుకున్నాయి. నరేంద్రమోడీతో కనీసం అవిశ్వాస తీర్మానం పేరిట జవాబు ఇచ్చేటట్లు చేయాలన్న ఉద్దేశంతో విపక్షాలు ప్రయత్నించాయి. కొంతమేరకు వారి ఆశయం నెరవేరింది. కావాలని ఇంటర్నెట్‌ను బంధు చేసి, నిజాలు బయటి ప్రపంచానికి తెలియకుండా డబల్ ఇంజన్ సర్కార్ ప్రయత్నాలు విఫలమై, ఈ భయానికమైన వీడియో ప్రపంచంలో వైరల్ అయిన సందర్భంలోనైనా ప్రధాన మంత్రి హోదాలో కాకపోయినా కనీసం సాధారణ పౌరునిగా కూడా స్పందించలేదు. ఇక నోరు విప్పాల్సిన సమయంలో కూడా మణిపూర్ ఘాతుకాన్ని నేరుగా ఖండించలేదు. ఓ రెండు కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాలను కూడా జతచేసి తన జంట ప్రభుత్వ అసమర్థతను చెప్పకుండా స్వయంగా తలదించుకోవాల్సిన ప్రధాని దేశం తలదించుకునే సంఘటనగా పార్లమెంటు వెలుపల మాట్లాడాడు. అలాంటి హృదయ పరివర్తన లేని వ్యక్తి, అవిశ్వాస తీర్మాన సమయంలో మాత్రం నేరుగా విషయానికి పరిమితమై మాట్లాడతారనే భ్రమలు ఎవరికీ లేవు. కాకపోతే ఇదో మొక్కుబడి తంతు. ఎప్పటి మాదిరి సుమారు రెండు గంటల సుదీర్ఘ ప్రసంగంలో ప్రధాని ఓ పది నిమిషాలు కూడా ఆ తగలబడుతున్న మణిపూర్ గురించి మాట్లాడలేదు. ఎంత సేపూ పరనింద స్వాత్కోర్ష తప్ప బాధితులకు ఊరటకల్పించే మాట లేదు. కనీసం సగటు మనిషిగానైనా పశ్చాత్తాపం లేదు. పైగా జోకులు, అసందర్భ నవ్వులు, స్వపక్ష బల్లల చరపుల మోత తప్పా మరేమీ జరగలేదు. ప్రధాని మోడీ ప్రభుత్వానికి సభలో తిరుగులేని మెజార్టీ ఉన్నా అవిశ్వాస తీర్మానం వచ్చే పరిస్థితిని స్వయంగా కొనితెచ్చుకున్నందుకు నిజానికి సిగ్గుపడాలి. మణిపూర్‌లో పరిస్థితుల మీద రాహుల్ సహా విపక్ష నేతలంతా పలు ఆరోపణలు చేస్తూ, అంత ఆందోళన వెలుబుచ్చిన తర్వాత కూడా తన సుదీర్ఘ ప్రసంగంలో తొలి తొంభై నిమిషాల్లో ప్రధాని మణిపూర్ పేరు కూడా ఎత్తకపోవడాన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలి. అసలు విషయం పక్కకు పెట్టి విపక్షాలు ఎంత మొత్తుకున్నా మణిపూర్ మణిపూర్ అంటూ నినాదాలు చేస్తున్నా అసలు దాని విషయం మాట్లాడకుండా ఏపక్షంగా ఆయన తన హయాంలో సాధించిన అభివృద్ధి గురించి మాత్రమే మాట్లాడాడు. చివరికి ప్రధాని సభలో 10 నిమిషాలు మణిపూర్ గురించి మాట్లాడారు. కానీ అది కూడా విపక్ష ఎంపీలంతా సహనం కోల్పోయి సభ నుంచి వాకౌట్ చేసిన తర్వాతే. ప్రతిపక్షాలు సభలో మారు మాట్లాడకుండా కూర్చొని ఉంటే ప్రధాని తన ప్రసంగంలో కనీసం ఆ నాలుగు మాటలు అయినా మాట్లాడే వాడా లేదా తెలియదు. అయినప్పటికీ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిన విపక్షాలు సభ ముగిసేంత వరకు సభలోనే కూర్చోవాలి. ఈ విపక్షాలు వాకౌట్ చేయకుండా ఉండాల్సింది. దీనిని ఎవరూ సమర్థించరు. ●


# జీవుల మనుగడకు జలమే ఆధారం

డి.జె.మోహన రావు

ఈ భూమిపై మొట్టమొదటి జీవం సముద్రం జలాల్లో ఆవిర్భవించింది. ఈ జీవం నుండే ఏకకణ జీవులు, బహుకణ జీవులు అలా కొన్ని కోట్ల సంవత్సరాల తరువాత మానవ జాతి ఆవిర్భవించింది. దీనినిబట్టి జలానికి, జీవులకి దగ్గర సంబంధం ఉందని అంగీకరించాలి. జీవుల మనుగడకు జలమే ఆధారం. శరీరంలోని ప్రతీ కణానికి, కణజాలానికి, అవయవానికి నీరు అవసరం. మానవ శరీరంలో అత్యంత సమృద్ధిగా ఉండే పదార్థం. వయస్సును బట్టి మన శరీరంలో ఉండే నీటి శాతం మారుతుంది. నవజాత శిశువుల్లో 75 శాతం, వయోజనులలో 55-75 శాతం, వృద్ధుల్లో 50 శాతం నీరు ఉంటుంది. భూమిపై ఆవిరి, ద్రవ, ఘన రూపంలో ఉన్న ఏకైక పదార్థం. ఇది అత్యంత అవసరమైన పోషకం. మనం వారాలపాటు ఆహారం లేకుండా జీవించగలం. కానీ కొన్ని రోజుల కంటే ఎక్కువ రోజులు నీరు లేకుండా జీవించలేం. ఇంతటి ప్రాధాన్యత కలిగిన తాగునీరు నేటి పరిస్థితుల్లో కలుషితం అవుతుంది.మంచినీరు టి.డి.యస్ (మొత్తం నీటిలో కరిగిన ఘన పదార్థాలు) 50 నుండి 150 పిపియం (పార్ట్స్ పెర్ మిలియన్) ఉండాలి. పి.హెచ్ విలువ 7గా ఉండాలి. పట్టణీకరణ, పారిశ్రామిక వ్యర్థాలు, డిటర్జెంట్స్, వ్యవసాయంలో ఉపయోగించే ఎరువులు,క్రిమిసంహారక మందులు, ప్రాచీన సామాజిక పద్ధతులు, ప్లాస్టిక్, చెత్త మొదలైనవి నీటి కాలుష్య కారకాలు. ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదిక ప్రకారం విశ్వవ్యాప్తంగా 200 కోట్ల ప్రజలు కలుషితమైన నీరు తాగుతున్నారు. నీటిలో వ్యాధులను కలుగచేసే సూక్ష్మజీవులు, వైరస్‌లుంటాయి. ఇటువంటి నీరు తాగడం వలన టైఫాయిడ్, కలరా, అతిసారం, హెపటైటిస్, కాలేయ జీర్ణసంబంధిత వ్యాధులు, అనేక రకమైన ఇన్ఫెక్షన్లు కలుగుతాయి. ఆర్సెనిక్, కాడ్మియం, నికెల్, పాదరసం, క్రోమియం, జింక్,సీసం వంటి భారలోహాలు ఉండే నీరుతాగడం వలన ఇవి మన శరీరంలోనికి ప్రవేశించి మధుమేహం, హృదయ సంబంధిత రుగ్మతలు, నరాల వ్యాధులు,మూత్రపిండ వైఫల్యాలు, అనేక రకాల కేన్సర్లు వస్తాయి. ఫ్లోరైడ్ వలన కాళ్లు వంకరపోవడం, దంత సమస్యలు వంటి వ్యాధులు కలుగుతాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం అసురక్షిత నీరు తాగడం వలన ప్రతియేటా ప్రపంచ వ్యాప్తంగా 4,85000 మంది మరణిస్తున్నారు. ఇక మనదేశంలో చూస్తే ది లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక కొత్తఅధ్యయనం ప్రకారం అన్నిరకాల కాలుష్యం కారణంగా 2019 లో భారతదేశంలో 23లక్షలకుపైగా అకాల మరణాలు సంభవించాయి. ఇది ప్రపంచంలోనే అత్యధిక. నీతి ఆయోగ్ కాంపోజిట్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ నివేదిక 2018ప్రకారం సురక్షితమైన తాగునీరు



అందుబాటులో లేకపోవడం వలన మనదేశంలో ప్రతీ యేటా సుమారు రెండు లక్షలమంది మరణిస్తున్నారని, 2030 నాటికి దేశ జనాభాలో 40 శాతం అనగా 60కోట్ల మంది ప్రజలు తాగు నీటి ఎద్దడిని ఎదుర్కోబోతారని నివేదించింది.ఆగస్టు 2019నుండి భారత ప్రభుత్వం రాష్ట్రాల భాగస్వామ్యంతో జల్ జీవన్ మిషన్ అమలు చేస్తోంది. జల్ జీవన్ మిషన్ కార్యక్రమం ప్రధాన లక్ష్యం 2024 నాటికి ప్రతీ గ్రామీణ కుటుంబానికి తాగునీటి సౌకర్యం కల్పించడం.ఈ మిషన్ ప్రారంభం సమయంలో అంటే ఆగస్టు 15, 2019 నాటికి ఉన్న 19.41 కోట్ల గ్రామీణ కుటుంబాలలో కేవలం 3.23 కోట్ల మందికి మాత్రమే మంచి నీటి కుళయులను కలిగి ఉన్నారు.ఆగస్టు 6,2023నాటికి ఈ సంఖ్య 12.75 కోట్లకి పెరిగింది. ఈ అద్భుతం కేవలం నాలుగు సంవత్సరాలలో జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్రప్రభుత్వం 3,60000 కోట్ల రూపాయలను కేటాయించింది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ నివేదించిన ప్రకారం జనాభా పెరుగుదల, పట్టణీకరణ, సంవత్సరాల తరబడి ఆక్రమణల కారణంగా నీటి వనరులు తగ్గిపోతున్నాయి. ప్రధానంగా నగరాలు, పట్టణాల నుండి శుద్ధి చేయని లేదా పాక్షికంగా శుద్ధి చేయబడిన మురుగునీటిని విడుదల చేయడం, వాటి సంబంధిత పరీవాహక ప్రాంతాలలోని పారిశ్రామిక వ్యర్థాలు, మురుగునీరు, ప్రసరణశుద్ధి కర్మాగారాల నిర్వహణలో సమస్యలు, ఉత్పత్తి చేయబడిన మురుగునీటి నిర్వహణకు తగిన మౌలిక సదుపాయాలు లేకపోవడం వలన నీటి వనరులు కలుషితమవుతున్నాయని పేర్కొంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రస్తుతం 4294 ప్రదేశాలలో (2026 మానిటరింగ్ ప్రదేశాలలో నదులు, 657 ప్రదేశాలలో సరస్సులు, ట్యాంకులు, చెరువులు, నేషనల్ వాటర్ క్వాలిటీ మానిటరింగ్ ప్రోగ్రామ్ కింద ఉపరితల నీరు, భూగర్భజలాల నీటి నాణ్యతను పర్యవేక్షిస్తుంది. రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డులు, కాలుష్యనియంత్రణ కమిటీలు, సహకారంతో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి పునరుజ్జీవనం కోసం 351 కలుషితమైన నదులను గుర్తించింది. నీటి కాలుష్యాన్ని చాలావరకు వివిధ పద్ధతుల ద్వారా నియంత్రించవచ్చు. మురుగు వ్యర్థాలను నీటి వనరులలోకి విడుదల చేయడం కంటే వాటిని విడుదలచేయడానికి ముందు వాటిని శుద్ధిచేయడం మంచిది. దీన్ని అనుసరించడం వలన ప్రారంభ విషపూరితం తగ్గిపోతుంది. మిగిలిన పదార్థాలు క్షీణించబడతాయి. చాలా ప్రత్యేకమైన మొక్క వాటర్‌హైసింత్ కాడ్మియం, ఇతర మూలకాల వంటి కరిగిన విష రసాయనాలను గ్రహించగలదు. ఇటువంటి కాలుష్య కారకాలకు గురయ్యే ప్రాంతాలలో వీటిని ఏర్పాటు చేయడం వల్ల ప్రతికూల ప్రభావాలు చాలా వరకు తగ్గుతాయి. సేంద్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేయాలి. ఇవన్నీ కేవలం ప్రభుత్వాలు మాత్రమే చేయలేవు. ప్రజలు సామాజిక బాధ్యత కలిగి ఉండాలి. అప్పుడే మనతరువాత తరంవారికి మేలుచేసే వారమవుతాం.●



Azadi Ka Amrit Mahotsav
Har Ghar Tiranga
మన దేశ 77వ స్వాతంత్ర్య
దినోత్సవ, శుభ సందర్భంలో
ప్రతీ ఇంటా
త్రివర్ణ పతాకం
" ఈ రోజు, భారతీయ పౌరులందరినీ, ప్రత్యేకంగా యువతరాన్ని,
ప్రతీ ఇంటా మువ్వన్నెల జెండా ఆవిష్కరణలో పాల్గొని జాతీయపతాక
ఆత్మగౌరవ ప్రతిష్ఠను ప్రోత్సహించవలసినదిగా కోరుతున్నాను "
గౌ॥ శ్రీ నరేంద్రమోడీ
భారత ప్రధాని
మన మాతృ భూమి ఐక్యత, సంపూర్ణ ఆత్మగౌరవ సమగ్రత
కొనసాగించే సత్సంకల్ప దీక్షతో ప్రతీ ఇంటా
జాతీయ పతాకాన్ని సగర్వంగా ఎగురవేద్దాం
15వ ఆగస్టు 2023
త్రివర్ణ పతాకంతో 'సెల్ఫీ క్లిక్ చేయండి'
అప్‌లోడ్ పై
harghartiranga.com
మీ సెల్ఫీ అప్‌లోడ్‌కు
QR కోడ్ స్కాన్ చేయండి
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు
CBC 09101/13/0015/2324

# భారీగా పెరిగిన విద్యుత్ వినియోగం

## ● 13 వేల మెగావాట్ల మార్కు దాటిన డిమాండ్
## ● మళ్లీ రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మళ్లీ ఉష్ణోగ్రతలు పెరగడంతో విద్యుత్ వినియోగం భారీగా పెరిగింది. సగటను 13 వేల మెగావాట్ల మార్క్‌ను దాటి విద్యుత్ వాడకం జరుగుతోంది. అగస్టు మొదటి వారం నుండి వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో మళ్లీ ఎండలు మండుతున్నాయి. సాధారణం కంటే మించిన ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. సాధారణం కంటే 5 నుండి 7 డిగ్రీల వరకూ అధికంగా నమోదవుతున్నాయి. సగటున 35 నడుండి 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో వ్యవసాయ, గృహ విద్యుత్ వినియోగంలో పెరుగుదల నమోదైంది. తెలంగాణలో 30 లక్షలకు పైగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వర్షాలు కురియకపోవడంతో పంట పొలాలకు తడుల నిమిత్తం బోరుబావుల ద్వారా విద్యుత్ వినియోగం జరుగుతోంది. నెర్రలు తీస్తున్న పంట పొలాలను కాపాడు కునేందుకు రైతులు పెద్ద ఎత్తున కరెంట్‌ను వినియోగిస్తున్నారు. దీంతో గత వారం రోజులుగా రాష్ట్రంలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 13 వేల మెగావాట్లకు మించిపోయింది. ఈ నెలలో అత్యధికంగా 13829 మెగావాట్లు గరిష్ట విద్యుత్ డిమాండ్ నమోదు కాగా, అదే రోజు జాతీయ స్థాయిలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 228963కు చేరి కొత్త రికార్డు నెలకొల్పింది. ఈ నెల 7వ తేదీన 12663 మెగావాట్ల విద్యుత్ వాడకం జరిగితే, 8వ తేదీన 13167 మెగావాట్లు, 9వ తేదీన 13321 మెగావాట్లు, 10వ త్తేదీన 13383 మెగావాట్లు, 11వ తేదీన 13829 మెగావాట్లు, 12వ తేదీన 13179 మెగావాట్లు, 13వ తేదీన 12916 మెగావాట్ల చొప్పున విద్యుత్ వినియోగం నమోదైంది. సాధారణంగా వేసవిలో ఈవిధమైన డిమాండ్ విద్యుత్‌కు ఏర్పడుతుంది. అయితే వర్షాకాలంలో కూడా ఈ స్థాయిలో విద్యుత్ వాడకం జరుగుతుండటం విశేషం. గత నెలాఖరున రాష్ట్రంలో కురిసిన కుండపోత వర్షాలకు విద్యుత్ డిమాండ్ 8 వేల మెగావాట్లకు లోపే వినియోగం జరిగింది. కాగా రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ డిమాండ్‌ను అధిగమించేందుకు విద్యుత్‌న పంపిణీ సంస్థలు పెద్ద ఎత్తున కరెంట్‌ను కొనుగోలు చేస్తున్నాయి. ప్రతీ రోజు దాదాపు 30 కోట్ల రూపాయల వ్యయంతో పవర్ ఎక్ఛేంజీల నుండి 60 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నాయి.

# రేపటి నుంచి గ్రూప్-3 దరఖాస్తులకు ఎడిట్ ఆప్షన్

### 21 సాయంత్రం 5 గంటల వరకు అవకాశం

### ప్రకటించిన టిఎస్‌పిఎస్‌పి

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లోని గ్రూప్-3 పోస్టుల దరఖాస్తుదారులకు ఎడిట్ ఆప్షన్ కల్పిస్తూ తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) నిర్ణయం తీసుకుంది. గ్రూప్-3కి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు రేపటి(బుధవారం ఆగస్టు16) నుంచి అవకాశం కల్పించినట్టు టీఎస్‌పీఎస్‌సీ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ నెల 16 ఉదయం 10 గంటల నుంచి 21 సాయంత్రం 5 గంటల వరకు అభ్యర్థులు తమ దరఖాస్తుల్లో దొర్లిన తప్పులను సరి చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు ప్రకటనలో పేర్కొంది. అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషన్ సూచించింది. రాష్ట్రంలోని 26 ప్రభుత్వ విభాగాల్లో మొత్తం 1363 పోస్టుల కోసం గ్రూప్-3 నోటిఫికేషన్ నంబర్ 29/2022ను డిసెంబర్ 30, 2022న జారీ చేసిన విషయం తెలిసిందే. ఆ తరువాత 2023లో జనవరి 24 నుంచి ఫిబ్రవరి 23 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించారు.

రాష్ట్ర వ్యాప్తంగా 5,36,477 మంది దరఖాస్తు చేసుకున్నారు. గ్రూప్-3 పరీక్షల షెడ్యూల్‌ను టీఎస్‌పీఎస్‌సీ ఇప్పటి వరకు ప్రకటించ లేదు. నవంబర్ 2, 3 తేదిల్లో గ్రూప్-2 పరీక్షలను నిర్వహిస్తున్నందున ఆ తరువాత పరీక్షలను నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. పరీక్షల తేదిల కోసం కమిషన్ కసరత్తు చేస్తున్నట్టు సమాచారం. త్వరలోనే తేదీలను ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# వచ్చే ఎన్నికల్లో అన్ని పార్టీలు బిసిలకు 60 సీట్లు కేటాయించాలి

### సెప్టెంబర్ 10న "బిసిల సింహాగర్జన" సభ

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లో ప్రతి పార్టీ బిసిలకు 60సీట్లు కేటాయించాలని సామాజిక న్యాయం ..సబ్బండ కులాల రాజ్యాధికారమే ధ్యేయంగా, కులానికొక సీటు ..బిసిలకే ఓటు నినాదంతో సెప్టెంబర్ 10న సరూర్ నగర్ స్టేడియంలో "బిసిల సింహాగర్జన" సభ నిర్వహిస్తున్నట్లు బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో



సమావేశంలో అభివాదం చేస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, గణేష్‌చారి, కుల్కచర్ల శ్రీనివాస్ తదితరులు

బిసి కులసంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్‌చారి ఆధ్వర్యంలో 80కులసంఘాలు, 30బిసిసంఘాలతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి జాజుల ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రేస్, బిజెపి పార్టీలు బిసిలకు 60అసెంబ్లీ సీట్లు కేటాయించి సిఎం బిసిలకు ఇస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు. బిసిలకు జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించే పార్టీలకు మద్దతిచ్చి గెలిపించుకుంటామని లేదంటే ఆయా పార్టీలను బిసి ద్రోహులుగా ప్రకటిస్తామన్నారు. బిఆర్ఎస్ పార్టీ సిట్టింగ్‌లకే టికెట్లు ఇస్తే ముట్టిమునగడం ఖాయమని..సర్వే రిపోర్టులు ,గెలుపు గుర్రాల పేరుతో రెండు, మూడుశాతం లేనోళ్లకు టికెట్లు ఇస్తే ఆపార్టీలకు ఇవే చివరి ఎన్నికలవుతాయన్నారు. రాష్ట్రాన్ని యూనిట్‌గా కాకుండా పది పాత ఉమ్మడి జిల్లాల ప్రాతిపధికన బిసిలకు సగం సీట్లు కేటాయించాలన్నారు. వివిధ పార్టీలు మోదీ, సోనియా, కెసిఆర్‌ను చూసి ఓట్లేయాలని అడుగుతన్నాయని..వాళ్ల చరిష్మాతో గెలిస్తే మరి బిసి అభ్యర్థులకు సర్వేలెందుకని ప్రశ్నించారు. కావున సరూర్‌నగర్‌లో నిర్వహించే ఈమహాసభ వచ్చేఎన్నికల్లో బిసిల ప్రాతినిథ్యంపై కార్యాచరణ ప్రకటిస్తుందన్నారు.దీనికి ఇంటికో మనిషి ..ఊరుకోబండి చొప్పున కదలి రావాలని జాజుల పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బైరు రవికృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, గౌడజేఏసీ నాయకులు బాలగోని బాల్‌రాజ్‌గౌడ్, ఐలి వెంకన్నగౌడ్, ఎలికట్టె విజయ్‌కుమార్, ముదిరాజ్‌సంఘం డా.మధన్‌కుమార్, పిట్లనగేష్, కురుమ సంఘం -కనకాల శ్యాంకురుమ, బిసి విద్యార్థి సంఘం తాటికొండ విక్రంగౌడ్, రజకసంఘం శంకర్, నాయి బ్రాహ్మణసంఘం బాలకృష్ణ, విశ్వబ్రాహ్మణ సంఘం కవులన జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి వంద అబద్ధాలపై బుక్‌లెట్, సిడి

### ఆవిష్కరించిన మంత్రి కెటిఆర్




**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను, తెలంగాణాకు చేసిన అన్యాయాలను వివిరిస్తూ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా విభాగం రూపొందించిన బిజెపి వంద అబద్దాల బుక్‌లెట్, సిడిని మంత్రి కె.తారకరామారావు ఆవిష్కరించారు. ప్రగతి భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా విభాగం నాలుగు నెలలుగా బిజెపి వైఫల్యాలను బట్టబయలు చేస్తూ వస్తుంది. సోషల్ మీడియా కన్వినర్లుగా ఉన్న మన్నె క్రిషాంక్, సతీష్‌రెడ్డి, జగన్‌మోహన్‌రావు, దినేష్‌చౌదరిలు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. దేశ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోడి సర్కార్ ఎలా మోసం చేసింది?తెలంగాణ ప్రజలకు హక్కులుగా రావాల్సిన వాటిని ఎలా అడ్డుకుంటున్నారనే విషయాలను ఇందులో వివరించారు. బిజెపి తప్పులను ప్రతి రోజు బయటపెడుతున్నారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, భారంగా మారిన జిఎస్‌టి, ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సదుపాయం, అందరికి ఇల్లు విభజన హామీలు అమలు, బయ్యారం స్టీలు ప్లాంట్, ఐటిఐఆర్, ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ఎస్సీ రిజర్వేషన్లతో పాటు బిజెపి నాయకుల అసలు రూపాన్ని ఈ క్యాంపెయిన్‌లో బయటపెట్టడం జరిగింది. సోషల్ మీడియా కన్వినర్లు చేపట్టిన బిజెపి బిజెపి వంద అబద్దాలు క్యాంపేయిన్‌ను మంత్రి కెటిఆర్ అభినందించారు. అబద్దాల పునాదుల మీద రాజకీయం చేస్తున్న బిజెపి అసలు రూపాన్ని ప్రజల ముందు ఉంచారన్నారు. బుక్‌లెట్, సిడి ద్వారా బిజెపి తప్పులను, వైఫల్యాను మరింతగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లి వాస్తవాలను గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు తెలిసేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేకానంద, ఎంపి బిబి పాటిల్‌లు పాల్గొన్నారు.

# 104 వాహన సిబ్బందిని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలి

### సిఎం కెసిఆర్‌కు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత ఏడాది డిసెంబర్ వరకు కొనసాగిన 104 ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. వారిని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ తమ్మినేని సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేఖ శారు. 2008 సంవత్సరంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేలంధించేందుకు అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 104 సేలను ప్రారంభించిందని తమ్మినేని లేఖలో గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి దీర్ఘకాలిక వ్యాధులకు మందులిస్తూ, టెస్టులు చేస్తూ మెరుగైన సేవలంధించారని తెలిపారు. అయితే పల్లె దవాఖానాలు, ఇంటింటికీ ఎన్‌సీడీ స్క్రీనింగ్ నిర్వహిస్తున్నామన్న పేరుతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ సేవలు అవసరం లేదని 2022 డిసెంబర్‌లో రద్దు చేసింది. ఎల్టీ, ఫార్మసిస్టులను వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోన ఎలాంటి ఆదేశాలు లేకుండా రీడిప్లాయిడ్‌గా ఉద్యోగాల్లో నియమించుకున్నారు. వారికి ఉద్యోగ భద్రత కూడా లేదన్నారు. వైద్యుడు, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్, ఏఎన్ఎం, డేటా ఎంట్రీ ఆపరేటర్, డ్రైవర్, సెక్యూరిటీ సిబ్బందిగా పనిచేసిన సుమారు 1350 మంది ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీఎంకి రాసిన లేఖలో తమ్మినేని పేర్కొన్నారు. 104ను ఎత్తేసే సమయంలో వారందరినీ ఆదుకుంటామని రాష్ట్ర ప్రభుత్వంతోపాటు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి టి హరీష్ రావు హామీ కూడా ఇచ్చారని అయినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తమ్మినేని లేఖలో గుర్తు చేశారు. వెంటనే వారిని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించి.. రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ తమ్మినేని వీరభద్రం ముఖ్యమంత్రికి రాసిన లేఖలో కోరారు.

# కమాండ్ కంట్రోల్ అధికారులతో కొత్వాల్ భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన తెలంగాణ సమీకృత కమాండ్ కంట్రోల్ ప్రారంభమై ఏడాది గడిచిన సందర్భంగా సిటీ కొత్వాల్ ఆనంద్ సోమవారం నాడు అందులో పనిచేస్తున్న అధికారులతో భేటీ అయ్యారు. కమాండ్ కంట్రోల్ డైరక్టర్ కూడా అయిన ఆనంద్‌తోపాటు ఈ భే టీలో సిటీ పోలీసు పరిపాలనా విభాగం జాయింట్ సిపి పరిమళ హన్నా నూతన్, ఎస్‌పిలు పుష్పపల్లి, సురేందర్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ కమాండ్ కంట్రోల్‌ను సర్కారు ఎంతో వ్యయప్రయాసాలకు ఓర్చి ఏర్పాటు చేసిందని, ఇది కేవలం పోలీసులకే కాకుండా ఇతర విభాగాలకు కూడా ఎంతో ముఖ్యమైనదని అన్నారు. ఇప్పటి వరకు అనేక సందర్భాలలో కమాండ్ కంట్రోల్ తన సేవలను అందించిందని ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే కమాండ్ కం ట్రోల్‌ను మరింత పరిపుష్టి చేసేందుకు సర్కారు 400 మంది సిబ్బందిని కేటాయించిందని తెలిపారు. ఇందులో ఒక డిఐపి, ఇద్దరు ఎపిలతో పాటు ఒక అదనపు ఎస్ పి, ఏడుగురు డిఎస్‌పిలు ఇతర అధికారులు వున్నారని ఆయన అన్నారు. కమాండ్ కంట్రోల్‌లో అధునాతన టెక్నాలజితో పాటు అన్ని వసతులు వున్నాయని ఆయన తెలిపారు. ఇందులోనే తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్), తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోలు వున్నాయని ఆయన తెలిపారు. ఈ విభాగాలకు ప్ర త్యేకంగా సుశిక్షితులైన సిబ్బంది, అధికారులు వున్నారని కమిషనర్ తెలిపారు. అనంతరం కమాం డ్ కంట్రోల్‌లోని ఆయా విభాగాలను కొత్వాల్ స్వయంగా పరిశీలించి అక్కడి సిబ్బంది పనితీరును సమీక్షించారు. డయల్ 100 ఎలా పనిచేస్తుందనే దానిపై ఆయన ఆరా తీశారు.



కమాండ్ కంట్రోల్ అధికారులతో కొత్వాల్ ఆనంద్ భేటీ అయిన దృశ్యం

# నేటి నుంచి కాంట్రాక్ట్ ఎఎన్‌ఎంల సమ్మె

### రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలు నేటి(మంగళవారం) నుంచి సమ్మె చేపట్టనున్నారు. తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఏఎన్‌ఎలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌తో సమ్మె చేపడుతున్నట్టు తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రకటించింది. వైద్య, ఆరోగ్య వాఖలో పనిచేస్తున్న రెండవ ఏఎన్‌ఎంలు, ఈసీఏఎన్‌ఎంలు, అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏఎన్‌ఎంలు, వైద్య విధానపరిషత్ ఏఎన్‌ఎంలు, హెచ్‌ఆర్‌డీ ఏఎన్‌ఎంలు ఇతర అన్ని రకాల ఏఎన్‌ఎంలను యధావిధిగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ నేడు జెండా వందనం తరువాత నుంచి సమ్మెలోకి వెళ్లాలని నిర్ణయించినట్టు యూనియన్ నేతలు ప్రకటించారు. కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలకు రాత పరీక్ష విధానాన్ని రద్దు చేయాలని, ప్రస్తుతం పనిచేస్తున్న వారందరినీ యధావిధిగా రెగ్యులర్ చేయాలని దాంతోపాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జులై 31న ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చామని.. కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో సమ్మెకు వెళుతున్నట్టు యూనియన్ నేతలు స్పష్టం చేశారు.

# హోం, క్రీడా మంత్రులను బర్తరఫ్ చేయాలి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ తదితరులు

### ● రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు
### ● హాకీంపేట స్పోర్ట్స్‌స్కూల్ లైంగిక వేధింపులపై సిట్ విచారణ జరపాలి
### ● బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 14, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కెసిఆర్ తన కేబినెట్‌లోని క్రీడల మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్‌ను, హోంమంత్రి మహమూద్ అలీలను తక్షణమే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని బహు జన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. బిఎస్పీ పార్టీ కార్యా లయంలో సోమవారం ఏర్పాటుచేసిన ప్రత్యేక మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హాకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో విద్యార్థినులపై జరిగిన లైంగిక వేధింపులపై ప్రభుత్వం పూర్తిస్థాయి విచారణ జరిపించాలని, ఢిల్లీ తరహాలో ఇక్కడా బ్రిజ్‌భూషణ్‌లున్నారని వ్యాఖ్యానించారు. వెటర్నరీ డా. హరికృష్ణను ఈ స్పోర్ట్స్ స్కూల్‌లో ఎలా స్పెషల్ ఆఫీసర్‌గా నియమిస్తారని, పశుసంవర్ధకశాఖ నుండి క్రీడాశాఖకు ఎలా బదిలీ చేశారని ప్రశ్నించారు.

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘ నాయకుడనే మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అతనికి డెప్యుటేషన్ ఇచ్చారని ఆరోపించారు. కీచకుడు డా. హరికృష్ణపై ప్రభుత్వం సిట్‌వేసి స్పోర్ట్స్ స్కూల్‌లో జరిగిన లైంగిక వేధింపులపై సంపూర్ణ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్పోర్ట్స్ స్కూల్‌లో కీచక ఓఎస్‌డి క్రీడల మంత్రికి ప్రధాన అనుచరుడైనందుకే ప్రభుత్వం అతనిని కాపాడుతుందని ప్రవీణ్‌కుమార్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, హైదరాబాద్ పరిధిలోని జల్‌పల్లి మున్సిపాలిటీలో ప్రజాసమస్యలపై పోరాటం చేస్తున్న సామాజిక కార్యకర్త షేక్‌సయీద్ బావజీర్ మున్సిపాలిటీలో జరిగే అవినీతి, అక్రమాలను సోషల్ మీడియాలో బయటపెట్టినందుకే కొందరు వ్యక్తులు ఆయన్ను బండ్లగూడలో హత్యచేయడం దారుణమన్నారు. హత్యకుముందే హోంమంత్రి మహ్మూద్‌అలీకి ఫోన్‌ద్వారా, హైదరాబాద్ పోలీసు కమిషనర్, పోలీసు స్టేషన్లో తన ప్రాణాలకు హానివుందని ఫిర్యాదుచేసిన ప్రాణాలు కాపాడలేకపోయారని, కొందరు వ్యక్తులపేర్లు బయటపెట్టినా వారిపై చర్యలు తీసుకోవడంలో పోలీసు యంత్రాంగం విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలోని ప్రజల ప్రాణాలు రక్షించలేని హోంమంత్రిని సీఎం కెసిఆర్ తక్షణమే బర్తరఫ్ చేయాలని ఆర్.ఎస్.ప్రపవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు.




# హార్ ఘర్ తిరంగా ప్రచారం సిబ్బంది చేపట్టాలి

### ఎస్‌బిఐ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** ప్రజలలో దేశభక్తి భావాన్ని ప్రేరేపించడానికి జాతీయ జెండాపట్ల గౌరవం పెపొందించడానికి హర్ ఘర్ తిరంగా ప్రచారంకు ఎస్‌బిఐ సిబ్బంది పూనుకోవాలని ఎస్‌బిఐ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అమిత్‌షా ఝింగ్రాన్ సిజిఎం రాజేశ్‌కుమార్ కోరారు. సోమవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోటి లోని ప్రధాన కార్యాలయంలో ఎకెఎఎం ఆజాదీకా అమృత్‌కాల్ మహోత్సవం ముగింపు కార్యక్రమంలో వారు మాట్లాడారు.

సిబ్బందితో పంచ్‌ప్రాణ్ ప్రతిజ్ఞత తీసుకొన్నారు. సిబ్బంది జెండాతోసెల్ఫీతీసుకోవాలని కోరారు.మేరిమాతి మేరా దేశ్ ప్రచారం ద్వారా మన దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన వీరులకు నివాళ్ళు అర్పించాలని సూచించారు.మొక్కలు నాటారు. మట్టిదీపాలు వెలిగించారు. రాస్త్రాగాన్ కోసం సమావేశం అయినారు.

తెలంగాణ19శాఖలలో దేశ విభజన భయానక స్మృతి దినం ఎగ్జిబీషన్ జరిపారు జనరల్‌మేనేజర్ మంజూశర్మ దేశభక్తి ప్రజలలో నింపేందుకు సిబ్బంది కృషిచేయాలని కోరారు. నేటి తరంకు దేశవిభజన గాయాలు వివరించాలనికోరారు.

# రాష్ట్రంలో పెరిగిన మత్స్య సంపద

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** తెలంగాణలో మత్స్య సంపద గణనీయంగా పెరిగింది. రాష్ట్రం ఏర్పడే సమయానికి చేపలు, రొయ్యలు కలిసి 2,49,633 టన్నులు కాగా, అది ప్రస్తుతం 4,59,969 టన్నులకు పెరిగింది. మత్స్య శాఖ అధికారుల వివరాల ప్రకారం మత్స్యకారుల ఆదాయం 2,479 కోట్ల రూపాయల నుండి 7,259 కోట్ల రూపాయలకు చేరింది. మరోపక్క ఏటా 50 కోట్లకు పైగా చేప, రొయ్య పిల్లలను రాష్ట్రంలోని రిజర్వాయర్లు, చెరువుల్లో వదిలేలా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 2022-23 సంవత్సరంలో 52.65 కోట్ల చేప పిల్లలు, 1.07 కోట్ల రొయ్య పిల్లలను చెరువులు, జలాశయాల్లోకి వదిలారు. వీటన్నింటి దృష్ట్యా రాష్ట్రంలో మత్స్య సంపద పెరుగుదలకు తోడ్పాటునిచ్చింది. మార్చి నాటికి రాష్ట్రంలో చేపలు ఉత్పత్తి 4.56 లక్షల టన్నులకు చేరింది. సహజ చేపల ఉత్పత్తి మరో లక్ష టన్నుల మేర ఉంది.

# భారీ వర్షాలతో పత్తికి తెగుళ్లు

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** కుండపోత వర్షాలు, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణలోని పలు జిల్లాల్లో పత్తి చేలు తెగుళ్ల బారిన పడ్డాయి. పత్తికి అనుకూలమైన నల్లరేగడి భూములు అధికంగా ఉండటంతో ఏటా వానాకాలం సీజనులో పత్తి సాగుకు రైతులు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. సీజను ప్రారంభంలో వర్షాలు లేక విత్తనాలు నాటడంతో కొంత జాప్యం జరిగింది. తదుపరి అడపాదడపా వర్షాలతో పంట ఆశాజనకంగా వస్తుండగా 15 రోజుల పాటు పడిన వర్షాలు, తదుపరి వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో పత్తి తెగుళ్ల బారిన పడుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎదుగురుతున్న మొక్కలపై నలుపు, బూడిద రంగులో మచ్చలతో కూడిన రసం పీల్చే పురుగు, పేను, దోమ మొక్క, కొమ్మల ఆకులపై చేరి పంటపై దాడి చేస్తున్నాయని వాపోతున్నారు. దంఈతో మొక్క ఆకులు రంధ్రాలుగా మారడంతో పాటు, రసం పీల్చడంతో మొక్క ఎండుముఖం పడుతోంది. కింది భాగంలో ధృడత్వాన్ని కోల్పోయి వాడిపోతున్నాయని చెబుతున్నారు.

# జాబితాలో పేరు లేనివారు ఓటరుగా నమోదు చేసుకోండి

### హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** 18 సంవత్సరాల వయస్సు నిండి, ఆపై వయస్సుగల వారు ఓటరు జాబితాలో పేరు లేని పక్షంలో ఓటరుగా నమోదు చేసుకోవచ్చునని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్ రోస్ తెలిపారు. 18 సంవత్సరాల వయస్సు దాటిన వారికి ఓటరుగా నమోదుకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందన్నారు. ఓటరుగా నమోదుకు http://www.voters.eci.gov.in/ ఆన్‌లైన్ ద్వారాగానీ ఓటరు హెల్ప్‌లైన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఫారం.6లో పూర్తి వివరాలతో సంబంధిత ధృవీకరణ పత్రాలతో సమర్పించాలన్నారు. అక్టోబరు 1వ తేది, 2023 నాటికి 18 సంవత్సరాల వయస్సు పన్నేయ్యే వారు ముందస్తుగా ఓటరు నమోదుకు చేసుకోవచ్చునని తెలిపారు. మరింత సమాచారం కోసం 1950ని సంప్రదించ వచ్చునన్నారు. కొత్త ఓటరు నమోదుకు ఫారం.6, చేర్పులు, మార్పుల కోసం ఫారం.8 వాడుకోవాలన్నారు.



# ఎల్ఐసి ఆధ్వర్యంలో భయానక విభజన సంస్మరణ దినం

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** దేశ ప్రజల త్యాగాలకు గుర్తుగా అగస్టు 14వ తేదీని భయానక విభజన సంస్మరణ దినంగా పాటిస్తున్నట్లు ఎల్ఐసీ జోనల్ మేనేజర్ ఎల్‌కె శ్యామ్‌సుందర్ తెలిపారు. హైదరాబాద్‌లోని ఎల్ఐసీ జోనల్ కార్యాలయం వద్ద సోమవారం విభజన సంస్మరణ దినం(పార్టీషన్ హారర్స్ రిమెమ్బ్రన్స్ డే) నిర్వహించారు. ఈ విషయాలపై ఉద్యోగులు, ప్రజలకు అవ గాహన కలించేందుకు ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు.

ఆనాడు విభజన ఫలితంగా లక్షలాది మంది ప్రజలు ఎన్నెన్ని బాధలు పడ్డారో, ఎంత వేదనకు గురయ్యారో ప్రస్తుత, రాబోయే తరాలకు గుర్తుగా వాటిని ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. తదుపరి మాట్లాడుతూ 1947 అగస్టు 14న స్వాతంత్ర్యం కోసం ఆ నాటి ప్రజల పోరాటలు, త్యాగాలకు గుర్తుగా మనం భయానక విభజన సంస్మరణ దినంగా పాటిస్తున్నట్లు తెలిపారు. ఏటా అగస్టు 15న మనం స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించుకుంటున్నామని, ఏద ఏశానికైనా సంతోషకరమైన, గర్వించదగ్గ సందర్భమని, కానీ స్వాతంత్ర్యం సిద్ధించిందన్న సంతోషంతో పాటు,విభజన సంబంధిత సంతాపం కూడా మనం అనుభవించక తప్పలేదని చెప్పారు.

దాదాపు 13 లక్షల మంది ప్రజలు కొత్త ప్రాంతాలకు వసల పోయారని, 5 లక్షల మంది చనిపోయారని, అయితే అందరకూ కలిసి జీవించాల్సిన అవసరం ఉందని గ్రహించాలన్నారు.

## మహనీయుల పోరాట పటిమ, త్యాగాలను స్మరించుకుందాం

### ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు: గవర్నర్ తమిళిసై

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 14:** ఆగస్టు 15,2023 సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ శుభాకాంక్షలు తెలిపారు. అనాడు స్వాతంత్ర్యం కోసం నిస్వార్థంగా పోరాడిన మహనీయుల ధైర్యాన్ని, వారి త్యాగాలను,పోరాట పటిమను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. 2023,ఆగస్టు 15కి ప్రత్యేకత ఉందని చెప్పారు. ఈ ఏడాది అమృత్‌కాల్ మొదటి సంవత్సరాన్ని సూచిస్తుందన్నారు. ఈ మహత్తర ఉద్యమంలో మెరుగైన భారతదేశాన్ని నిర్మించడానికి దేశ ప్రజలందరం కలిసి కృషి చేద్దామంటూ గవర్నర్ పిలుపునిచ్చారు. అందరికీ నాణ్యమైన విద్య అందించాలని,మహిళా సాధికారత,పర్యావరణాన్ని పరిరక్షించడం కోసం కలిసి కృషి చేయాలని కోరారు. ఇవన్నీ చేసినప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని చెప్పారు.

## కరెంట్ కోసం బతిమాలుకున్న రోజులు మర్చిపోదామా?

### రైతుబంధు ఇవ్వాలన్న ఆలోచన కాంగ్రెస్ రాబంధులకు వచ్చిందా?

### ఎల్లారెడ్డి సభలో నిప్పులు చెరిగిన మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 14:** సంక్రాంతికి గంగిరెద్దులు వచ్చినట్టు... గడప గడపకు కాంగ్రెస్ అంటూ ఇప్పుడు ఆ పార్టీ నేతలు ఏదో చేస్తామంటూ తిరుగుతున్నారని మంత్రి కెటిఆర్ విమర్శించారు. కామారెడ్డి జిల్లాలో సోమవారం పర్యటించారు. కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన,ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఎల్లారెడ్డిలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్,బిజెపిలపై తీవ్ర స్థాయిలో కెటిఆర్ విమర్శలు గుప్పించారు. యాభై ఏళ్ల అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని ప్రశ్నించారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ నేతలు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని విమర్శించారు. అధికారంలోకి వస్తే జన్‌ధన్ ఖాతాలో రూ.15లక్షలు వేస్తానన్న ప్రధాని మోడీ ఇచ్చిన హామీ ఏమైందన్నారు. రూ.400కు సిలిండర్ ధర పెరిగితే గగ్గోలు పెట్టి... ఇప్పుడు రూ.1200 చేసిన మోదీని ఏం చేయాలన్నారు. దేశంలో పెట్రోల్,డీజిల్‌తో పాటు నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిపోయాయని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను ఢిల్లీలో తాకట్టు పెట్టే కాంగ్రెస్,బిజెపిలకు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తారని విమర్శించారు. రైతుబంధు ఇవ్వాలన్న ఆలోచన కాంగ్రెస్ రాబంధులకు ఎప్పుడైనా వచ్చిందా? అని మంత్రి కెటిఆర్ నిప్పులు చెరిగారు. పదిసార్లు ఓట్లేస్తే... 50 ఏండ్లు కాంగ్రెస్ ఏలిందని, కరెంట్ ఎప్పుడన్న సక్కగ ఇచ్చిందా? మూడు గంటల కరెంట్ చాలని రేవంత్‌రెడ్డి అమెరికా సాక్షిగా బయటపెట్టాడని పేర్కొన్నారు. కరెంట్ కోసం బతిమాలుకున్న రోజులు మర్చిపోదామా? కాంగ్రెస్ పాలనలో కరెంట్ ఇవ్వలేదని గతంలో రేవంత్ రెడ్డే చెప్పారని తెలిపారు. తెలంగాణ రాకముందు కరెంట్ ఎట్ల ఉండే... ఇప్పుడెలా ఉందో ఆలోచించాలన్నారు. ఎరువులు పంచే తెలివిలేదని,విత్తనాలు ఇచ్చే ముఖం లేదని, అఖరికి పోలీస్ స్టేషన్‌లో విత్తనాలు పంచిన దౌర్భాగ్యపు పాలన కాంగ్రెస్‌ది అని పేర్కొన్నారు. నాడు పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు,కాలిపోయే మోటార్లు,నెర్రెలు బారిన నేలలు, నెత్తురు కారిన నేలలు... నాడు తీవ్రమైన దుర్భిక్షం పేర్కొన్నారు. ఇవాళ ఎక్కడ చూసినా పంటలతో తెలంగాణ పచ్చగా కళకళలాడుతోందని, భూగర్భ జలాలు పెరిగాయని, వ్యవసాయానికి సాగునీరు ఉందని, 24 గంటల కరెంట్ అందుతుందని ఆయన స్పష్టం చేశారు. ఏ పార్టీ అయినా సరే... రైతులు ముందుగా కరెంట్ గురించి ఆలోచించాలని అని కెటిఆర్ సూచించారు. కార్యక్రమంలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి,ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎంపీ బీబీ పాటిల్,అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఎన్నికలకు షెడ్యూల్ జారీ

### 21 నుంచి నామినేషన్ల ప్రక్రియ షురూ

### షెడ్యూల్‌ను ప్రకటించిన రిటర్నింగ్ అధికారి

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఎన్నికలను నవంబర్ 30న నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన నేమిషన్ల పేపర్ల జారీ ప్రక్రియను ఈ నెల 18 నుంచి ప్రారంభించనున్నారని.. నామినేషన్లను 21 నుంచి స్వీకరించనున్నట్టు రిటర్నింట్ అధికారి వి శ్రీహరి రావు షెడ్యూల్‌ను జారీ చేశారు. నామినేషన్ల స్క్రూటీనిని సెప్టెంబర్ 8న నిర్వహించానున్నారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు పోటీకి అర్హులైన వారి జాబితాను ప్రకటిస్తారు. నామినేషన్ల విత్ డ్రాలను సెప్టెంబర్ 5 నుంచి 11 వరకు అవకాశం కల్పించారు. విత్ డ్రాల తరువాత పోటీలో ఉన్న అర్హత కలిగిన వారి జాబితాను సెప్టెంబర్ 12న ప్రకటిస్తారు. బ్యాలెటన పేపర్లను సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 15 వరకు అందజేస్తారు. ఓటర్ బ్యాలెట్‌లను సమర్పించడానికి నవంబర్ 30న తుది గడువుగా ప్రకటించారు. డిసెంబర్ 1న లెక్కింపును చేపడతారని షెడ్యూల్‌లో రిటర్నింగ్ అధికారి ప్రకటించారు.



## అధికారంలో ఉన్నపుడు వర్గీకరణ బిల్లు పెట్టలేదు

### గాంధీభవన్‌లో కాంగ్రెస్‌పైనే మంద కృష్ణ విమర్శలు

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడు వర్గీకరణ బిల్లు పెట్టమంటే పెట్టలేదని, ప్రతిపక్షంలో వుండగా బిల్లు కోసం లేఖను రాయాలని అడిగినా రాయలేదని మంద కృష్ణమాదిగ ఆరోపించారు. సోమవారం గాంధీభవన్‌కు వచ్చి ఆయన కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి వుంటామని నిజాయితీగా ప్రకటిస్తే కాంగ్రెస్‌కు మద్దతిస్తామని ఆయన ఖరాఖండిగా తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిక్లరేషన్ అభిప్రాయాలను తీసుకోవడానికి గాంధీభవన్‌కు ఆయను ఆహ్వానించగా కృష్ణ నేతృత్వంలోని బృందం వెళ్ళింది. ఏఐసిసి ఇన్‌చార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే సమక్షంలో కాంగ్రెస్ నేతలకు ఎస్సీ వర్గీకరణ చేయాలని వినతి పత్రం మందకృష్ణ సమర్పించారు. వర్గీకరణ చీలిక అంశం కాదని సామజిక సమస్య అని మంద కృష్ణ మాదిగ పిసిసి రేవంత్‌రెడ్డికి, ఏఐసిసి ఇంచార్జ్‌మాణిక్ ఠాక్రేకు సిఎల్‌పి లీడర్ భట్టీ విక్రమార్కకు తెలిపారు.1965లో లాల్ బహదూర్ శాస్త్రీ లోకూర్ కమిటీ వేశారని కానీ ఇప్పటికి వర్గీకరణ చేయలేదని ఆరోపించారు. పదేళ్ళు అధికారంలో వుండి కాంగ్రెస్ బిల్లుపెట్టలేదని మందకృష్ణమాదిగా నిందించారు. ప్రతిపక్షంలో వుండి కనీసం లేఖనైనా రాయాలనే మా కోరికను కాంగ్రెస్ తృణీకరించిందని ఆయన ఆవేదన చెందారు.ఇక్కడ ముగ్గురు ఎంపిలు గెలిచారని పార్లమెంట్‌లో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి మాట్లాడే అవకాశం లభించినప్పుడు వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడితే బాగుండేదని ఆయన అన్నారు. ఐదు సంవత్సరాలు అవుతున్నా సిఎల్‌పి నేత భట్టీవిక్రమార్క వర్గీకరణకు అనుకూలంగా గొంతు విప్పలేదని అన్నారు. ఇది ఇలావుంటే రాహుల్ గాంధీ హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ కట్టుబడి వుందని తెలిపారని రేవంత్‌రెడ్డి, మాణిక్యరావ్‌ఠాక్రే భట్టీ మందకు గుర్తుచేశారు. గద్వాల సభలో ఎస్సీ వర్గీకరణ అంశం ప్రధాన అంశమే అని వారు తెలిపారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మళ్లీ మద్యం టెండర్లు

### టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అధికారంలో రాగానే మద్యం టెండర్లకు మళ్ళీ ప్రక్రియ నిర్వహిస్తామని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రకటించారు. సోమవారం అలంపూర్, దేవరకద్ర నుంచి అనేకమంది ఇతర పార్టీల నేతలు వచ్చి గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఏఐసిసి కార్యదర్శులు సంపత్‌కుమార్, వంశీచంద్‌రెడ్డి డిసిసి అధ్యక్షలు జి ఎమ్మార్ తదితరులు కొత్తవారికి కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకపాలన సాగుతుందని ఆయన ఆరోపించారు. సొంత మనుషులకు మద్యం దుకాణాలు నాలుగునెల ముందు నోటిఫికేషన్ వేశారని ఆయన ఆరోపించారు. మంత్రి శ్రీనివాసగౌడ్ మావాళ్ళపై అక్రమ కేసులు పెట్టిస్తున్నారని అధికారంలోకి వచ్చిన తరువాత మిత్తితో తీసుకుంటామ్ జాగ్రత్త అధికారం ఎవరికి శాశ్వతం కాదు అని ఆయన చెప్పారు.మేం మహబూబ్‌నగర్ కు వస్తే మీ వీపు చింతపండు చేస్తామని మంత్రి శ్రీనివాసగౌడ్ ను రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. వందరోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది భూములు కొన్నవారు జాగ్రత్త ఆలోచించి నిర్ణయం తీసుకోండని రేవంత్‌రెడ్డి సలహా ఇచ్చారు. కెసిఆర్ గజ్వేల్ నుంచి పోటీచేయాలని సిట్టింగ్‌లకు సీట్లు ఇవ్వాలని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో 14కు 14 స్థానాలు గెలుచుకోంటామని రేవంత్ ధీమా వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ లక్ష కోట్ల అవినీతికి పాల్పడినారని ఆయన విమర్శలు చేశారు. 10వేల ఎకరాలు కెసిఆర్ కుటుంబం ఆక్రమించిందని రేవంత్ చెప్పారు. కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చింది ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని కానీ కెసిఆర్ రింగ్‌రోడ్డు అమ్ముకొంటున్నారని దళితుల భూమిని ఆక్రమిస్తున్నారని ఆవేదనచెందారు. గతంలో ఇందిరమ్మ పేద దళితులకు భూములు ఇస్తే బిఆర్‌ఎస్ ప్రభుత్వం వాటిని గుంజుకొంటుందని ఆయన తెలిపారు 100కోట్లు పలికే భూములు విక్రయించిన కెసిఆర్ కనీసం ఎకరాకు కోటి ఎవరి వద్ద గుంజుకున్నావో వారికి ఇవ్వొచ్చుగా అని రేవంత్ అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డుపక్కన 65 వేల కోట్ల భూమి ఉందని ఆయన తెలిపారు. టిఆర్‌ఎస్ ఓడిపోతుందనే సర్వేలకు బయపడి అన్ని అమ్ముతున్నారని ఎద్దేవా చేశారు. కెసిఆర్ ఓడిపోయాక విదేశాలకు పోతారని ఆయన జోస్యం చెప్పారు. హైదరరాబాద్‌లో డబుల్ బెడ్రూమ్ కట్టడానికి జాగలేదన్న కెసిఆర్ వందల ఎకరాలు ఎలా అమ్ముకుంటున్నారని ఆయన ప్రశ్నించారు.



## పెళ్లి చేసుకుంటేనే బదలీ చేస్తారా?

### ప్రభుత్వానికి హైకోర్టు ప్రశ్న

### కేసును 23కి వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయుల బదలీల కేసు మరోసారి వాయిదా పడింది. ఈ నెల 23న తుది విచారణ చేపడతామని హైకోర్టు ఇరు పక్షాలకు స్పష్టం చేసింది. బదలీల ప్రక్రియలో ఏ ప్రాతిపదికన టీచర్ల మధ్య వివక్ష చూపిస్తున్నారని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. టీచర్లు పెళ్లి చేసుకుంటనే బదలీ చేస్తామంటే ఎలా? అని ప్రభుత్వాన్ని నిలదీసింది. ఇందుకు ప్రభుత్వం తరపున అదనపు అడ్వకేట్ జనరల్ సమాధానమిస్తూ భార్యాభర్తలు ఒకేచోట ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. అలాగే ఉపాధ్యాయ దంపతులకు బదలీలకు అదనపు పాయింట్లు ఇచ్చినట్టు తెలిపారు. బదలీలకు సంబంధించిన నిబంధనలను సైతం సవరించామని, వాటిని శాసన సభతోపాటు, శాసన మండలి ముందు ఉంచినట్టు కోర్టుకు అడిషనల్ ఏజీ కోర్టుకు తెలిపారు. ఈ మేరకు మార్చిన నిబంధనలపై మెమోను కోర్టుకు సమర్పించినట్టు తెలిపారు. ప్రస్తుతం స్టే కొనసాగుతున్నందున 80 వేల మంది ఉపాధ్యాయుల బదలీల ప్రక్రియ నిలిచిపోయిందని అడిషనల్ ఏజీ కోర్టుకు తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్నందున త్వరగా విచారణను చేపట్టాలని ఆయన ధర్మాసనాన్ని కోరారు. బదలీలకు సంబంధించిన సవరణలను ఈ రోజే ఇచ్చారని కాబట్టి తమకు కొంత సమయం కావాలని పిటిషనర్ల తరపు న్యాయవాది హైకోర్టును కోరారు. ప్రతిసారీ వాయిదా కోరటమే మీ పనా? అని ధర్మాసనం ప్రశ్నించింది. ఇంకా వాయిదా వేస్తే ఎలక్షన్ కోడ్ వస్తుందని అడిషనల్ అడ్వకేట్ ధర్మాసనాన్ని కోరారు. ఈ నెల 23న ఫైనల్ చేస్తామని, ఇంకెవరూ వాయిదా కోరవద్దని కూడా ధర్మాసనం సూచించినట్టు సంఘాల నాయకులు తెలిపారు. దీంతో కేసును తిరిగి ఈ నెల 23కు వాయిదా వేశారు.

## న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తా

### ఏడు నెలలవుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదు

### ఎమ్మెల్యే అయితే చట్టం, న్యాయం వర్తించదా?

### ఆరిజన్ డెయిరీ నిర్వాహకురాలు శేజల్

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** గత ఏడు నెలలుగా దుర్గం చిన్నయ్యపై లైంగిక ఆరోపణలు చేస్తూ, న్యాయం చేయాలని పోరాడుతున్న యువతి శేజల్ సోమవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. తనకు ఎక్కడా న్యాయం జరగడం లేదని, న్యాయం జరిగే వరకు ఇక్కడ నుంచి కదిలేది లేదని ఆమె ప్లకార్డుతో కార్యాలయం ఎదుట శాంతియుతంగా నిరసనను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు న్యాయం చేయాలంటే ఏ ఒక్కరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దుర్గం చిన్నయ్యపై లైంగిక ఆరోపణలు ఉద్దేశపూర్వకంగా చేస్తున్నారని అంటున్నారని, ఏ ఆడపిల్ల వీధిలోకి వచ్చి కావాలనే లైంగిక ఆరోపణలు చేయదన్నారు. ఆయన వేధింపుల జాబితాలో మరి కొందరు బాధితులు ఉన్నారని ఆరోపించారు. మీడియా ఎమ్మెల్యేను లైంగిక వేధింపుల గురించి ప్రశ్నిస్తే ఆ అమ్మాయినే అడగండని ఎదురు ప్రశ్నిస్తున్నారు. నేను డైరెక్ట్‌గానే వచ్చానని ఏదైనా ఉంటే తనతో మాట్లాడాలని చెప్పారు. ఏడు నెలల నుంచి ఇలాగే పోరాటం చేస్తున్నానని, ఇంతకుముందు ఇక్కడి నుంచే పోలీసులు తమను కిడ్నాప్ చేసి మూడు రోజులు కస్టడీలోకి తీసుకుని అక్కడి నుండి జైలుకు పంపిచారని ఆవేదన చెందారు. ఎమ్మెల్యే భూమిని తమ కంపెనీకి అమ్మి తిరిగి వేరేవారికి అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె దుయ్యబట్టారు. ఎమ్మెల్యే అనుచరులు బీమాగౌడ్, సున్నపురాజు ఇలా చాలామంది అనుచరులు తన ఇంటికి వచ్చి బెది రించారని, ఇప్పుడు మీ ఇంటి వద్దకే వచ్చానని, సిగ్గు, జ్ఞానం ఉంటే ఇప్పుడు వచ్చి మాట్లాడాలని, ఒక ఆడపిల్ల బయటకు వచ్చి తనకు న్యాయం చేయాలని పోరాటం చేస్తూంటే, నాకు న్యాయం చేయాల్సిందిపోయి, ఎమ్మెల్యేకు మద్దతు చెప్పడానికి సిగ్గుండాలని, ఆడపిల్లను, ఒంటరిగా వచ్చానని మీకు ధైర్యం ఉంటే నా ఎదుట పడాలని, మీ ఇంట్లో ఆడవాళ్లకు అన్యాయం జరిగితే కూడా ఇలాగే మద్దతు తెలపండటూ తీవ్రఆగ్రహం చెందారు. నాపై 2012 నుంచి కేసులు ఉన్నాయని ఎమ్మెల్యే చెబుతున్నాడని అప్పుడు తాను ఆరో తరగతి చదువుతున్నానని తెలియజేశారు. నేరుగా మీ ఇంటిముందే కూర్చున్నానని వచ్చి సమాధానం చెప్పాలని ఎమ్మెల్యేకు ఆమె సవాల్ విసిరారు. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఇంటిముందు శేజల్ నిరసన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని స్టేషన్ తర లించే ప్రయత్నం చేస్తున్నప్పుడు మీకు న్యాయం చేయడం చేతకాదు.. న్యాయం అడిగేవాళ్లని ఈ విధంగా నిర్బంధించి జైల్లో పెడతారా? ఒక ఆడపిల్లకి న్యాయం చేసే అవసరం మీకులేదా అని పోలీసులను ప్రశ్నించారు. ఆమెను బలవంతంగా అదుపు లోకి తీసుకొని అక్కడ నుండి పోలీసు వాహనంలో స్టేషనుకు తరలించారు.




సోమవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ప్లకార్డుతో నిరసన తెలుపుతున్న ఆరిజన్ డెయిరీ నిర్వాకురాలు శేజల్

## పాలేరు, మహబూబాబాద్‌లో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలు

### ఈ యేడాది నుంచే అడ్మిషన్లు ప్రారంభం

### ఉత్తర్వులిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మరో రెండు ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలకు, ఒక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ జారీ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్‌లో అలాగే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పాలేరులో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలకు అనుమతి ఇచ్చింది. ఈ కాలేజీలు జేఎన్‌టీయూ అనుబంధంగా కొనసాగుతాయి. ఒక్కో ఇంజనీరింగ్ కాలేజీలో 5 కోర్సులకు అనుమతి ఇచ్చారు. ఒక్కో కోర్సులో 60 సీట్ల చొప్పున మొత్తం 300 సీట్లను భర్తీ చేస్తారు. ఈ కాలేజీల్లో అధ్యాపకులు, నాన్‌టీచింగ్‌తోపాటు బడ్జెట్‌కు సంబంధించిన ఉత్తర్వులను సపరేట్‌గా జారీ చేయనున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్(సీఎస్ఈ) లో 60 సీట్లు, సీఎస్ఈ(డాటాసైన్స్)లో 60 సీట్లు, ఈసీఈలో 60, ఈఈఈలో 60, మెకానికలన ఇంజనీరింగ్‌లో 60 సీట్ల చొప్పున మొత్తం 300 సీట్లను భర్తీ చేయనున్నారు. ఈ ఏడాది 2023-24 నుంచే అడ్మిషన్లను చేపట్టనున్నట్టు ఉత్తర్వులో స్పష్టం చేశారు.

#### డిచ్‌పల్లిలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ

నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లిలో కొత్తగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించి జీవో ఎంఎస్ నంబర్ 60ని విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ ఉత్తర్వులు జారీ చేశారు. నిజామాబాద్(రూరల్) నియోజకవర్గంలో పరిధిలోని డిచ్‌పల్లిలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేయనున్నట్టు ఉత్తర్వులో స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని కళాశాల విద్య కమిషనర్‌ను ఆదేశించారు. ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరం నుంచి అడ్మిషన్లను చేపట్టే అవకాశం ఉంది.

## మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారు

### భూములమ్మిన డబ్బులతో ఓటర్లను ప్రలోభ పెట్టాలనుకుంటున్నారా?

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** తెలంగాణ మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా సిఎం కెసిఆర్ మార్చారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మిగుల రాష్ట్ర కాస్తా ప్రస్తుతం సుమారు ఆరు లక్షల కోట్లు అప్పు చేసింది. ఈ స్థాయిలో ఏ రాష్ట్రం కూడా అప్పు చేయలేదన్నారు. అనేక రాష్ట్రాలు తమ ఆదాయం పెంచుకుంటుంటే ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. ధనవంతులు భూములు ఇస్తూ, పేద ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇండ్లకు ఈ ప్రభుత్వం వద్ద స్థలం ఉండదన్నారు. కేంద్ర ప్రభుత్వం తరుపున తాను స్వయంగా అనేక ఉత్తరాలు రాయడం జరిగిందన్నారు. రైల్వే టెర్మినల్స్‌కు, చర్లపల్లిలో రైల్వే స్టేషన్ విస్తరణకు భూమి కావాలంటే ఇవ్వరన్నారు. ట్రైబల్ మ్యూజియంకు స్థలం ఇవ్వాలని కోరితే అర ఎకరం స్థలం ఇచ్చిందన్నారు. పెద్ద పెద్ద వ్యాపారస్తులకు భూములను కట్టబెడుతున్నారని, హైదరాబాద్ చుట్టూ ఉన్న విలువైన భూములను పెద్ద పెద్ద వ్యాపారులకు వేలం ద్వారా కట్టబెడుతున్నదన్నారు. వందల ఎకరాలు అమ్మాలనే ఆలోచనతో రోజువారి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. మూడు నెలల తరువాత మా ప్రభుత్వం ఉందని భూముల అమ్ముతున్నారా? అంటూ ప్రశ్నించారు. భూములమ్మిన డబ్బులతో ఓటర్లనున ప్రలోభపెట్టాలనుకుంటున్నారా అంటూ ప్రశ్నించారు. డబుబల్ బెడ్ రూం ఇండ్లకు స్థలం ఉండదు, కేంద్ర ప్రభుత్వ సంస్థల నిర్మాణానికి స్థలం ఇవ్వదన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఆఫీసు మాత్రం ఈ ప్రభుత్వం భూమి ఇచ్చిందన్నారు. సర్వేనెంబరు 503లో 10 ఎకరాల స్థలాన్ని కాంగ్రెస్ పార్టీకి కేటాయించిందన్నారు. రాజకీయ పార్టీకి భూమి ఇవ్వడానికి మీకు మనసు వస్తుందని, కానీ పేదల ఇండ్ల కోసం ఎందుకు ఇవ్వదన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు పార్టీలు కుమ్మక్కై వందల కోట్ల విలువ చేసే భూములను పార్టీలకు కేటాయింపుల పేరుతో అక్రమంగా తీసుకున్నాన్నారు. భావి తరాల కోసం భూములను రక్షించాలని, ఇలా భూములు కుంటే పోతే ఒక ఎకరం కూడా మిగలదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట అన్నట్లుగా బిఆర్‌ఎస్ లీడర్లు ద్వంద్వ విధానాలు అవలంబిస్తున్నారన్నారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని కెసిఆర్ దళితులను వెన్నుపోటు పొడిచారన్నారు. సిని నటీ జయసుధ 350 సినిమాలలో నటించి, అన్ని వర్గాల్లో గుర్తింపు పొందిన సహజ నటి అన్నారు.



సోమవారం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

## వరంగల్‌లో కాంగ్రెస్ ధర్నా ఉద్రిక్తం

### కొండా సురేఖ, మురళి, ఎర్రబెల్లి స్వర్ణ గృహనిర్బంధం

### అరెస్టులు గృహనిర్బంధాలు కాంగ్రెస్‌ను అడ్డుకోవు

### టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** వరంగల్ మహానగర పాలక సంస్థ కార్యాలయం వద్ద సోమవారం ఉద్రిక్తత నెలకొంది. బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామిలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందంటూ నగర పాలక సంస్థ కార్యాలయం ముట్టడికి కాంగ్రెస్ శ్రేణులు యత్నించారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యాలయం ముందు రోడ్డుపై బైఠాయించారు. వరద బాధితులను ఆదుకోవాలని నష్టం జరిగిన కాలనీల్లో మరమ్మతులు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. అర్హులైన వారికి రెండు పడక గదుల ఇళ్ళు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హస్తం పార్టీ పిలుపు మేరకు భారీగా తరలి వచ్చిన కాంగ్రెస్ శ్రేణులను ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో ఎంజిఎం కూడలి వద్ద పోలీసుల వాహనాలను కాంగ్రెస్ శ్రేణులు అడ్డుకున్నారు. దీనితో పోలీసులకు కాంగ్రెస్ శ్రేణులకు మధ్య స్వల్పంగా తోపులాట వాగ్వాదం జరిగింది. నిరసన కార్యక్రమానికి అనుమతి లేదంటూ పలువురిని అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు.కాంగ్రెస్ ధర్నా నేపథ్యంలో గ్రేటర్ కార్యాలయంకు వెళ్ళే ప్రధాన రోడ్లు మూసి వేశారు. పోతననగర్ నుంచి హనుమకొండకు వెళ్ళే మార్గాన్ని మూసేశారు. దీనితో వాహనదారులు పాదాచారులు అందరు ఇబ్బంది పడ్డారు. మాజీ మంత్రి కొండ సురేఖను మాజీ ఎమ్మెల్సీ కొండ మురళి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తదితరులను గృహనిర్భందంలో ఉంచారు. వరంగల్‌లో కాంగ్రెస్ నాయకులను అక్రమంగా అరెస్టుచేయడం కొండా సురేఖ, కొండా మురళి, ఎర్రబెల్లి స్వర్ణలను గృహనిర్భందలో పెట్టడంపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల భారీ వర్షాలకు వరదలకు నగరంలో అల్లాడిపోయిందని ఒక్క పైసా నష్టపరిహారం ఇవ్వలేదని ఆయన ఆరోపించారు.గ్రేటర్ వరంగల్ కార్యాలయం ముట్టడికి వెళ్ళిన కాంగ్రెస్ నాయకులపై పోలీసులు అమానుషంగా వ్యవహరించారని అక్రమంగా అరెస్టుచేసి పోలీసు స్టేషన్‌లో నిర్భందించారని ఆయన ఆవేద చెందారు.అరెస్టులతో ప్రజాసమస్యలను నిర్లక్ష్యం చేస్తే వూర్కొనేది లేదని రేవంత్ హెచ్చరించారు.

## సెప్టెంబర్‌లోనే కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు

### సర్వే కూడా ఒక ప్రామాణికం మాత్రమే

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికల సన్నాహక కార్యాక్రమాలను తెలంగాణ కాంగ్రెస్ తీవ్రతరం చేసింది. తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం ఎన్నికల కమిటీ స్క్రీనింగ్ కమిటి గాంధీ భవన్‌లో సమావేశమైంది. రాజకీయ పరిస్థితులు ఇతర పార్టీల బలాబలాలు సమీక్ష చేశారు. స్క్రీనింగ్ కమిటీ నాయకులు మురళీధరన్, బాబాసిద్ధికీ జిగ్నేష్‌మేవాని కూడా పాల్గొన్నారు. శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న ఔత్సాహికులకు మార్గదర్శకాలు రూపిందించారు. అనంతరం టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ విలేఖరులకు వివరించారు.స్క్రీనింగ్ కమిటీ సబ్ కమిటీ చైర్మన్‌గా దామోదర రాజనర్సింహా, సభ్యులుగా రోహిత్ చౌదరి, మహేష్‌గౌడ్‌లు వుంటారని తెలిపారు. అభ్యర్థులు ధరఖాస్తు చేసుకొనే విధివిధానాలు సబ్‌కమిటీ రూపొందిస్తుంది. రుసుము కూడా సబ్ కమిటీ నిర్ణయిస్తుంది. 17 విధివిధానాలు పూర్తిగా ప్రకటిస్తామని 18నుంచి 25వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.డిడి రూపంలోరుసుము చెల్లించాలని ఆయన తెలిపారు. దరఖాస్తుచేసుకున్న అందరికి టికెట్టు ఇవ్వలేమని ఆయన తెలిపారు. సర్వే టికెట్టు ఇవ్వడానికి ఒక ప్రామాణికం మాత్రమే కానీ సర్వేలపై పూర్తిగా ఆధారపడి టికెట్టు ఇవ్వరని తెలిపారు, సరైన అభ్యర్థిని పిఇసి, స్క్రీనింగ్ కమిటి ఎంపిక చేసి ఆతరువాత సిఇసికి తరువాత సిడబ్ల్యుసికి నివేదిస్తుంది. సెప్టెంబర్‌లో అభ్యర్థుల ప్రకటన సిడబ్ల్యుసి చేస్తుందని మహేష్ తెలిపారు. సెప్టెంబర్ మొదటి వవారంలో మరోసారి ఎన్నికల కమిటీ సమావేశం వుంటుందని తెలిపారు. టికెట్ కావాల్సిన వారు గాంధీభవన్‌లో అప్లేచేసుకోవాలనికోరారు.

## తన నివాసంపై జాతీయ జెండా ఎగురవేసిన హోంమంత్రి అమిత్‌షా



**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** దేశవ్యాప్తంగా 77వ స్వాతంత్రదినోత్సవ సన్నాహక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న హర్‌ఘర్ తిరంగాలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తన నివాసంలో జాతీయ జెండాను ఎగురవేసారు. దేశంలోప్రతి కుటుంబం కూడా తమతమ నివాసాల్లో జాతీయ జెండాను ఎగుర వేయాలని పిలుపునిచ్చారు. అమిత్‌షా తన సతీమణి సోనాల్‌షాతోకలిసి జెండా ఎగురవేసారు. అంతేకాకుండా హర్‌ఘర్ ప్రచార జాతా వివరాలను ట్విట్టర్‌లో పోస్టుచేసారు. అంతేకాకుండాప్రతి ఒక్కరు తమ నిఆసాల్లో జాతీయ జెండాలను ఎగురవేసి ఆ తాలూకు చిత్రాల సెల్ఫీలను హర్‌ఘర్‌తిరంగా డాట్‌కామ్‌లో అప్‌లోడ్‌చేయాలని పిలుపునిచ్చారు. హర్‌ఘర్ తిరంగాతో దేశం మొత్తం స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తి మేళవిస్తోందని, 15వ తేదీకి ముందే అంటే 13నుంచి 15వరకూ ఈ తిరంగా కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధానిమోడీ ఇచ్చిన పిలుపుమేరకు దేశవ్యాప్తంగా హర్‌ఘర్‌తిరంగా జాతా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ప్రతి కుటుంబం జాతీయ జెండాను ఎగురవేయడంతోపాటు ఇతరులను కూడా ప్రోత్సహించాలని విజ్ఞప్తిచేసారు. ప్రధానిమోడీ అయితే ప్రతి ఒక్కరు తమ వాట్సాప్, ట్విట్టర్ ఇతర సోషల్‌మీడియా ప్రొఫైల్ చిత్రాలను మార్చివేయాలని కోరారు. ప్రధానిమోడీ కూడా తన సోషల్‌మీడియా ఖాతాల్లో జాతీయ జెండాతో ప్రొఫైల్ చిత్రాలను మార్చివేసారు.



స్వాతంత్ర్య వేడుకల్లో ఉగ్రదాడులకు ప్లాన్..

# హై అలర్ట్ జారీ


**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** స్వాతంత్ర్య వేడుకల్లో ఉగ్రదాడులు జరగనున్నాయనే సమాచారం అందడంతో ఢిల్లీలో భద్రతా దళాలు అలర్ట్ అయ్యాయి. రైల్వే స్టేషన్లు, రద్దీగా ఉండే ప్రధాన రహదారులే లక్ష్యంగా దాడి చేయనున్నారని ఇంటెలిజెన్స్ వర్గాలకు సమాచారం అందింది. లష్కరే-ఈ-తోయిబా, జైషే-ఈ-మహ్మద్‌కు చెందిన ఉగ్రవాదులే ఈ దాడులకు ప్లాన్ చేశారని ఇంటెలిజెన్స్ బృందాలు తెలిపాయి. దేశ రాజధానితో పాటు ప్రధాన నగరాల్లో దాడులకు పాల్పడే సూచనలు ఉన్నాయని ఇంటెలిజెన్స్ వర్గాలకు సమాచారం అందించింది. దేశంలో భద్రతా వైఫల్యాన్ని సృష్టించాలని ప్రణాళికలు వేసినట్లు తెలుస్తోంది. దీంతో భద్రతా బలగాలు సెక్యూరిటీని కట్టుదిట్టం చేశాయి. గత ఫిబ్రవరిలోనే ఢిల్లీ పరిసరప్రాంతాల్లోని ప్రధాన ప్రదేశాల్లో ఉగ్రవాదులు జరగనున్నాయని ఇంటెలిజెన్స్ వర్గాలకుసమాచారం వచ్చింది. ఢిల్లీలో ప్రధాన ప్రదేశాల్లో, రద్దీగా ఉండే స్థలాల్లో దాడులు చేపట్టాలని ఎల్ఇటి తన సభ్యులకు సమాచారం పంపించినట్లు ఇంటెలిజెన్స్‌కు తెలిపింది. నేషనల్ ఇన్వెస్టిగేటివ్ ఏజెన్సీ (ఎన్ఐఎ) ప్రధాన కేంద్రంపై దాడి చేసి భద్రతా వైఫల్యాన్ని సృష్టించాలని కుట్ర పన్నినట్లు ఇంటెలిజెన్స్‌వర్గాలకు తెలిసింది. భారత్‌లో ప్రధాన నగరాల్లో దాడులు జరపాలని 2023మేలోనే పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో జైషే-ఈ-మహ్మద్‌కు చెందిన ఓ విడియో విడుదలైంది. పాక్ ఆధారిత ఉగ్రవా దులు, గ్లోబల్ జిహాదీలు స్వాతంత్ర్య వేడుకలే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఇంటెలి జెన్స్ వర్గాలుతెలిపాయి. ఉగ్రదాడుల సమాచారంతో స్వాతంత్ర్య వేడుకలకు భద్రతను కట్టుద్దిటం చేశారు అధికారులు. పెట్రోలింగ్ వ్యవస్థలను పెంచారు. ఢిల్లీలో వాహనాలను తనిఖీ చేస్తున్నారు. వేడుకల్లో భద్రత కోసం దాదాపు 10వే మంది పోలీసులనుమోహరించారు. 1000ఫేస్ రికగ్నిషన్ కెమెరాలను ఉపయోగిస్తున్నారు. ఎర్రకోటపరిసరప్రాంతాల్లో యాంటీడ్రోన్‌సిస్టమ్, సర్వెలెన్స్‌ను పెంచారు. కాగా ఆగస్టు 15న ఎర్రకోటపై ప్రధాని నరేంద్ర మోడీ ఉపన్యాసం ఇస్తారు.

## దేశ విభజన..చరిత్రలోనే చీకటి అధ్యాయం: అమిత్ షా



**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** మత ప్రాతిపదికన దేశ విభజన చరిత్రలోనే చీకటి అధ్యాయమని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఇందుకు దేశం ఎంతో మూల్యం చెల్లించాల్సి వచ్చిందన్న ఆయన, 1947 నాటి భయానక అను భవాలు ఎంతో మందిని ఇంకా వెంటాడుతూనే ఉన్నాయని చెప్పారు. దేశ విభజన సమయంలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పించిన సందర్భంగా అమిత్ షా ఈ విధంగా మాట్లాడారు. -1947లో మతం ప్రాతిపదికన దేశాన్ని విభజించడం చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయం. అప్పటి పరిణామాలవల్ల చెలరేగిన హింసలో లక్షల మందిప్రాణాలు కోల్పోవడంతో పాటు కోట్లమంది నిర్వాసితులుగా మారారు. ఇలాదేశం భారీగా మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. నాటి భయానక అనుభవాలు ఇప్పటికీ వెంటాడుతూనే ఉన్నాయి. విభజన కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారికి 'విభజన గాయాల సంస్మరణ దినం' ఆగస్టు 14 పురస్కరించుకొని నివాళులు అర్పిస్తున్నా' అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. దేశ విభజన సమయంలో ప్రాణాలు కోల్పోయిన వారిని గుర్తుచేసుకునే సందర్భమని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. 1947లో దేశవిభజన తర్వాత పాకిస్థాన్ ప్రత్యేక ముస్లిందేశంగా ఆవిర్భవించింది. ఆ సమయంలో చెలరేగిన అల్లర్లలో లక్షలమంది ప్రాణాలుకోల్పోయారు. నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2021నుంచి ఆగస్టు14నువిభజనగాయాల సంస్మరణదినంగా నిర్వహిస్తున్నారు.

## పంద్రాగస్టుకు శ్రీనగర్‌లో మూడంచెల భద్రతా ఏర్పాట్లు



**శ్రీనగర్, ఆగస్టు 14:** స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జమ్ముకాశ్మీర్‌లోమూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటుచేసారు. కీలక ప్రాంతాల్లో హెలికాప్టర్లుడ్రోన్‌లతో నిఘా ఉంచామని అధికారులు తెలిపారు. గతంలో వలే ఇంటర్నెట్‌ఖసేవలు నిలిపివేయడంలేదని జమ్ముకాశ్మీమర్ స్పెషల్ ఆపరేషన్‌గ్రూప్‌జవాన్లతోపాటు ఇతర బలగాలు భద్రతను చేపడతాయని తెలిపారు. స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు నిర్వహించే లాల్‌చౌక్, బక్షి మైదానం ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లుచేసారు. అలాగేప్రజలకు ఇబ్బంది కలిగేలా రోడ్లను బ్లాక్‌చేయడం, బారికేడ్ల ఏర్పాటు వంటిచర్యలు తీసుకోలేదు. ఎక్కడికక్కడ పోలీసులను మొహరించారు. విస్తృత తనిఖీలనునిర్వహించి అనుమానాస్పద వ్యక్తులను కస్టడీలోకి తీసుకోకతప్పదనిహెచ్చరికలు జారీచేసారు. దేశవ్యాప్తంగా భారీ ఎత్తున స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలునిర్వహించాలని కేంద్రం నిర్ణయించిన నేపథ్యంలో కీలకమైన కాశ్మీర్‌లో భద్రతా చర్యలు మరింతపెంచామని, మూడంచెల భద్రతను కల్పిస్తున్నామని వీటితోపాటు డ్రోన్ హెలికాప్టర్ నిఘా కూడా ఉంటుందనికాశ్మీర్ అదనపు డిజిపి విజయ్‌కుమార్ తెలిపారు. ఎవరికీ ఎలాంటి అసౌకర్యం కలుగకుండాభద్రతను ఏర్పాటుచేసినట్లుచ ఎప్పారు. 2019కి ముందు కాశ్మీర్‌లో స్వాతంత్ర్య వేడుకల నిర్వహణే కష్టంగా ఉండేదని, రోడ్లను బ్లాక్‌చేసి హైసెక్యూరిటీ మధ్య జరిగేవని ఆయన అన్నారు. కీలకప్రాంతాల్లో ఇంటర్నెట్‌సేవలుకూడా నిలిచిపోయేవి. కానీ క్రమంగా అక్కడిపరిస్థితులు మారుతున్నాయి. ఈసారి ఇంటర్నెట్‌సేవల్లో ఎలాంటి అంతరాయం ఉండబోదని ఎడిజిపి స్పష్టంచేసారు. పాఠశాలలు, దుకాణాలు యధావిధిగా తెరుచుకోవచ్చని ఎలాంటి ఆంక్షలు లేవని చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# ఉత్తరాదిని ముంచేస్తున్న వరదలు

హిమాచల్‌లో 35 మంది మృతి

ఎనిమిది జిల్లాల్లో ప్రకృతి బీభత్సం

### ఆలయంపై పడిన కొండచరియలు: 9 మంది మృతి, శిథిలాల కింద మరో 50 మంది!







**సిమ్లా, ఆగస్టు 14:** భారీ వర్షాలతో హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రం అతలాకుతలమవుతోంది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న కుంభవృష్టికి పలు చోట్ల విపత్కర ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటివరకూ వరదలకు 35 మంది చనిపోయారు. వారిలో తొమ్మిదిమంది సిమ్లాలోని దేవుని మందిర శిథిలాలకిందనే చిక్కుకుపోయారు. తాజాగా సిమ్లాలోని ఓ ఆలయంపై కొండచరియలు విరిగిపడి 9 మంది మృతి చెందారు. సోమవారం ఉదయం సమ్మర్ హిల్ ప్రాంతంలోని శివాలయంపై కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ఆలయం కుప్పకూలి పలువురు శిథిలాల కింద చిక్కుకుపోయారు. సావన్ పవిత్ర దినాన ప్రార్థనలకోసం వచ్చిన భక్తులు వరదల్లో చిక్కుకుని మందిర శిథిలాలకింద చిక్కుడని చనిపోయారు. మరోచోట కొండచరియలు విరిగిపవడినసంఘటనలో ఐదుగురుచనిపోయారు. ఫాగ్లి ప్రాంతంలో జరిగిన ఈ ప్రమాదంలో 17మందిని రక్షించినా ఐదుగురుచనిపోయారు. సమాచారమందుకున్న పోలీసులు, ఎస్‌డిఆర్ఎఫ్ సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు 9 మృతదేహాలను వెలికి తీయగా, శిథిలాల కింద మరో 50 మందికిపైనే ఉన్నట్లు తెలిపారు. వారి కోసం గాలిస్తున్నారు. ఉత్తర భారతంలో శ్రావణ సోమవారం కావడంతో ఉదయం నుంచే శివాలయానికి ఎక్కువ సంఖ్యలో భక్తులు వచ్చారు. ప్రమాద సమయంలో ఆలయం వద్ద దాదాపు 50 నుంచి 60 మంది వరకు ఉండొచ్చని అధికారులు చెబుతున్నారు. ఆలయం కూలిన ఘటనలపై రాష్ట్ర ముఖ్యమంత్రి సఖ్వీందర్ సింగ్ సుఖు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. శిథిలాలను తొలగించి ప్రజలను రక్షించేందుకు స్థానిక యంత్రాంగం తీవ్రంగా శ్రమిస్తోందని తెలిపారు. ఘటనాస్థలాన్ని సిఎం పరిశీలించనున్నారు. హిమాచల్‌లో 24 గంటల వ్యవధిలోనే 16 మంది ప్రాణాలు కోల్పోవగడం విచారకరం. ఆదివారం సోలన్ జిల్లాలోని జాదోన్ గ్రామంలో కురిసిన కుంభవృష్టికి ఏడుగురు ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. గడచిన 24 గంటల్లో సిమ్లాలో 131.6 మి.మీల వర్షాపాతం నమోదైంది. మంగళవారం కూడా అతిభారీ వర్షం కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. దీంతో అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం సోమవారం స్కూళ్లకు సెలవు ప్రకటించింది. భారీ వర్షాలు, కొండచరియల కారణంగా దాదాపు 750 రోడ్లపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. కులు, కిన్నౌర్ జిల్లాల్లోను, లహౌల్,స్పిటి జిల్లాల్లోకూడా ఇప్పటికే యెల్లో హెచ్చరికలు జారీచేసారు. సోలన్‌జిల్లాలోని జాదోన్‌గ్రామంలో ఏడుగురు కుటుంబసభ్యులు కుంభవృష్టికి చనిపోయినట్లు తేలింది. ఈ వరదల్లో రెండు ఇళ్లు కొట్టుకునిపోయాయి. మండిజిల్లాలో ఏడుగురుసభ్యులున్న కుటుంబం చనిపోయింది. ముఖ్యమంత్రి సుఖ్‌వీందర్‌సింగ్ సుఖు వరదపీడితప్రాంతాల్లోపర్యటించారు. రాజధాని సిమ్లాలోనే మందిరం వరదలకు చిక్కుకుని పోవడంపై సర్వత్రా ఆశ్చర్యం వ్యక్తం అవుతోంది. ఈ వరదలకే ఆ మందిరం కూలి శిథిలాలకింద అనేకమంది భక్తులు చిక్కుకుపోయారు. హమీర్‌పూర్, కాంగ్రా జిల్లాల్లోకూడా ఇదేపరిస్థితి నెలకొంది.

### భారీ వర్షాలతో పేకమేడలా కూలిన డిఫెన్స్ కాలేజీ

**డెహ్రాడూన్:** భారీ వర్షాల కారణంగా ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్ డిఫెన్స్ కాలేజీ భవనం పేకమేడలా కూలిపోయింది. మాల్‌దేవతా జిల్లాలో గల గఢ్వాల్ హిమాలయాల సమీపంలో నడి ఒడ్డున ఈ కాలేజీ ఉంది. వర్షాల కారణంగా నది ఉద్ధృతంగా ప్రవహించడంతో సోమవారం ఉదయం ఈ భవనం ఒక్కసారిగా కూలి నదిలో పడిపోయింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌అవుతున్నాయి. అయితే ప్రమాద సమయంలో ఈ భవనంలో ఎవరూ లేకపోవడంతో పెను విషాదం తప్పింది. ఈ కాలేజీ వెబ్‌సైట్ ప్రకారం, ఐఐటి, టెక్నికల్ కోర్సులతో పాటు నేషనల్ డిఫెన్స్ అకాడమీ, డిఫెన్స్ సర్వీసెస్ పరీక్షలకు ఇక్కడ విద్యార్థులకు శిక్షణ ఇస్తారు. అయితే భారీ వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించడంతో ఈ కాలేజీలో ప్రస్తుతం విద్యార్థులెవరూ లేరు. ఉత్తరాఖండ్‌లో గత కొద్ది రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వచ్చే 24 గంటల్లోనూ అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. రాష్ట్రంలోనిఆరుజిల్లాలకు రెడ్‌అలర్ట్ ప్రకటించారు.

### ఉత్తరాఖండ్‌ను అతలాకుతలంచేసిన వరద

ఉత్తరాఖండ్‌ను మరోసారి భారీ వర్షాలు, వరదలు కుదిపేసాయి. గడచిన కొన్ని రోజులుగా అక్కడ కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తం అయింది. భారీ వర్షాలకు ప్రధాననదులు పొంగిప్రవహిస్తున్నాయి. మొత్తం ఎనిమిది జిల్లాల్లో వరద భీభత్సం ఉధృతంగా ఉంది. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల కారణంగానే చాంధామ్ యాత్రనునిలిపివేసారు. యాత్రపొడవునా కొండ చరియలు విరిగిపడటంతో యాత్ర అనివార్యంగా నిలిపివేసారు. డెహ్రాడూన్, నైనిటాల్‌సహా ఆరుజిల్లాలకు వాతావరణశాఖ రెడ్ అలర్ట్ జారీచేసింది. వర్షాల కారణంగా ఉత్తరాఖండ్ తీవ్రంగాప్రభావితమవుతోంది. ఈ సీజన్‌లో ఇప్పటివరకూ 60 మంది మరణించగా 17 మంది గల్లంతయ్యారు. మరోవైపు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో సీఎం పుష్కరసింగ్‌ధామి జిల్లా మేజిస్ట్రేట్‌లతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. డెహ్రాడూన్, పౌరి, టెహ్రీ, నైనిటాల్, చంపావత్; ఉదంసింగ్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఉరుములు మెరుపులతోకూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరికలతో అధికార యంత్రాం గం అప్రమత్తం అయింది. ఈనేపథ్యంలోనే ఆగస్టు 14,15 తేదీల్లో చార్‌ధామ్ యాత్రనునిలిపివేస్తూ అధికారులునిర్ణయిం చారు. మరోవైపు కొన్ని చోట్ల కొండ చరియలు విరిగిపడటంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు లోనయ్యారు. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో బద్రీనాద్, కేదార్‌నాథ్,గంగోత్రి వంటి పవిత్ర పుణ్యక్షేత్రాలకు వెళ్లే జాతీయ రహదారులన్నీ స్తంభించిపోయాయి. రుద్రప్రయాగ్, దేవ్‌ప్రయాగ్ శ్రీనగర్‌లలో గంగా, మందాకిని అలక్‌నంద నదులు ప్రమాదకరస్థాయిని దాటిప్రవహిస్తుండగా కొన్ని చోట్ల కొండచరియలు విరిగిపడి జాతీయరహదారులు మూసివేయాల్సి వచ్చింది. రాష్ట్రంలోప్రవహించే గంగానది, అలకనంద,ఉపనదులు పిందార్, మందాకిని, బర్హి నదులన్నీ కూడా ప్రమాదకరస్థాయికి చేరుకున్నాయి. మొత్తం 12నదులపై నెలకొన్న పరిస్థితులు దేవభూమిని అతలాకుతలంచేస్తున్నాయి. చమోలి, రుద్రప్రయాగ జిల్లాల్లో అయితే ఈ వరదల తాకిడి ఎక్కువగా కనిపిస్తోంది.

### అస్సోం వరదల్లో నిరాశ్రయులు 75 వేలు: కేంద్రానికి ఎస్‌డిఆర్‌ఎఫ్ నివేదిక

**గువాహతి:** అస్సాంలోని వరదల తాకిడికి 75 వేలమంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. అస్సాం ఉపప్రదవ నివారణ కమిటీ నివేదిక ప్రకారంచూస్తే శివసాగర్ జిల్లాలో భారీ ఎత్తున నష్టాలను కలిగించిందని తేలింది. అస్సాంలో వరదల కారణంగా ఇప్పటిక 12 మంది చనిపోయారు. మొత్తంఎనిమిది జిల్లాలపరిధిలో ప్రజలు ఈ వరదలకు అతలాకుతలం అయ్యారు. ఇప్పటివరకూ 75,209 మంది నిరాశ్రయులుకాగా 1515 మంది ఇప్పటికీ పునరావాస శిబిరాల్లోనే ఉన్నారని తెలుస్తోంది. ప్రభుత్వం 52 కిపైగా సహాయకేంద్రాలను ఏర్పాటు చేసింది. బ్రహ్మపుత్రా నది ప్రమాదకరస్థాయిని మించి ప్రవహిస్తోంది. ధుబ్రి, నేమాటిఘాట్‌లలో ప్రమాదకర స్థాయిలో నీటిమట్టం ఉంది. దిశాంగ్ నది కూడా నంగ్లమురాఘాట్, ఢికోవు ప్రాంతాల్లోప్రమా దస్థాయిని మించింది. శివసాగర్‌జిల్లాలో ఏటిగట్టు మొ త్తం దెబ్బతిన్నాయి, వరద తాకిడికి కోతకు గురయ్యాయి. కామరూప్,కోక్రజార్, నాలబరి జిల్లాల్లో మరింత కోతకు గురయ్యాయి. ప్రత్యేకించి శివసాగర్‌జిల్లాలోనే వరదలకు 12 మందిచనిపోయారు.

ధేమాజి ప్రాంతం భారీగా దెబ్బతినడంతో 46,754 మంది ఈ వరద ప్రభావానికి లోనయినట్లు తేలింది. ఆ తర్వాత శివసాగర్‌లో 22, 650మంది వరదలకు నిరాశ్రయులయినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

# 'పవార్‌జోడీ' భేటీపై ఎంవిఎలో అసంతృప్తి

**ముంబయి, ఆగస్టు 14:** విపక్షాల మహాకూటమి ఇండియా తన మూడో సమావేశాన్ని ముంబయిలో నిర్వహించేందుకు సన్నాహాలుచేస్తున్న తరుణంలో మిత్రపక్షాల్లో సమస్యలు మొదలయ్యాయి. మహారాష్ట్రలోనే ఇటీవలి కాలంలో చోటుచేసుకున్న అజిత్‌పవార్ తిరుగుబాటు ఇందుకు నిదర్శనం అని చెప్పాలి. ఉద్ధవ్‌థాకరే వర్గం శివసేన మహారాష్ట్రలోని ఎంవిఎ మిత్రపక్షంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అయితే శరద్‌పవార్ తన అన్న కొడుకు రెబెల్‌నేత అజిత్‌పవార్‌తో భేటీకావడం పట్ల ఏమాత్రం సంతృప్తిగాలేదు. అయితేపవార్‌మాత్రం బిజెపితో కలిసి వెళ్లేదిలేదని స్పష్టంచేసినా బిజెపితో చేతులు కలిపిన అజిత్‌పవార్‌తో రహస్యభేటీ కావడంపై శివసేన అసంతృప్తితో ఉంది. అజిత్‌పవార్ తన అన్న కొడుకు అని కలవడంలో తప్పేముందని పవార్ స్పష్టంచేయడాన్ని శివసేన ఎంపి సంజయ్‌రౌత్ సమర్థించారు. కలవడంలో తప్పేమీలేదన్నారు. శదర్‌పవార్ మాటలను బట్టిచూస్తుంటే అజిత్‌పవార్ అయన అన్న కొడుకు అని చెపుతున్నారు. కాబట్టి ఆయన కలవచ్చు. అయితే వారి అనుయాయులు ఎందుకు వీధుల్లో కొట్టుకుంటున్నారని రౌత్‌ప్రశ్నించారు. మహారాష్ట్ర రాజకీయాల్లో భీష్మపితామహుడు వంటి వాడు శరద్‌పవార్ అని చెపుతూనే ప్రజల మనస్సుల్లో ఎలాంటి సందేహాలు కలుగకుండా చూసుకోగలరని ఆయన అన్నారు. పవార్ అజిత్‌ల భేటీపై తాను మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానాపాటోల్‌తో కూడా మాట్లాడానని సంజయ్‌రౌత్ అన్నారు. అంతేకాకుండా శివసేన పత్రిక సామ్నాలో అజిత్‌పవార్ తరచూ శరద్‌పవార్‌ను కలవడం ఆశ్చర్యంగా ఉందని, దీన్ని పవార్‌కూడా ఖండించకపోవడం విస్తుపోయే అంశమని ప్రస్తావించారు. అయితే తాను అజిత్‌పవార్‌తో కలిసిన వైనం కేవలం కుటుంబపరమైన విషయాలకోసమేనని శిబిరం మారే ఆలోచన తనకు లేదని అన్నారు.



అజిత్‌పవార్‌తోకలిసిన తర్వాత ఎన్సీపీ జాతీయ అధ్యక్షహోదాలో తాను స్పష్టంచేస్తున్నానని, బిజెపి ఎన్సీపీ రాజకీయ విధానాలకు ఎక్కడా సరిపోదని అందువల్ల తాము ఆ పార్టీకి మద్దతిచ్చే ప్రసక్తేలేదని స్పష్టంచేసారు. కొందరు శ్రయోభిలాషులు ప్రయత్నాలుచేసారని అయితే తనకు సుతరాము ఇష్టంలేదన్నారు. తర్వాత రహస్యభేటీపైనా పెదవి విప్పిన పవార్ అజిత్ తన అన్నకొడుకు ఆతడు నన్ను కలిస్తే నేను ఆతడితో మాట్లాడితే తప్పేమిటని ప్రశ్నించారు. ఒక కుటుంబంలో పెద్దగా ఉన్న ఒకవ్యక్తి మరొక కుటుంబ సభ్యుడిని కలవడంలో తప్పేమీలేదని, అజిత్‌పవార్ తనను కలిసేందుకు రావడంలో ఎలాంటి తప్పులేదన్నారు. మొత్తంగాచూస్తే అజిత్,శరద్‌పవార్ లభేటీపై ఎంవిఎలోని కూటమి సభ్యులకు సుతరాము ఇష్టంలేదు. పైగా ఈ కలయికపై సందేహాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.



## చైనా చేతికి సరికొత్త లేజర్: శాస్త్రవేత్తల ప్రకటన!

**చైనా, ఆగస్టు 14:** పొరుగు దేశమైన చైనా చేతికి సరికొత్త లేజర్ ఆయుధం వచ్చింది. ఈ విషయాన్ని అక్కడి శాస్త్రవేత్తలు వెల్లడించారని 'సౌత్‌చైనా మార్నింగ్ పోస్టు' పేర్కొంది. తమ వద్ద ఉన్న లేజర్ నిర్విరామంగా ఎంత దూరమైనా ప్రయాణిస్తుందని, ఇది యుద్ధాల తీరుతెన్నులను పూర్తిగా మార్చేస్తుందని వారు చెబుతున్నారు. చైనాలోని చెంగ్షాలోని నేషనల్ డిఫెన్స్ టెక్నాలజీ' శాస్త్రవేత్తలు దేశీయంగా ఓ ప్రత్యేక కూలింగ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసినట్లు ప్రకటించారు. ఈ కూలింగ్ సిస్టమ్ హైఎనర్జీ లేజర్‌కు వేడెక్కకుండానే శక్తిని అందిస్తుందని పేర్కొంది. అంటే ఆయుధాలు తమ లేజర్ కిరణాలను వాటికి అవసరమైనంత దూరం ప్రసరింపచేయవచ్చని తెలిపింది. యుద్ధ రంగంలో హైఎనర్జీ లేజర్లను వాడుతున్న సమయంలో అనవసరమైన వేడిని సృష్టించకుండా తమ వ్యవస్థ అడ్డుకొంటుందని వెల్లడించింది.ఇది హైఎనర్జీ లేజర్ వ్యవస్థల్లో ఓ విప్లవాత్మక పరిణామం అని నేషనల్ డిఫెన్స్ టెక్నాలజీ శాస్త్రవేత్త యువాన్ షెంగ్ఫా పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఆగస్టు 4వ తేదీనో ఆక్టా ఆప్టిక్ సినికా' అనే చైనా జర్నల్‌లో ఓ పరిశోధనా పత్రాన్ని ప్రచురించారు. వాస్తవానికి లేజర్ ఆయుధాలు వినియోగించే సమయంలో పుట్టుకొచ్చే ఉష్ణం పెద్ద సమస్య. ఇది పలు సాంకేతిక సమస్యలకు కూడా కారణమవుతోంది. ఇప్పటికే అమెరికా హైగ్రేడ్ లేజర్ వ్యవస్థ నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తోంది. వీటిల్లో నేవీ అడ్వాన్స్‌డ్ కెమికల్ లేజర్, మిడిల్ ఇన్‌ఫ్రారెడ్ అడ్వాన్స్‌డ్ కెమికల్ లేజర్, టాక్టికల్ హై ఎనర్జీ లేజర్, స్పేనస్ బేస్డ్ లేజర్ వంటివి ఉన్నాయి. వీటిల్లో కొన్నింటిని క్షేత్రస్థాయిలో అమెరికా పరీక్షించింది. వీటిని హైపర్‌సానిక్ క్షిపణులను ధ్వంసం చేయడానికి కూడా వినియోగించాలనే ఆలోచనలో ఉంది. కానీ ఈ లెజెర్ల రేంజి కేవలం కొన్ని కిలోమీటర్లు మాత్రమే. కానీ తాజాగా చైనా కనుగొన్న టెక్నాలజీ లేజర్ విధ్వంసక శక్తిని మరింత పెంచనుంది.

# వైవాహిక జీవితంపై ప్రశ్నలపట్ల స్మృతి ఇరాని ఫైర్!



**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** స్నేహితురాలిభర్తను వివాహమాడారని ఒక వ్యక్తి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి స్మృతి ఇరాని ఫైర్ అయ్యారు. ఆస్క్‌మీ ఎనీథింగ్‌అనే కార్యక్రమంలో భాగంగా అభిమానులు ఆమెను పలు ప్రశ్నలు వేసారు. తనభర్త జుబిన్ ఇరానిని వివాహమాడిన అంశాన్ని జుబిన్ ఇరానీ మాజీ భార్య మోనా గురించి కూడా ఆమె స్పందించారు. సామాజిక మాధ్యమాల వేదికగా తరచు ఈ ప్రశ్నలు తనకు ఎదురవుతుంటాయని కేంద్ర మంత్రి స్మృతి చెప్పారు. ఈసారి మాత్రం జుబిన్ ఇరాని, మోనాగురించి మాత్రం స్పష్టంగామాట్లాడారు. మోనాతో తనకు ఉన్న సంబంధాన్ని కూడా వివరించారు. మోనా ఇరానీ తన చిన్ననాటి స్నేహితురాలు కాదని ప్రజలకు వివరించారు. తనకంటే మోనా 13 ఏళ్లు పెద్దదని చెపుతూ ఇన్‌స్టాలో పోస్టు చేసారు. మోనా కుటుంబానికి రాజకీయ నేపథ్యం లేదని, ఆమెను ఇందు లోకి లాగొద్దని, నాతోనే పోరాడాలని నాతోనే వాదించాలని, నాగౌరవ మర్యా దలపైనే మాట్లాడాలని కానీ ఒక అమాయక మహిళను ఇందులోకి లాగవద్దని రాజకీయంగా ఏమీ సంబంధంలోని మోనాతో పోరాటం వద్దని ఆమె గౌరవానికి భంగం వాటి ల్లవద్దని కేంద్రమంత్రి స్మృతి ఇరానీ చెప్పారు. స్మృతి ఇరాని జుబిన్ ఇరానీని 2001లో పెళ్లి చేసుకున్నారు. వారికి ఒక కుమారుడు జోర్ కూడా ఉన్నాడు. కూతురు జోయిష్ ఉంది. జుబిన్ ఇరానికి మోనాతో ముందే వివాహం అయింది. షానెల్లే అనే పేరున్న కూతురు కూడా ఉంది. ఆస్క్‌మి ఎనీథింగ్ కార్యక్రమంలో ఆమె రీల్‌లైఫ్ పైనా స్పందించారు. రీల్‌లైఫ్ వదిలేసేనాటికి చాలా అద్భుతంగా అనిపించిందని, ఎప్పటికీ అలాగే ఉంటుందని చెప్ప లేమన్నారు. కాలం ప్రతి ఒక్కరికీ ఏదో ఒకటి నేర్పిస్తుందని దాటవేసారు.

## వారణాసిలో ప్రియాంక పోటీచేస్తే ఖచ్చితంగా గెలుపు

### శివసేన థాకరే వర్గం నేత సంజయ్‌రౌత్



**ముంబయి, ఆగస్టు 14:** వచ్చే ఏడాదిజరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వారణాసి నుంచి పోటీచేస్తే భారీ మెజార్టీతో గెలుస్తారని శివసేన థాకరేవర్గం నేత సంజయ్‌రౌత్ ప్రకటించారు. ప్రధాని మోడీ ప్రాతినిధ్యం వహిస్తున్న వార ణాసినుంచి వచ్చేఎన్నికల్లో పోటీచేస్తే ప్రియాంకఖచ్చితంగా గెలుస్తారని అన్నారు. వారణాసి ప్రజలు ప్రియాంకగాంధీ రావాలని కోరుకుంటున్నారని, మోడీపై ఆమె పోటీచేసిన పక్షంలో తప్పక గెలుస్తారన్నారు. యుపిలోని రాయ్‌బరేలి, వాం ణాసి, అమేథినియోజకవర్గాలు ఈసారి బిజెపికి గట్టిపోటీ ఇస్తాయని అన్నారు. పవార్ జోడీభేటీపై సంజయ్‌రౌత్ మాట్లాడుతూ పాకిస్థాన్ ప్రధాన మంత్రి నవాజ్‌షరీఫ్, ప్రధాని నరేంద్రమోడీలు కలుసుకోగా లేనిది పవార్ జోడీ కలుసు కుంటే తప్పేముంటుందని ఛలోక్తులు వేసారు. తనకు తెలిసినంతవరకూ శరద్ పవార్ ముంబయిలోజరిగే ఇండియా కూటమి సమావేశానికి అజిత్‌పవార్‌ను ఆహ్వానించి ఉంటారన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఇద్దరు డిప్యూటి సిఎంలు కూడా సంతోషంగా లేరని అన్నారు. రాజకీయాల్లో ఏదైనా చోటుచేసుకోవచ్చని, అజిత్‌పవార్, దేవేంద్ర ఫడ్నవిస్ మహారాష్ట్ర ప్రజలు కూడా ప్రస్తుత ప్రభుత్వం పట్ల సంతోషంగాను, సంతృప్తిగా లేరని సంజయ్‌రౌత్ పేర్కొన్నారు.

## ఇండోపాక్ సరిహద్దుల్లో దుండగుడి హతం



**పఠాన్‌కోట్(పంజాబ్), ఆగస్టు 14:** పాకిస్థాన్‌వైపు నుంచి భారత్‌లోకి చొరబడేం దుకు విఫలయత్నంచేసిన మిలిటెంట్‌ను సరిహద్దుభద్రతా దళం మట్టుబెట్టింది. భద్రతా బలగాలు ముందు హెచ్చరికలు జారీ చేసినా పట్టించుకోకపోవడంతో కాల్పులు జరిపారు. పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌జిల్లాలో ఉన్న పాక్ సరిహద్దు వెంబడి ఈసంఘటన చోటుచేసుకుంది. రాత్రి 12.30 గంటలప్రాంతంలో బిఎస్ఎఫ్ జవాన్లు వాస్తవాధీనరేఖవద్ద అనుమానాస్పద కదలికలున్నట్లు గుర్తించి అప్రమత్తంఅయ్యారు. జిల్లాలోని సరిహద్దుగ్రామం సింబల్‌సాకోల్‌గ్రామం వెంబడి ఉన్న సరిహద్దుల్లో గస్తీని మరింతపెంచారు. ముందు భద్రతా బలగాలు చొరబాటుదారుడికి హెచ్చరికలు జారీచేసాయని, అయినా అతడు దుస్సాహసం చేయడంతో బిఎస్ఎఫ్ దళాలు కాల్పులుజరిపాయని ఆర్మీ ఉన్నతాధికారులు తెలిపారు. దీనితో కాల్పుల్లో సంఘటన ప్రాంతంలోనే ఈ దుండగుడు చనిపో యాడని కాగా ఈతడు సరిహద్దు కంచెను దాటుకుని వచ్చేందుకు విఫల యత్నం చేసినట్లు బిఎస్ఎఫ్ ప్రకటన విడుదలచేసింది. ఈనెల 11వ తేదీ కూడా బిఎస్ఎఫ్ దళాలు ఒక పాకిస్థానీ చొరబాటుదారుడిని అంతర్జాతీయ రేఖవద్ద మట్టుపెట్టారు. ఈ సంఘటన తరన్‌తరన్ జిల్లాలో జరిగింది.

## మాజీ మంత్రి సెంథిల్‌బాలాజీ సోదరుడిని అరెస్టు చేయలేదు : ఇడి

**చెన్నై, ఆగస్టు 14:** జైలుశిక్షకు గురైన తమిళనాడు మంత్రి వి.సెంథిల్‌బాలాజీ సోదరుడు ఆర్‌బి అశోక్‌కుమార్‌ను అదుపులోకి తీసుకోవడంగానీ, అరెస్టుగానీ చేయలేదని సోమవారం డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్సుమెంట్ (ఇడి) స్పష్టం చేసింది. అశోక్‌కుమార్ తమ అదుపులో ఉన్నారన్నది మీడియాలో వచ్చిన కథనాలు అసత్యాలని ఇడి ఒకప్రకటనలో పేర్కొన్నది. ఇడి దర్యాప్తులో భాగంగా అశోక్ కుమార్‌కు నాలుగుసార్లు జూన్ 16, 21, 29, జూలై 15 తేదీల్లో సమన్లు జారీ చేసినట్లు ఇడి మాజీ మంత్రి సెంథిల్‌బాలాజీకి ఇడి తెలిపింది. అయితే ఏవేవో అసందర్భపు సాకులు చెబుతూ అశోక్‌కుమార్ ఇడి ఎదుట హాజరయ్యేందుకు నిరాకరించారని తెలిపింది. అదేవిధంగా అశోక్‌కుమార్ భార్య నిర్మల, అత్త పి. లక్ష్మి కూడా తాము పంపిన సమన్లకు వ్యక్తిగతంగా స్పందించలేదన్నారు. ఈ ముగ్గురు అశోక్‌కుమార్, నిర్మల, పి.లక్ష్మి అక్రమ సంపాదనలో, దాన్ని దాచి పెట్టడంతో కీలక పాత్రపోషించినట్లు తాము సేకరించిన సాక్ష్యాల ద్వారా తేట తెల్లమైందని ఇడి పేర్కొన్నది.

## మువ్వన్నెల జెండా



మన భారత జాతీయ జెండా
పింగళి వెంకయ్య తెలుగు బిడ్డ
ఆయన హస్తములచే పురుడు
పోసుకున్న మువ్వన్నెల జెండా !
ఆ త్రివర్ణ పతాకమే ఈ జెండా
బ్రిటీష్ గుండెల్లో గుచ్చిన జెండా
త్యాగధనుల పోరాటమై గుర్తుండ
విను వీధుల్లో ఎగురుచుండ !
ప్రతి భారతీయుని కనుల నిండ
స్వాతంత్రోత్సవాలు జరుగుతుండ
నా జెండా చూస్తే శత్రువుకు దడ !
నా జెండాను చూస్తే ఉండలేను
చెయ్యెత్తి గౌరవించకుండ !
మన జవానులే జాతీయ
జెండాను రక్షించుచుండ
భారతావనికి ఈ జెండా అండ !!

- బోనగిరి పాండురంగ

**చెలి చిట్కా**



కొన్ని చుక్కల వెనిగర్‌ను పొడివస్త్రం పై తీసుకొని ముఖం, మెడ, చేతులకు రుద్దండి దుమ్ము, ధూళి తొలగి చర్మం మృదువుగా మారుతుంది.

బ్రిటిష్ వారిపై తొలి స్వాతంత్ర్య సమరం 1857లో జరిగింది. ఆ తిరుగుబాటుకు ఝాన్సీ లక్ష్మీబాయి నాయకత్వం వహించారు. లక్ష్మీబాయి అసలు పేరు మనూబాయి. మరాఠా ప్రాంతంలో పుట్టి సంస్థానానికి రాణి అయింది. మనూబాయికి ధైర్యసహసాలు మెండుగా ఉండేవి. మగపిల్లలతో సమానంగా గుర్రపు స్వారీ, కత్తి యుద్ధం వంటి యుద్ధవిద్యలన్నింటినీ నేర్చుకుంది. 'ఝాన్సీ' సంస్థానాధీశుడు గంగాధరరావుకి ఆమె గుణగణాలు నచ్చి పెళ్లి చేసుకున్నాడు. ఆ

## ప్రథమ స్వాతంత్ర్య పోరాట మహిళ



విధంగా ఆమెకు రాజయోగం పట్టింది. ఆమెకు పుట్టిన కొడుకు బాల్యంలోనే మరణించడం, ఆ దిగులుతో భర్త మరణించడం జరిగింది. వారసులు లేని రాజ్యాలను తమ పాలన కిందికి తెచ్చుకునే చట్టం చేసిన బ్రిటిష్‌వారు 'ఝాన్సీ' రాజ్యం తమ వశం చేయమని ఉత్తర్వులు ఇవ్వడంతో ఝన్సీ లక్ష్మీబాయి తిరుగుబాటు చేసింది. అప్పటికే బ్రిటిష్ పాలకుల దగ్గర పని చేస్తున్న సైనికులలో అలజడి మొదలైంది. బ్రిటిష్ వారిదగ్గర బానిసలుగా బ్రతకటం కన్నా తిరగబడి స్వేచ్ఛావాయువులుగా మరణించడం మంచిదని తిరుగుబాటు చేశారు. తన సంస్థానంలో వున్న బ్రిటిష్ అధికారులను లక్ష్మీబాయి ఏరివేసింది. దీనితో రెచ్చిపోయిన బ్రిటిష్ వారు ఝాన్సీ లక్ష్మీబాయి మీదకు దాడికి దిగారు. స్థానిక రాజులందరినీ కలుపుకొని పోరాటానికి సిద్ధపడింది లక్ష్మీబాయి. తన సంస్థానాన్ని నిలబెట్టుకొన్న లక్ష్మీబాయి నాలుగేళ్ళు పరిపాలించింది. ఆ నాలుగేళ్లలో ఆమె సాధించిన కీర్తి అజరామరమైంది. సాహసంలో ఆమెకు తిరుగులేదు. భారత స్వాతంత్ర్య పోరాటినికి ఆమె వేసిన బీజం చాలా బలమైనదిగా చెప్పవచ్చు.

- కాయల నాగేంద్ర,

## త్యాగధనులు అందరికి వందనాలు



**ఆగష్టు పదహేయిదు ఓ పండుగ. ఆగష్టు నెల వస్తోందంటే అందరికీ సంబరమే. 15వ తేదీ ఎప్పుడెప్పుడా అని ఎదురుస్తుంటారు. ఆ రోజు యావత్ దేశం అంతా కుల, మత, వర్గ విచక్షణ లేకుండా సమిష్టిగా అందరూ జరుపుకునే పండుగ. నిజంగా అన్ని చోట్ల పండుగ వాతావరణమే ఉంటుంది. విద్యాసంస్థలలో పిల్లల నాటికలు, ఏకాపాత్రాభినయాలు ఊరుతలూగిస్తాయి. దేశ భక్తి నర, నరానా జీర్ణించుకుని పోయి పిల్లలు చేసే అభినయం చూసి చప్పట్లు చరిచేవారు కోకోల్లలు.**

ఆ చప్పట్ల వెనుక వారి కృషి ఎనలేనిది. ముఖ్యంగా పిల్లలు ఓ గాంధీ, ఓ అల్లూరి, ఓ నేతాజీ, ఓ సర్దార్ పటేల్, ఓ భగత్‌సింగ్ మొదలగు వారిని అనుకరిస్తూ చేసే అభినయం ప్రశంసనీయం, ప్రతి చోట ఇవే వేడుకలు, దేశభక్తి పాటలు ఆ కొద్ది సేపే. ఇంకా వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో మొక్కుబడిగా జెండా ఎగురవేయడం పరిపాటే. మరికొన్ని చోట్ల స్థలాలు లేక, కార్యక్రమం జరుపుకోవడానికి చాలినంత 'జాగా' లేక ఏదో జెండా ఎగుర వేశామని చేతులు దులుపుకుంటు న్నారు. గాలికి జెండారెప రెప లాడుతూ ఉంటే దాని వెనుక ఎందరో మహనీయులు త్యాగం ఉంది. ఈనాడు మనం స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటున్నామంటే అది వారు ప్రసాదించినదే. దాదాపు రెండు వందల సంవత్సరాల కాలం భారత్‌ను ఏలి సంపద అంతా హరించి వేసి, మన భారతీయులను నీచాతినీచంగా చూసి తమ పబ్బం గడుపుకున్నారు తెల్లదొరలు. ఆ తెల్ల దొరల దగ్గర పని చేస్తున్న కొందరు మన భారతీయులు వారికీ తందనా పాడారు. అదే మన వాళ్ళకు నచ్చనిది. వారి డబ్బులకు అమ్ముడు పోయి ఆత్మాభిమానం చంపుకున్నారు. కొందరు ఇది చూసి సహించలేక ఎదురు తిరిగారు. బ్రిటిష్ వారి గర్వం, అహంకారం పోవాలి అని మనవాళ్ళు నినదించారు. ఆ రోజుల్లో భారతీయులు సమిష్టి కృషి చేసి తెల్లదొరలపై పోరాడారు. బ్రిటిష్ వారి దౌర్జన్యం మితి మీరి పోవడం, ఈ దిశలో సామాన్య ప్రజల చైతన్యం కావడం, వారిని ఎదురించడం జరిగింది. ప్రతి భారతీయుడు మొక్కవోని ధైర్యంతో తెల్లదొరలను ఎదురించారు. భారతీయులు సమైక్యత చూసి బెంబేలెత్తిన బ్రిటిస్‌వారు మనలో మనకే పొట్టాటలు పెట్టడం చేశారు. అయితే విజ్ఞాత కలిగిన భారతీయులు బ్రిటీష్ వారి ఎత్తుగడలను చిత్తుచేసి ధైర్యంతో పోరాడారు. బ్రిటీష్ వారి కపటం చూసి సామాన్యులు సైతం పోరు సలిపారు. వారి కుయుక్తులు, వారి చేష్టలు భారతీయులను పలు ఇబ్బందుల పాలు చేశారు. మహిళలకు సైతం లైంగికంగా వేదించి వారి మాన, ప్రాణాలు తీసిన ముష్కరులు ఉన్నారు. ఇటువంటి వారిని ఎదురించిన ఓ హంపన్న ధైర్యం, తెగువ ఈ నాటికీ చెరిగిపోనిది. బ్రిటీష్ వారు మహిళలను వెంబడిస్తుంటే ఓ సామాన్య భారత పౌరుడు హంపన్న చూసి వారి మాన, ప్రాణాలు. కాపాడి అమరుడయ్యాడు. ఇటువంటి ఘట్టాలు ఎన్నో, ఎన్నెన్నో భారత సంగ్రామంలో చోటు చేసుకున్నాయి. సిద్ధాంతాల పరంగా చూసుకుంటే అందరూ దేశ స్వాతంత్రం కొరకు పోరాడిన వారే, వారు అనుసరించిన మార్గాలే వేరు. అందులో మహాత్మాగాంధీ అనుసరించిన విధానాలు సామాన్యులను ఆకర్షించాయి. గాంధీ ప్రజల హృదయాలలో చొచ్చుకుపోయాడు. ప్రజలలో మమేకం అయ్యాడు. చాలా వరకు దేశమంతా తిరిగాడు. ఆయన అడుగులో అడుగువేసిన ఎందరో మహనీయులు ఉన్నారు. గాంధీ గారు. వస్తున్నారు అంటే చిన్న పిల్లల సందడి అంతా ఇంతా కాదు. వాళ్లలో ఎక్కడలేని ఉత్సాహం వచ్చేది. 'బోలో భారత మాతాకీ జై' అని మూకుమ్మడిగా నినాదాలు చేసివారు. వారి దేశభక్తి, దేశం కోసం వారి ఆసక్తి చూసి ముచ్చట పడిపోయేవారు గాంధీ. గాంధీగారి సిద్ధాంతాలలో



ఎక్కువగా ప్రజలను ఆకర్శించినది 'క్విట్ ఇండియా' క్విట్ అంటూ సాగిన ఆ పోరు బ్రిటీష్ వారిని గడ గడ లాడించింది. మహాత్మాగాంధీ 'డు ఆర్ డై' అనే పిలుపు నిచ్చాడు. ఆ పిలుపు ప్రజలలో బాగా నానింది. దేశం మొత్తం గాంధీ గారి వెంట నడిచింది. ఆ చైతన్యం, ఉవ్వేత్తున ఎగసిన కెరటాల వలే వస్తున్న ప్రజా వాహిని చూసి బ్రిటీష్ సైన్యం బిత్తరపోయింది. భారతీయుల అసమాన పోరాటం ముందు బ్రిటీష్ ప్రభుత్వం తల వంచింది. ఉద్యమ కారులు రెట్టించిన ఉత్సాహంతో పోరాడారు. ఆ ఉదృత పోరు చూసి బెంబేలెత్తిన బ్రిటీష్ వారు మన దేశం వీడక తప్పలేదు. ఇలా ఎందరో, ఎన్నో పోరాటాలు, ఎందరో మహనీయులు స్వాతంత్ర సమరంలో ఆశువులు బాశారు. ఈ దినం (ఆగష్టు 15) వారందరిని తలుచుకుంటూ, వారి పోరాట పంథాను గుర్తుకు చేసుకుంటూ, ఆ త్యాగ మూర్తులకు వినమ్రతతో ముకుళిత హస్తలతో వందనం సమర్పింస్తున్నాం. బ్రిటీష్ వారి పతాకం దిగి మువ్వన్నెల భారత పతాకం రెపరెప లాడుతుంటే ఆ జెండాను చూస్తూ దేశ స్వాతంత్రంకోసం పోరాటాలు చేసి మనకు స్వేచ్ఛ ప్రసాదించిన ఆ త్యాగమూర్తులకు శాల్యూట్. జై హింద్.

- కనుమ ఎల్లారెడ్డి

## పాపకు పేరు పెడుతున్నారా !

**బిడ్డ కడుపులో పడ్డప్పటి నుంచీ 'ఏం పేరు' పెట్టాలన్న ఆలోచన మొదలవుతుంది. మనకు ఎంతో ఆనందాన్నిచ్చే ఆ ప్రక్రియ పిల్లలు పద్దెయ్యాక వాళ్లకీ సంతోషాన్ని ఇవ్వాలి కదా! అలా అవ్వాలంటే..**


- పేరు అందంగా ఉండాలనుకోవడం మంచిదే కానీ.. ఇంటిపేరుతో జోడించినప్పుడూ బాగానే ఉందా? విడివిడిగా ఎంత అందంగా ఉన్నా.. చివరి అక్షరాల్లో, పదాలో కొన్నికలిసినప్పుడు వింతగా తోస్తాయి. లేదంటే, పెద్దయ్యాక పిల్లలు అవమానంగా భావిస్తారు.



- జన్మనక్షత్రాలపై పెట్టాలని కొందరు పట్టుబట్టి కూర్చుంటారు. ఆ అక్షరాల మీదేమో కొన్నిసార్లు పేర్లు దొరకవు. దీంతో ఏదోకటి పెట్టేస్తుంటారు. చిన్నప్పుడు ఏ పేరైనా ముద్దుగానే అనిపిస్తుంది. మరి పెద్దయ్యాక! కొన్నిసార్లు నప్పకపోవచ్చు. గేలి చేసేలానూ ఉండొచ్చు. పెట్టేప్పుడే. పెద్దయ్యాక వారికి ఇబ్బంది కలగకుండా ఉంటుంది అన్న కోణంలోనూ ఆలోచించాలి.
- . పేరు పెట్టాలనగానే ప్రత్యేకంగా ఉండా'లన్న మాట వచ్చేస్తుంది. అందుకే కొత్త పేర్ల కోసం తెగ వెదికేస్తుంటారు. కాలామంది కొత్తగా ఉంది సరే! దానికో అర్థమంటూ ఉండాలిగా! చాలామందికి పేరులోని సగం అక్షరాలు ముద్దుపేరు. ముఖ్యంగా స్కూలు, కాలేజీలో స్నేహితులు అలాగే ఎంచుతుంటారు. అదీ పిలవడానికి అనువుగానే ఉందా? లేదంటే ఆ పేరే పిల్లలను నలుగురిలో అపహాస్యానికి గురిచేయొచ్చు. దాన్నీ పరిశీలించుకోండి.
- ఎక్కువమంది ఇదే పెడుతున్నారు కొందరి ఎంపిక ఈ ఆలోచనతోనే ఉంటుంది. ఇదీ ఇబ్బందే! పలుకు తున్నారనుకోండి తనకెలా ఉంటుందో చెప్పండి.
- కొందరికి నచ్చిన నటీనటుల పేరుమీదుగా పెట్టాలనిపిస్తుంది. ఏంటి? అభిమాన నటి/ నటుడి పేరు మీద పెట్టవా? అన్న ప్రశ్న మీకు ఆనందంగానే ఉండొచ్చు. కానీ మీ చిన్నారులకు చిరాకుగా తొయొచ్చు. మనం ఇన్నీ ఆలోచించి పెట్టినా.. కొన్ని సార్లు పలకడే కష్టంగా ఉండొచ్చు. దీంతో కొందరు దాన్ని ఖూనీ చేసేస్తుంటారు. కాబట్టి, నిర్ణయించే ముందే ఇంట్లో వాళ్లందరినీ, తెలిసిన వాళ్లనీ పలకమనండి. ఇబ్బంది లేదు అన్నాక ఖాయం చేసుకోండి. ఇవి ఆలోచించుకుంటే చినాన్నరికీ సంతోషం మనకీ మంచి పేరు పెట్టామన్ని సంతృప్తి. ❑

## దేవుడి నామం

పూర్వం ఏటి ఒడ్డున ఓ ఆలయం ఉండేది. అందులో పూజారి గొప్ప పండితుడు. సదా మంచి మాటలు చెప్పడంతో అందరూ ఆయన్ను గౌరవించేవారు. ఆ ఆలయానికి ఒక ఒక వనిత రోజూ ఆవుపాలు తెచ్చి ఇచ్చేది పూజారి. ఆ పాలను అభిషేకానికీ, నివేదనకూ ఉపయో గించే వాడు. ఆమె ఏటికి అవతలి గ్రామంలో ఉండేది. ఒకరోజు ఆమె పాలు తేలేదు. మర్నాడు ఆలయ పూజారి ఎందుకు రాలేదని అడి గితే.. వాన కురిసి ఏరు పొంగి నందున రాలేకపోయానని చెప్పింది. 'నువ్వు ఇంతగా నమ్ముకున్న దేవుడి నామం తలచుకుంటే ఏరు దాటడం కష్టం కాదు. ఆయన సంసార సముద్రాన్నే దాటించ గలడు' అన్నాడు పూజారి. ఆ అమాయకు రాలు ఆయన్ను గురువుగా భావించేది. మరోసారి మరింత పెద్ద వాన పడి, ఏరు ఉధృతంగా ప్రవహిస్తోంది. 'ఈ రోజు కూడా దేవుడికి అభిషేకానికీ, నివేదనకీ పాలు ఉండవు' అని నిరాశ చెందాడు పూజారి. కానీ ఆశ్చర్యం గా ఆ స్త్రీలు పాలు తీసు కొచ్చింది.



'ఎట్లా వచ్చావు?' అనడిగాడు పూజారి. 'స్వామీ! మీరు చెప్పినట్టు దేవుణ్ని తరచుకుంటూ ఏటి మీద నడిచి వచ్చేశాను' అందామె. పూజారి అవాక్కయ్యాడు. తన మాటనూ, నిస్సందేహంగా నమ్మిన ఆ వనితది నిజమైన భక్తి అని, తాను కూడా అంతటి భక్తి పెంపొం దించు కోవాలని అనుకు న్నాడు. తెలిసిన జా %న3నికీ, దాన్ని ఆచరణలో పెట్టటానికీ ఉన్న తేడా ఇదేనని ఉపనిషత్తు చెబుతుంది. త్రికరణశుద్ధిగా నమ్మిన ప్పుడు మాట మంత్రమౌతుంది. మంత్రం ఫలిస్తుంది. ❑

**ఆధ్యాత్మికం**

## త్రివర్ణ దోక్లా

అల్లం, మిర్చి జీడిపప్పులతో ఉప్మా వహ్వా అనిపిస్తుంది. దేనికదే సాటి. ఉప్మాకి కొంచెం దగ్గరగా ఉండే దోక్లా పేరు చెప్పినా నోట్లో నీళ్లూరుతాయి. ఈ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా త్రివర్ణ , దోక్లా ఆరగించండి.

### ఆరెంజ్ దోక్లా....

**కావలసిన పదార్థాలు...** ఉప్మారవ్వ-1 కప్పులు, అల్లంముద్ద-అరచెంచా, పచ్చిమర్చి-4, నూనె-2 చెంచాలు, తాజా నారింజ రసం-పావు కప్పు, పెరుగు-అర కప్పు, నీళ్లు-అరకప్పు, బేకింగ్‌సోడా-చెంచా, ఉప్పు- తగినంత, నూనె- టేబుల్ స్పూన్- కొత్తిమీర తరుగు-కొద్దిగా, ఆవాలు నువ్వులు-చెంచాచొప్పున, కరివేపాకు-2 రెబ్బలు, ఇంగువ జిటికెడు.



**తయారీ :** కాస్త పెద్ద గిన్నెలో పచ్చిమిర్చి ముక్కలు, అల్లం, ఉప్పు, నూనె వేసికలపాడాలి. అందులో ఉప్మా రవ్వ, పెరుగు, కొన్ని నీళ్ల పోసి ఉండ కట్టకుండా మృదువుగా వచ్చేలా మరోసారి కలిపి అరగంట నానబెట్టాలి. ఈలోగా కుక్కర్‌లో గ్లాసు నీళ్లు పోసి 5 నిమిషాలు మరిగించండి. దోక్లా ట్రే/పాన్ మీద నూనెలో గ్రీజ్ చేయండి. ఆరెంజ్ జ్యూస్‌లో బేకింగ్ సోడా, నానబెట్టన దోక్లా రవ్వ పిండికలిపి మిశ్రమం చేయాలి. ఈ పిండితో ఇడ్లీలు వేసి 12 నుంచి 15 నిమిషాలు మీడియం ఫ్లేమ్ మీద ఉడికించాలి. కడాయిలో నూనె కాగిన తర్వాత ఆవాలు, ఇంగువ, నువ్వులు, కరివేపాకులతో తాలింపు వేయాలి. దోక్లాపై తాలింపు పరిచినట్లుగా సమంగా సర్ది కొత్తిమీర తరుగు చల్లండి. రుచికరమైన ఆరెంజ్ దోక్లా సిద్ధం.

### రవ్వ దోక్లా

**కావలిసిన పదార్థాలు...** ఉప్మా రవ్వ-2 కప్పులు, పెరుగు-కప్పు, మిర్చి-4, అల్లంముద్ద, పంచదార-చెంచా చొప్పున, ఉప్పు-తగినంత, ఇంగువ-చిటికెడు, ఈనో ఫ్రైట్ సాల్ట్-టీస్పూన్, నూనె, కొబ్బరికోరు, కొత్తిమీర తురుము-2 చెంచాల చొప్పున, నిమ్మరసం, ఆవాలు, జీలకర్ర, పంచదార-చెంచా చొప్పున, నువ్వులు-2, టేబుల్ స్పూన్లు, మిర్చి-2, కరివేపాకు-2, రెబ్బలు, ఇంగువ-చిటికెడు, నీళ్లు-కప్పు, ఉప్పు-తగినంత, కొత్తిమీర తరుగు కొద్దిగా.



**తయారీ ....** ఒక పెద్ద గిన్నెలో రవ్వ, పెరుగు పచ్చిమర్చి ముక్కలు, అల్లం పేస్ట్, పంచదార, ఉప్పు ఇంగువ వేసి బాగా కలపాలి. నీరు జోడించి మరోసారి కలిపి అరగంట నాననివ్వాలి. ఇంతలో స్టీమర్ ప్లేట్లకు నూనె రాసి సిద్ధంగా ఉంచండి. నానబెట్టన ఈనో ఫ్రైట్ సాల్ట్ వేసిన రవ్వ దోక్లా మిశ్రమాన్ని స్టీమర్ ప్లేట్‌లో 20 నిమిషాలు ఉడికించాలి. తర్వాత అందులోచి ప్లేట్ తీసేసి పది నిమిషాలు చల్లార్చాలి. కడాయిలో నూనె వేడయ్యాక ఆవాలు, జీలకర్ర, నువ్వులు, పచ్చిమిర్చి ముక్కలు కరివేపాకు, ఇంగువ వేగాక కప్పు నీళ్లు, పంచదార, ఉప్పు, నిమ్మరసం జోడించి మరిగించండి. ఈ తాలింపును దోక్లా మీద పరిచినట్లు పోయాలి. కొబ్బరికోరు, కొత్తిమీర తరుగు వేస్తే సరి. రద్వ దోక్లా రెడీ, ఇది గ్రీన్ చట్నీతో మరింత రుచితా ఉంటుంది.

### పాలక్ దోక్లా ..

**కావలసిన పదార్థాలు...** శనగపిండి-కప్పు, పాలకూర-2 కట్టలు, పెరుగు-పావుకప్పు, అల్లం ముద్ద-చెంచా, పచ్చిమర్చి-4, నూనె-2 చెంచాలు, నిమ్మరసం, పంచదార, ఆవాలు-చెంచా చొప్పున, ఉప్పు-తగినంత, ఈనో ఫ్రైట్ సాల్ట్-చెంచా, నువ్వులు-2 చెంచాలు, కరివేపాకు-ఒక రెబ్బ, ఇంగువ-చెంచా, నీళ్లు-అరకప్పు.



**తయారీ ..** శుభ్రపరిచిన పాలకూరను కాడలతసహా 5 నిమిషాలు ఉడికించి చల్లారాక అల్లం, పచ్చిమర్చి ముక్కలు వేసి గ్రౌండ్ చేయండి. వెడల్పాటి గిన్నెలో శనగపిండి, పాలకూర పేస్టు, పెరుగు, నూనె, నీళ్ల జోడించి కల పండి. అందులో ఉప్పు, పంచదార, నిమ్మరసం వేసి మరోసారి కలిపి, 20 నుంచి 25 నిమిషాలు నానబెట్టండి. ఈనో ఫ్రైట్ సాల్ట్ వేసికలిపిన పాలక్ దోక్లా పిండినిగ్రీజ్ చేసిన ప్లేట్లలో పోసి, ఆవిరి మీద 15 నుంచి 20 నిమిషాల పాటు ఉడికిం చండి. తర్వాత 20 నిమిషాలు చల్లారనివ్వండి. కడాయిలో నూనె వేడయ్యాక ఆవాలు, నువ్వులు, ఇంగువ, కరివేపాకు వేగనిచ్చి అరకప్పు నీళ్లను జోడించండి. దీన్ని పాకల్ దోక్లాపై సమంగా పరచుకునేలా వేయండి. నచ్చిన ఆకృతిలో కట్ చేసి గోరువెచ్చగా సర్వ్ చేసుకోండి. ❑

## కీళ్లవాతానికీ మధుమేహ మందు

**రోగనిరోధక వ్యవస్థ పొరపాటున మన మీదే దాడిచేయటం వల్ల రుమటాయిడ్ కీళ్లవాతం, ల్యూపస్ వంటి స్వీయ రోగనిరోధక జబ్బులు తలెత్తుతుంటాయి. వీటికి మదుమేహ చికిత్సలో వాడే కానాగ్లిఫ్లోజిన్ మందు ఉపయోగ పడుతున్నట్టు స్వాన్‌సీ యూనివర్సిటీ పరిశోధకులు గుర్తించారు.**

కానాగ్లిఫ్లోజిన్ రోగ నిరోధక కణాల్లో భాగమైన టి కణాల మీద ప్రభావం చూపుతుండటం విశేషం. తెల్ల రక్తకణాల్లో భాగమైన టి కణాలు ఇన్‌ఫెక్షన్లు, జబ్బులతో పోరాడటంలో పాలు పంచుకుంటాయి. కానీ స్వీయ రోగనిరోధక జబ్బుల్లో ఇవి ఆరోగ్యకరమైన కణజాలం మీదా దాడికి దిగుతాయి. ఇలాంటి జబ్బుల విషయంలో టి కణాలను లక్ష్యంగా చేసు కొన్న పనిచేసే మందులతో మంచి ఫలితంకనిపిస్తున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజా



పరిశోధన ఫలితాలు ఆశాజనకంగా కనిపిస్తున్నాయి. కానాగ్లిఫ్లోజిన్ మందు టి కణాలు ప్రేరేపితం కాకుండా నిలువరిస్తున్నందున దీన్ని రుమటాయిడ్ కీళ్లవాతం వంటి జబ్బులకూ వాడుకోవచ్చని భావిస్తున్నారు. మధుమేహ నియంత్రణకే కాకుండా ఇది ఇతర జబ్బులకూ ఉపయోగ పడటం విశేషమని అనుకుంటున్నారు. ❑

## ఈ కాలంలో ఇమ్యూనిటీ పెరగాలంటే..

కాలం మారుతున్న కొద్దీ వివిధ రకాల ఇన్ఫెక్షన్లు మన శరీరంపై దాడి చేస్తుంటాయి. వాటిని సమర్థంగా ఎదుర్కోవాలంటే రోగనిరోధక వ్యవస్థను దృఢంగా ఉంచుకోవాలి. ఈ క్రమంలోనే ఆయా కాలాల్లో లభించే పండ్లు, కాయగూరలు తీసుకోవడం తోపాటు ఆహార నియమాల్లోనూ పలు మార్పులు చేర్పులు



చేసుకోవడం అవసరం అంటున్నారు పోషకాహార నిపుణులు. ఈ క్రమంలో ఈ చిటపట చినుకుల కాలంలో ఏయే పదార్థాలు తీసుకోవాలి. ఫలితంగా ఆరోగ్యానికి చేకూరే ప్రయోజనాలేంటి? తదితర విషయాల గురించి తెలుసుకుందాం...

**రోగనిరోధక శక్తికి ఈ కాయగూరలు....**
వర్షాకాలంలో తీగ జాతికి చెందిన సొరకాయ, గుమ్మడి, కాకర, బీరకాయలతోపాటు క్యారట్, చిలగడదుంప, చేపదుంప, వంటి దుంప జాతికి చెందిన కాయగూరల్ని ఆహారంగా తీసుకోవాలి. ఇవన్నీ జీర్ణాశయంలో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేయడంతోపాటు రోగనిరోధక శక్తిని పెంచడానికి తోడ్పడతాయి.

**గింజలు-చిరుధాన్యాలు....**
వర్షాకాలంలో రాగి జావ, రాగి రొట్టె, రాగులతో తయారుచేసుకునే అప్పడాలు కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. అలాగే సామలు, కొర్రలు, వంటి చిరుధాన్యాలు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. ఈ క్రమంలో వీటితో ఆయా ప్రాంతాల్లో సంప్రదాయ వంటకాల్ని తయారుచేసుకొని పెరుగు, బటర్‌తో ఆరగించచ్చు. ఇక అన్నం, జొన్నలు, గోధుమలను ఏ సీజన్‌లోనైనా తీసుకోవచ్చు.

**పప్పుల్లో పోషకాలెన్నో...** కొంతమంది వర్షాకాలంలో మాంసం, చేపలు తినడానికి ఇష్టపడరు. ఈ క్రమంలో-ప్రొటీన్లు, విటమిన్లు, ఖనిజాలతో నిండి ఉన్న పప్పు ధాన్యాలు వర్షాకాలంలో ఆరోగ్యానికి కావాల్సిన పోషకాలన్నీ అందిస్తాయి. ఇక వీటిలోనూ మొలకెత్తినవి తీసుకుంటే మరి మంచిది. పప్పులతో తయారుచేసుకునే వంటకాలు, పప్పులన్నీ కలిపి తయారుచేసే సబ్జీ, అప్పడాలు, ఇలా ఎవరి ప్రాంతానికి తగినట్లుగా వారు సరికొత్త వంటకాలు తయారుచేసుకొని తీసుకోవచ్చు. ఇక ఈ సీజన్‌లో ఉలవలు, అలసందలు మరీ మంచివి. ఈ రెండు పుప్పు ధాన్యాలు చర్మ ఆరోగ్యానికి, కేశ సంరక్షణకు తోడ్పడతాయి.

**వాడిన నూనె వద్దు !** ఆహారం విషయంలోనూ ఒక్కో కాలానికి ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. ఈ క్రమంలో వేసవిలో మామిడి పండ్ల హవా కొనసాగితే.. వర్షాకాలంలో వేడివేడిగా బజ్జీలు, పకోడీలు లాంటివి తినాలనిపిస్తుంటుంది అయితే ఈ క్రమంలో ఒకసారి ఉపయోగించిన నూనెను మళ్లీ ఇతర పదార్థాల తయారీకి వాడకూడదు. మనం తీసుకునే ఆహారంలో విటమిన్ 'డి' అత్యవసర కొవ్వులుండేలా చూసుకోవాలి. ఎందుకంటే అత్యవసర కొవ్వులు రక్తంలో చక్కెర స్థాయుల్ని క్రమబద్ధీకరించడానికి తోడ్పడతాయి. ❑

# సిరీస్ ఓటమికి పాండ్యాపై ఫ్యాన్స్ ఫైర్



**లాడర్‌హిల్స్(ఫ్లోరిడా):** వెస్టిండీస్‌తో టి20 సిరీస్ ఓటమిపై మాజీ క్రికెటర్లు, ఫ్యాన్స్ నుంచి తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. కెప్టెన్ హార్ధిక్ పాండ్యపై ఫ్యాన్స్ విరుచుకుపడ్డారు. నిర్ణయాత్మక మ్యాచ్‌లో జట్టును ముందుండి నడిపించాల్సిందిపోయి పసలేని బ్యాటింగ్, గాడితప్పిన బౌలింగ్, చెత్త కెప్టెన్సీతో ఓటమికి కారణం అయ్యాడని ట్రోలింగ్ పెరిగిపోయింది వెస్టిండీస్‌తో జరిగిన చివరి టి20లో టాస్‌గెలిచిన పాండ్య అనూహ్యంగా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. తమ సత్తాను పరీక్షించుకునేందుకే బ్యాటింగ్ ఎంచుకున్నట్లు చెప్పాడు. అయితే పాండ్య నిర్ణయంపై విమర్శలు వచ్చాయి. సిరీస్ డిసైడర్ మాచ్‌లో సత్తా పరీక్షించాల్సిన అవసరం ఏముంది గెలుపే ముఖ్యం కాదా అని నెటిజన్లు అంటున్నారు. అప్పటికే ఆకాశం మేఘావృతమై వర్షం పడుతున్న సమయంలో పైత్యానికిపోయి బ్యాటింగ్ తీసుకోవడం అవసరమా అని ప్రశ్నిస్తున్నారు. ఈమ్యాచ్‌లో 18 బంతులు ఆడిన పాండ్య 14 పరుగులే చేసాడు. రన్స్‌పైనా నెటిజన్లు విమర్శలతో ధ్వజమెత్తారు. కీలకసమయంలోస్కోరు బోర్డును పరుగులు పెట్టించాల్సిందిపోయి జిడ్డుబ్యాటింగ్‌చేసాడని ఆరోపిఇస్తున్నారు. పాండ్య రాణించి ఉంటే మరో 15-20పరుగులు ఎక్కువగా వచ్చేవని జట్టు 180కిపైగా పరుగులుచేసేదని అంచనావేసారు. మ్యాచ్ బైలింగ్‌లోకూడా హార్ధిక్ తేలిపోయాడు. మూడుఓవర్లు బౌలింగ్‌చేసిన పాండ్య పదికిపైగా ఎకానమీతో 32పరుగులు ఇచ్చాడు. ఒక్క వికెట్‌కూడా తీయలేకపోయాడు. వెస్టిండీస్‌తో సిరీస్ కోల్పోడానికి ప్రధానం హార్ధిక్ పాండ్యానే కారణం అంటూ నెటిజన్లు ఆగ్రహం వ్యక్తంచేసారు. మితిమీరిన విశ్వాసం, వైఖరి, అహం వంటివి తప్ప హార్ధిక్‌పాండ్య దగ్గర ఆటలేదంటూ ఘాటైన విమర్శలుచేస్తున్నారు. పాండ్యాను కెప్టెన్సీ నుంచి తప్పించాలని డిమాండ్‌చేస్తూ మళ్లీ రోహిత్‌శర్మకే టి20 కెప్టెన్సీ బాద్యతలు ఇవ్వాలనిసూచిస్తున్నారు.

# గ్రిస్‌గేల్‌ను దాటేసిన సూర్య రికార్డు!



**లాడర్‌హిల్స్(ఫ్లోరిడా):** విండీస్‌తో చివరి నిర్ణయాత్మక ఐదో టి20 మ్యాచ్‌లో హార్డ్ హిట్టర్‌సూర్యకుమార్‌యాదవ్ ఒక అరుదైన రికార్డుసాధించాడు. 50 ఇన్నింగ్స్ తర్వాత అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాళ్ల జాబితాలో రెండోస్థానానికి ఎగబాకాడు. ఈ మ్యాచ్‌లో మూడు సిక్సర్లు బాదిన సూర్యకుమార్ యూనివర్సల్‌బాస్ క్రిస్‌గేల్‌ను దాటేసాడు. 50 టి20ల ఇన్నింగ్స్‌ల తర్వాత సూర్యకాతాలో 104 సిక్సర్లు ఉంటే గేల్‌పేరిట 103 సిక్సర్లే ఉన్నాయి. ఈ జాబితాలో విండీస్ ఆటగాడు ఎవిన్ లెవిస్ 111 సిక్సర్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. లెవిస్ సూర్య, గేల్‌ల తర్వాత కివీస్ కొలతిన్‌మున్రో 92, ఆరోన్‌ఫించ్ 79లతో నాలుగైదు స్థానాల్లో ఉన్నారు. 50 ఇన్నింగ్స్ తర్వాత అత్యధికపరురగులుచేసిన క్రికెటర్ల జాబితాలోనూ సూర్య నాలుగోస్థానంలో ఉన్నాడు. విండీస్‌తో ఐదో టి20లో 45 బంతుల్లో నాలుగుఫోర్లు మూడు సిక్సర్ల సాయంతో 61 పరుగులుచేసిన సూర్యకుమార్ 50 ఇన్నింగ్స్ అనంతరం 1841 పరుగులుచేసి ఈ విభాగంలో కోహ్లీ 1943, బాబర్‌ఆజమ్ 1942, మహ్మద్‌రిజ్వాన్ 1888ల తర్వాతస్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో సూర్యతర్వాత కెఎల్‌రాహుల్ 1751 పరుగులతో ఐదోస్థానంలో ఉన్నాడు.

# ఐదో టి20లో చాహల్ చెత్తరికార్డు



**న్యూఢిల్లీ:** ఫ్లోరిడాలో వెస్టిండీస్‌తోజరిగిన ఐదో టి20 మ్యాచ్‌లో స్టార్‌స్పిన్నర్ యుజ్వేంద్రచాహల్ చెత్తరికార్డును మూటగట్టుకున్నాడు. ఐదో టి20లో నాలుగు ఓవర్లు వేసిన చాహల్ ఏకంగా 51 పరుగులు వచ్చాడు. వీటిలోప్రత్యర్థులు అంటే విండీస్ బ్యాటర్లు ఏకంగా ఐదు సిక్సర్లు బాదారు. ఈ చెత్తగణాంకాలునమోదుచేసేక్రమంలో చాహల్ ఒకచెత్తరికార్డును కూడా సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సిక్సర్లు పోటీజట్టుకు ఇచ్చిన బౌలర్‌గా నమోదయ్యాడు. ఇప్పటివరకూ న్యూజిలాండ్ స్పిన్నర్ ఇష్‌సోధికి ఈ రికార్డు ఉంది. తన అంతర్జాతీయ కెరీర్‌లో ఇష్‌సోధి 129 సిక్సర్లు సమర్పించుకోగా చాహల్ ఈమ్యాచ్‌లో ఆతని రికార్డును సమంచేసాడు. సోధి చాహల్ తర్వాత ఆదిల్‌రషీద్ 119 సిక్సర్లు సమర్పించాడు. స్పిన్నర్‌గా తన సత్తాను ఈమ్యాచ్‌లో చూపించలేకపోగా పరుగులు ధారాళంగా ఇచ్చుకోవడంతో చాహల్ చెత్తరికార్డుపై నెటిజన్లు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒక్క సూర్యకుమార్‌యాదవ్‌మినహా ఈ మ్యాచ్‌లో భారత్ టీమ్‌లో ఎవ్వరూరాణించలేకపోయారు.



# బ్యాటింగ్ ఆర్డర్ మరింత మెరుగుపడాలి

## టి20 సిరీస్ ఓటమిపై కోచ్ రాహుల్ ద్రవిడ్

**న్యూఢిల్లీ:** పొట్టిఫార్మాట్‌లో బ్యాటింగ్ ఆర్డర్‌మరింత మెరుగుపడాలని భారత ప్రధాన కోచ్ రాహుల్‌ద్రవిడ్ అన్నాడు. వెస్టిండీస్‌తో ఐదు టి20ల సిరీస్‌ను భారత్ 2-3 తేడాతో చేజార్చుకున్న క్రమంలో ద్రవిడ్‌మాట్లాడుతూ బ్యాటింగ్ ఆర్డర్‌పై మరింత కసరత్తుచేయాల్సిన అవసరం ఉందన్నాడు. అక్షర్‌పటేల్ ఏడోస్థానంలో బ్యాటింగ్‌కువస్తుండగా ఆతర్వాత చాహల్‌కుల్‌దీప్, అర్ష్‌దీప్, ముకేష్‌తో కూడిన టెయిలెండర్లుక్రీజులోకి వస్తారు.

మరోవైపు విండీస్ తరపున అల్జారీ జోసెఫ్‌చివరిస్థానంలో వచ్చికూడా సిక్స్‌లు కొట్టాడు. విండీస్ టి20 సిరీస్‌లో బ్యాటింగ్ లైనప్ కొరవడిందని, మార్పులుచేయాల్సిఉందన్నాడు. ఈ సిరీస్‌తో ఎక్కడ మెరుగుపడాలన్నది గుర్తించామని బ్యాటింగ్ డెప్త్ పరంగా మరినిన ప్రయత్నాలుచేయాలి.

మా బౌలింగ్‌మరీ బలహీనంగా మాత్రం లేదు. భవిష్యత్తులోనూ మ్యాచ్‌లు జరుగుతాయి. భారీస్కోర్లు నమోదవుతుంటాయి. అయితే లోతైన బ్యాటింగ్‌తో బరిలోకి దిగాల్సిన అవసరం ఉందని అన్నాడు. అందుకే బ్యాటింగ్‌లో సవాళ్లు ఎదురయ్యాయని తప్పకుండా వాటిపై వర్కౌట్‌చేస్తాం అన్నాడు.

# టోర్నీ గెలిపించినా పూరన్‌కు తప్పని గాయాలు!



**లాడర్‌హిల్స్(ఫ్లోరిడా):** వెస్టిండీస్‌తోజరిగిన ఐదో టి20లో భారత్ ఎనిమిది వికెట్ల తేడాతో ఓటమి పాలయిన సంగతి తెలిసిందే. 17 ఏళ్ల తర్వాత టీమిండియాపై విండీస్ సిరీస్ విజయం సాధించింది. టెస్టు, వన్డేల్లో దారుణప్రదర్శనచేసిన వెస్టిండీస్ తమకు వచ్చిన ఫార్మాట్‌లో మాత్రం చెలరేగిపోయింది. ఆజట్టులోస్టార్‌ప్లేయర్ వికెట్‌కీపర్ నికొలస్‌పూరన్ జట్టు విజయాల్లో కీలకంగా ఉన్నాడు. ఐదు మ్యాచ్‌లు ఆడిన పూరన్ 141.94 స్ట్రైక్‌రేటులో 1876 పరుగులుచేసాడు. చాలా ఏళ్ల తర్వాత సిరీస్ గెలిచిన ఆనందంలో వెస్టిండీస్ ఆటగాళ్లుఉన్నారు. అయితే సిరీస్ విజయంలో కీలకపాత్రపోషించినపూరన్ పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉంది. పూరన్‌కు రెకండుసార్లు గడాయాలయ్యాయి. పూరన్ సహచర బ్యాటర్‌బ్రాండన్‌కింగ్ భారత బౌలర్ అర్షదీప్‌సింగ్‌లు. భారత్‌నిర్దేశించిన 166 పరుగుల లక్ష్యం ఛేదించేక్రమంలో బ్యాటింగ్ దిగిన పూరన్‌కు ఈ గాయాలయ్యాయి. కుల్‌దీప్‌యాదవ్‌వేసిన ఐదో ఓవర్‌లో రెండో బంతిని బ్రాండన్‌కింగ్ బలంగా కొట్టాడు. వేగంగా వెళ్లిన బంతి నాన్‌స్ట్రైకింగ్ ఎండ్‌లో ఉన్న పూరన్ ఎడమచేతి మణికట్టుకుపైభాగంలో బలంగా తాకింది. బంతివేగానికి చేయి విరిగిందా అనేలా తగిలింది. లక్కీగా పూరన్ బ్యాటింగ్‌కొనసాగించడంతో పెద్ద గాయం కాదనుకున్నారు. కానీ మ్యాచ్‌ముగిసాక గాయం పరిశీలిస్తే పూర్తిగా కమిలిపోయి ఎంతో నొప్పిని కలిగించింది. అలాగే అర్షదీప్ వేసిన బంతికూడా పూరన్ పొట్టభాగంలో బలంగా తగిలింది. బ్రాండన్‌కింగ్‌చేసిన గాయం ప్రభావం కొనసాగుతుండగానే అర్షదీప్‌వేసిన బంతి తగలడంతో పూరన్ నొప్పితో విలవిల్లాడిపోయాడు. కానీ బ్యాటింగ్ ఆపలేదు. మ్యాచ్ తర్వాత తన గాయాలకు సంబంధించిన ఫోటోలను పూరన్ సోషల్‌మీడియాలో పోస్టుచేసాడు. మ్యాచ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్ థాంక్యూ బ్రాండన్‌కింగ్, అర్షదీప్‌సింగ్ అంటూ నవ్వుతూ ఉన్న ఎమోజీపోస్టుచేసాడు. ఈ ఫోటో ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది.

# ఐర్లాండ్ సిరీస్‌కు టీమిండియా తృతీయశ్రేణి టీమ్‌రెడీ





**న్యూఢిల్లీ:** వెస్టిండీస్ పర్యటనను ఓటమితో ముగించిన టీమిండియా మరో సిరీస్‌కు సిద్ధం అయింది. ఐర్లాండ్‌తో గురువారం నునంచి క్రపారంభంకానున్న మూడు టి20ల సిరీస్‌లో టీమిండియా తృతీయశ్రేణి జట్టు బరిలోకి దిగుతోంది. ఆసియాకప్: 2023 నేపథ్యంలో ఈపర్యటనకు సీనియర్ ఆటగాళ్లతోపాటు కోచ్‌లకు కూడా విశ్రాంతి ఇచ్చారు. వెన్ను గాయంతో ఏడాదిగా జట్టుకు దూరంగా ఉన్న టీమిండియా స్టార్‌పేసర్ యార్కర్ల కింగ్ జస్‌ప్రీత్‌బుమ్రా ఈ సిరీస్‌తో రీ ఎంట్రీ ఇవ్వనున్నాడు. జట్టుకు ఆతడే కెప్టెన్‌గా ఉన్నాడు. బుమ్రాతో పాటు ప్రసిద్ కృష్ణ కూడా సిరీస్‌తో పునరాగమనంచేస్తున్నాడు.

ఆసియాకప్, వన్డేప్రపంచకప్‌ముందు మ్యాచ్‌ప్రాక్టీస్‌కోసం బుమ్రాను ఈసిరీస్ ఆడిస్తున్నారు. మరో రెండురోజుల్లోనే బుమ్రా సారథ్యంలోని టీమిండియా ఐర్లాండ్‌పర్యటనకు వెళుతోంది. వెస్టిండీస్ పర్యటనతో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రంచేసిన తిలక్‌వర్మ, యశస్విజైస్వాల్‌లు ఈసిరీస్‌కు ఎంపికయ్యారు. ఇద్దరితోపాటు సంజూశాంసన్, రవిబిష్ణోయ్, ముకేష్‌కుమార్, అర్ష్‌దీప్‌సింగ్, రుతురాజ్‌గైక్వాడ్ తదితరులున్నారు. ఈసీజన్‌కు సితాన్షుకోటక్, సాయిరాజ్ బహుతులేలు కోచ్‌లుగా ఉన్నారు. తొలి టి20లో టీమిండియా ముగ్గురుపేసర్లతో బరిలోకి వస్తోంది. ఐర్లాండ్ పిచ్‌లు పేస్‌కు అనుకూలం అవుతున్నందున ఎక్స్‌ట్రా పేసర్‌తో బరిలోకి వస్తారని శివమ్‌దూబే రూపంలో ఓపేస్ ఆల్‌రౌండర్ ఉండటంతోస్పిన్ ఆల్‌రౌండర్‌తో ఆడతారు. ఓపెనర్లుగా సజైస్వాల్, రుతురాజ్‌గైక్వాడ్‌లు వస్తారు. ఫస్ట్‌డౌన్‌లో సంజూశాంసన్, నాలుగోస్థానంలో తిలక్‌వర్మలు వస్తారు. ఇక జట్టులో యశస్విజైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, తిలక్‌వర్మ, సంజూశాంసన్, శివమ్‌దూబే, రింకూసింగ్, వాషింగ్టన్‌సుందర్, రవిబిష్ణోయ్, జస్‌ప్రీత్‌బుమ్రా, అర్ష్‌దీప్‌సింగ్, ముకేష్‌కుమార్, ప్రసిద్‌కృష్ణలు ఉంటారు.

# వాణిజ్యం

# 1.36 శాతానికి టోకు ద్రవ్యోల్బణం..

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** భారత దేశ టోకు ద్రవ్యోల్బణం అంటే డబ్ల్యూపిఐ జూన్‌లో 4.12 శాతం తగ్గిన తర్వాత జులై నెలలో యేడాది ప్రాతిపదికన 1.35 శాతానికి తగ్గింది. ఇంధన ధరలను తగ్గించడం ఆహార ధరల పెరుగుదల మధ్య డబ్ల్యూపిఐ ద్రవ్యోల్బణం సున్నా కంటే తక్కువగా ఉండడం ఇది వరుసగా నాలుగో నెల. ఏప్రిల్ నుంచి దేశంలో టోకు ద్రవ్యోల్బణం సున్నా కంటే దిగువన కొనసాగుతోంది. జూన్‌లో ద్రవ్యోల్బణం 4.12 శాతానపికి చేరడం సెప్టెంబర్ 2015 తర్వాత కనిష్టస్థాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారం జూన్‌లో 1.32 శాతంగా ఉన్న ఆహార వస్తువుల ద్రవ్యోల్బణం జులైలో 14.25 శాతానికి చేరుకుంది. జులై 2023లో ద్రవ్యోల్బణం తగ్గడానికి ప్రధానంగా ఖనిజ నూనెలు, ప్రాథమిక లోహాలు, రసాయనాలు అండ్ రసాయన ఉత్పత్తులు, వస్త్రాలు, ఆహార ఉత్పత్తుల ధరలు తగ్గదల కారణంగా నిలిచింది. పెరుగుతున్న రిటైల్ ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచే లక్ష్యంతో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గత



వారం వరుసగా మూడోసారి పాలసీ రేటు రెపోను 6.5 శాతం వద్ద స్థిరంగా కొనసాగిస్తున్న విషయం విదితమే. ద్రవ్యోల్బణంపై చర్యలు ఇంకా ముగియలేదని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ఆహార వస్తువులు, ఇంధన ధరల్లో అస్థిరత, కొనసాగుతున్న భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతలు, వాతావరణ సంబంధిత అనిశ్చితి కారణంగా ద్రవ్యోల్బణ ప్రమాదాలు మిగిలి ఉన్నాయి. ఆహార పదార్థాల ధరల ఒత్తిడి కారణంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023-24 ద్రవ్యోల్బణ అంచనాను 5.1శాతం నుంచి 5.4 శాతానికి ఆర్‌బిఐ పెంచింది. జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో ద్రవ్యోల్బణం 6.2శాతంగా అంచనా వేయబడగా, ఇది గతంలో అంచనా వేసిన 5.2 శాతం కంటే అధికం కావడం సామాన్యులను మళ్లీ ఆందోళనలకు గురిచేస్తోంది.

# 9యేళ్లలో 100 లక్షల కోట్లకు పెరిగిన రుణభారం

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** ఆంగ్లేయుల పాలన నుంచి విముక్తి పొందిన భారత్, నేడు 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకుంటోంది. ఆర్థిక వ్యవస్థ పరంగా చూస్తే అప్పటికీ, ఇప్పటికీ పలు మార్పులు సంభవించాయి. అభివృద్ధిలో భారత్ అజే యంగా దూసుకుపోతోంది. కానీ భారీఅప్పుల ఊబిలోనూ కూరుకుపోతుండడం మాత్రం విచారకరం. గతతొమ్మిదేళ్లలో కేంద్ర ప్రభుత్వ రుణాలు 174 శాతం పెరిగినట్లు గణాంకాలు



చెబుతున్నాయి. ఇదే సమయంలో బాహ్య రుణంలో పెరుగుదల 100 శాతం నమో దైంది. ఆర్థికమంత్రిత్వ శాఖ లెక్కల ప్రకారం, మార్చి 31, 2014 నాటికి కేంద్ర ప్రభుత్వ అప్పు 58.6 లక్షల కోట్లు అంటే జిడిపిలో 52.2 శాతం. అయితే మార్చి 31, 2023 నాటికి ఇది కాస్తా 174 శాతం పెరిగి 155.6 లక్షల కోట్లకు అనగా జిడిపిలో 57.1 శాతానికి పెరగడం ఆందోళన కలిగిస్తోంది. 2013-14 లో ప్రభుత్వ బాహ్య రుణం 3,74వేల484 కోట్లు కాగా, 2022-23 నాటికి 100 శాతం పెరిగి 7లక్షల48వేల895 కోట్లకు చేరుకుంది. ఇందులో అధిక భాగం బాహుపాక్షిక, ద్వైపాక్షిక ఏజెన్సీల ద్వారా సమకూర్చుకున్నదే. అయినప్పటికీ రిస్క్ ప్రొఫైల్ సురక్షితంగానూ, హ్యాండిల్ చేయగలిగిన పరిమితలోనే ఉన్నట్లు అధికార గణం పేర్కొంటోంది. కేవలం 2019-21 మధ్య కేంద్రం రుణంలో 16శాతం పెరుగుదల నమోదైంది. 2019-20 చివరి నాటికి ఈ అప్పు 105.1 లక్షల కోట్లు కాగా, 2020-21 ముగింపు సమయానికి 121.9 లక్షల కోట్ల రూపాయలకు చేరుకుంది.


# నష్టాల నుంచి సూచీల రికవరీ



**ముంబై,ఆగస్టు 14:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమ వారం ఫ్లాట్‌గా ముగి సాయి. ఉదయం నష్టా ల్లో ప్రారంభమైన సూచీలు, మధ్యాహ్నం తర్వాత కోలుకున్నా యి. అంతర్జాతీయ మార్కెట్ల సంకేతా లతో ఉదయం సెన్సెక్స్ 65,153.02 పాయిం ట్ల వద్ద స్వల్ప నష్టాలతో ప్రారంభమై, తర్వాత భారీ నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 64,821.88- 65,517.82 పాయింట్ల మధ్య సూచి ట్రేడయింది. చివరికి సెన్సెక్స్ 79.27 పాయింట్ల లాభంతో 65,401.92 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 6.25 పాయింట్లు పెరిగి 19,434.55 పాయింట్ల వద్ద నిలిచింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్, హిందుస్థాన్ యూని లీవర్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎల్‌అండ్ టి వంటి షేర్లు లాభ పడ్డాయి. జెఎస్‌డబ్ల్యూ, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు క్షీణించాయి. ఐటి, ఎఫ్‌ఎంసిజి వంటి షేర్లు మినహా అన్ని రంగాల షేర్లు క్షీణించాయి. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ ఆడిటర్‌గా డెలాయిట్ వైదొలిగిన నేపథ్యంలో మరోసారి అదానీ గ్రూప్‌పై ఇన్వెస్టర్లలో ఆందోళన మొద లైంది. దీంతో సోమవారం ఆ గ్రూప్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి నెలకొంది.

# వాణిజ్యలోటు @26.67 బిలియన్ డాలర్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** భారత్ వాణిజ్యలోటు జులై నెలాఖరు నాటికి 20.67 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఎగుమతులు, దిగుమతుల గణాంకాలు విడుదల చేసిన తర్వా త వాణిజ్యలోటు జులైనెలాఖరు నాటికి గణనీయంగా పెరిగిందని స్పష్టం అవుతోంది. ఆర్థికవేత్త అంచనాలు కూడా 21 బిలియన్ డాలర్లుగా ఉంటుందని వెల్లడించారు. వారి అంచనాలకు అనుగుణంగానే వాణిజ్యలోటు నమోద యింది. ఎగుమతులపరంగా చూస్తే 32.25 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. దిగుమతులు 52.92 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ప్రభుత్వ గణాంకాలు విడుదలచేసింది. అంతకుముందునెలలో ఎగుమతులు 32.97 బిలియన్ డాలర్లుగా ఉంటే దిగుమతులు 53.10 బిలియన్ డాలర్లగా ఉన్నాయి. ఏప్రిల్-జులై నెలలమధ్యకాలంలో రష్యా అతి పెద్ద ఉత్పత్తుల విక్రేతగా నిలిచింది. ఎగుమతులు 20.45 బిలియన్‌డాలర్లకు పెరి గాయి. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో 10.42 బిలియన్




డాలర్లుంటే ఈసారి రెట్టింపు నమోదుచేసింది. రష్యా చమురును భారత్ కొను గోలు చేస్తున్నది. పాశ్చాత్యదేశాలు రష్యాపై ఆంక్షలు ప్రకటించినప్పటి నుంచి రష్యానుంచి కారుచౌకగా దిగడుమతి చేసుకుంటున్న సంగతి తెలిసిందే. ప్రపంచంలోనే అతిపెద్ద 18వ సరఫరా దారుగా రష్యా నిలిచింది. చైనా కూడా భారత్‌కు ఎక్కువ ఎగుమతులు చేస్తోంది. అయితే దిగుమతులు 32.70 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. సేవల రంగ ఎగుమతులు జులైనెలలో 27.17 బిలి యన్ డాలర్లుగడా ఉంటే దిగుమతులు 14.85 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. జూన్‌నెలలో సేవల రంగ ఎగుమతులు 27.12 బిలియన్ డాలర్లుగా ఉంటే దిగుమతులు 15.88 బిలి యన్ డాలర్లుగా ఉన్నట్లు తేలింది. ఏప్రిల్- జులై నెలల కాలానికిగాను సేవలరంగం, వాణిజ్య ఎగుమతులు వార్షికపద్ధతిలో చూస్తే 6శాతం క్షీణించి 244.15 బిలియన్ డాలర్లకు చేరాయి. అదే క్రమంలో దిగుమతులు 11శాతం తగ్గి 272.41 బిలియన్ డాలర్లకు చేరినట్లు వాణిజ్యరంగ నిపుణులు అంచనాలు వేసారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.